Vol. VI

Book 1

19th March, 1984
Monday
29 Phalgun, 1905 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

## CONTENTS

PAGES

1. Oral Answers to Questions. ... 1
2. Written Answers to Questions. ... 25
3. Business of the House. ... 36
4. Matters Under Rule 329
   Re : Non-opening of Purchasing Centres By The Tobacco Companies and Providing Remunerative Prices. ... 38
5. Calling Attention Matters –
   Re : Peculiar Disease Due to Pollution of Air at Ramagundam etc. ... 53
6. Papers Laid on the Table. ... 56

Government Bill
Andhra Pradesh Obscene Cinema Posters (Prohibition) Bill, 1984 (introduced) ... 59

(Contd on 3rd Cover.)

Printed by The Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at M/s The Nellore Printer's Association, Nellore.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | ... Sri T. Satyanarayana. |
| Deputy Speaker | : | ... Sri A. Bheem Reddy. |
| Panel of Chairmen | : | ... 1. Sri D. Narayana Swamy. |
| | | 2. Sri E. Vasudeva Rao. |
| | | 3. Sri M. M. J. Thomas Chowdary. |
| | | 4. Kumari K. Prasuna. |
| | | 5. Sri Mandali Venkatakrishna Rao. |
| | | 6. Sri P. Ramachandra Reddy. |
| Secretary | : | ... Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries | : | ... Sri M. Viswanadham. |
| | | Sri C. Venkatesan. |
| Assistant Secretaries | : | ... 1. Sri N. Pattabhirama Rao. |
| | | 2. Sri P. Satyanarana Sastry. |
| | | 3. Sri P.V.K.I.N.V. Raghava Raj |
| | | 4. Sri K.V.N. Appa Rao. |
| | | 5. Sri V. V. Subrahmanyam. |
| | | 6. Sri V. V. Bhaskara Rao. |
| Chief Reporter | : | ... Smt. M. V. S. Jayalakshmi. |

CONTENTS — (Contd)


PAGES

8. Annual Financial Statement (Budget) for 1984-85
Demands for Grants.
Education. ... 59

9. Point of Information

Re : Demands of Physical Education Teachers ... 73

10. Annual Financial Statement (Budget) for 1984-85
Demands for 1984-85
Education (Contd.) ... 74

11. Message from the Council. ... 91

12. Announcement

Re : Admision of Sri S. Palakondarayudu, M.L.A.,
into Congress (I) ... 92

13. Annual Financial Statement (Budget) for 1984-85
Demands for grants
Education (Contd.) ... 93

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

---

Twenty First Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 19th March, 1984.

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS

### ALLOTMENT OF AMOUNT TOWARDS N R E P BY CENTRAL GOVERNMENT

191.

*2950 Q.—Sarvsri B. Gopal, (Punganoor). K. Nagarjuna-Reddy (Cumbum) and P. Rajam (Narella) :— Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) the amounts allotted towards N R E P by the Central Government during 81-82 and 82-83 ;

(b) whether it is a fact that heavy advances have been given to the contractors in various Samithis of Chittoor District under NREP ;

(c) if so, the amounts so given, and the work completed so far ; and

(d) the work yet to be completed?

పంచాయితీరాజ్ శాఖా మంత్రి (కె. రామచంద్రరావు)

(ఎ) జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం 1981-82 లో రూ. 1896.00 లక్షలు, 1982-83 లో రూ. 1900.00 లక్షలు కేటాయించింది.

(బి) లేదండీ.

(సి. డి) ఈ ప్రశ్నలకు తావులేదు.

---

*An asterick before the name indicates confirmation by the Member

శ్రీ వసంత నాగేశ్వరరావు :- (సంగారెడ్డి) ఈ ఎన్. ఆర్. ఇ. పి. పథకం రాష్ట్రానికి విడుదల అయినన్ని ఖర్చు ఎప్పుడన్నాయా? అది ఏ ప్రతిపాదనపైన ఏయే జిల్లాలకు కేటాయిస్తున్నారు? ఈ ఎన్.ఆర్.ఇ.పి. నిధుల దుర్వినియోగంలో వున్న సాంకేతిక పరమైన ఇబ్బందులను తొలగించడానికి ఏమైనా పంచాయితీ సమితి రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా సూచనలు చేశాయా? అన్ని నిధుల దుర్వినియోగం కాకుండా చూడడానికి ఇప్పుడున్న అడ్డంకులను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? జిల్లాలకు కేటాయించిన డబ్బు ఖర్చుకాకపోతే వున్న ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ కె. రామచంద్రారెడ్డి :- ఎన్.ఆర్.ఇ.పి. ఫండ్స్ స్పెసిఫిక్ గైడ్ లైన్స్ ఏర్పాటు చేసి జిల్లాలకు అలాట్ చేయడం జరుగుతుంది. 10 శాతం ఫండ్స్ సోషల్ ఫారెస్ట్రీకు, 25 శాతం హౌసింగ్‌కు, మిగతా 65 శాతం జిల్లా పరిషత్‌కు అలాట్ చేయడం జరుగుతుంది. ఇది కూడా జిల్లాల వారీగా లాండ్‌లెస్ అగ్రికల్చర్‌లేబర్‌ను ఒక రేషియోగా తీసుకుని ఫిక్స్‌డ్ రేషియో ప్రకారంగా అలాట్ చేయడం జరుగుతున్నది. దీనిలో ఫండ్స్ సద్వినియోగానే ఖర్చు అవుతున్నాయి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- నేను కూడా పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా చేసే వచ్చాను. క్యాష్ కాంపొనెంట్, మెటీరియల్ కాంపొనెంట్ అని చెప్పి రెండు పద్ధతుల ప్రకారంగా ఖర్చు పెట్టాలని అంటున్నారు. అది వాళ్ళు పెట్టిన దాని ప్రకారంగా ఎందుకంటే గ్రామీణ పరిస్థితులలో, ఎక్కడ ఏమి ఏదయితే నిర్దేశించామో ఆ ప్రకారంగా అక్కడ సాధ్యం కాకపోవడంవల్ల కొన్ని కొన్ని చోట్ల ఎన్.ఆర్.ఇ.పి. నిధులు ఖర్చు పెట్టడంలో ఇబ్బంది ఏర్పడుతున్నది. అట్లాంటివి ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చినవా వచ్చినట్లయితే వాటిని సవరించడానికి కేంద్ర ప్రభుత్వానికి ఏమయినా సూచనలు చేశారా?

శ్రీ కె. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, ఇది మొదట్లో గుర్తించడం జరిగింది. ఇందిరా గ్రామీణ్ గైడ్ లైన్స్ ప్రకారం ఖర్చు పెట్టడం జరుగుతున్నది. క్యాష్ కాంపొనెంట్, మెటీరియల్ కాంపొనెంట్ ఇచ్చిన మాట వాస్తవమే. దానిలో 50 శాతం మెటీరియల్ కాంపొనెంట్‌ను, 50 శాతం క్యాష్ కాంపొనెంట్‌ను ఇస్తున్నాం. ఇది దిల్లి లెగ్జాం చేసిన తరువాత ఆ మాదిరిగానే ఇమ్ప్లిమెంట్ చేయడం జరుగుతున్నది. ఈ అనామలీస్‌ను తీసివేసి మొత్తం క్యాష్ కాంపొనెంట్ ఇస్తే బాగుంటుందని చాలా మంది సభ్యుల నుండి సూచనలు రావడం జరిగింది. దాని మీద కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :- ఈ ఎన్. ఆర్. ఇ. పి. నిధులు జిల్లాలకు, తరువాత జిల్లాల నుంచి సమితులకు చేరుతున్నప్పుడు ప్రభుత్వం ఆ జిల్లాకు ఆదే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యిచ్చిన నిర్దేశాలు సూత్రాలు తరువాత సమితి మంత్రిగారు సభ దృష్టికి పెడతారా? ఎన్.ఆర్.ఇ.పి. పర్క్యూస్ శాంక్షన్ చేయడానికి జిల్లా పరిషత్‌కు అధికారం వుందా? జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారం వుందా?

శ్రీ కె. రామచంద్రరావు :- నిర్దేశక సూత్రాలు కావాలంటే సభ ముందు పెడతాము. ముఖ్యంగా సెంట్రల్ గవర్నమెంటు మన రాష్ట్రాలకు యిచ్చేటప్పుడు 75 శాతం ఖచ్చితంగా లాండ్‌లెస్ పూర్ అగ్రికల్చర్ లేబర్ సంఖ్య తీసుకొంటున్నారు. 25 శాతం ఎస్. సి., ఎస్. టి., ల సంఖ్య తీసుకొని పావరిటీ యొక్క గైడ్‌లైన్స్ తీసుకుని దాని మీదట రాష్ట్రాలకు లొకేషన్ చేస్తున్నారు. మరి ఇన్‌ైపేమ్ జిల్లాలకు కూడా లాండ్‌లెస్‌పూర్ రేషియో తీసుకుని ఫిక్స్‌చేసి, ఆ రేషియో ప్రకారం ఆ సంస్థకు అలాట్‌మెంట్ జరుగుతుంది. మరి దీనిలో నుంచి ఇతర లొకేషన్స్ పెట్టినాము. వచ్చిన డబ్బు నుంచి 10శాతం సోషల్ ఫారెస్ట్రీస్‌కు, 25 శాతం హౌసింగ్‌కు ఇస్తున్నాం. ఎస్. సి., ఎస్. టి. ల కోసం హౌసింగుకుకూడా 65 శాతం వుపయోగిస్తున్నాం. 25 శాతం జిల్లా పరిషత్ పర్క్-ర్స్‌కు 50 శాతం పంచాయితీ సమితులకు, మిగతా 25 శాతం గ్రామ పంచాయితీ మిగరా పనులకు వుపయోగిస్తున్నాం.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- జిల్లా పరిషత్‌కు కేటాయించిన 25 శాతాన్ని ఏ విధంగా ఖర్చుపెట్టాలనే విషయం సూత్రప్రాయంగా జిల్లా పరిషత్ నిర్ణయించాలనా? జిల్లా కలెక్టరు నిర్ణయించాలనా? నాకు తెలిసినంతవరకు జిల్లా పరిషత్‌కు పవర్స్ వున్నాయిగదా! మరి జిల్లా పరిషత్ ఆమోదించిన కార్యక్రమాలు అమలు జరుపకుండా వుండే వాళ్ళపైన ఏమి చర్య తీసుకుంటారు? ఉదాహరణ కావాలంటే యిస్తాను. జిల్లా పరిషత్ ఎనరల్ బాడీ అప్రూవ్ చే స్తే తరువాత వర్క్స్‌కు ఆర్డర్‌చేస్తాము.

No body has got that power to order the work except the Zilla Parishad. Will the Hon'ble Minister agrees for the same and communicate instructions to all the District Collectors not to order the works sanctioned by the Z. P., etc., i. e., by the Collectors or Chief Engineers?

శ్రీ బి. గోపాల్ (పుంగనూరు) :- ప్రధాన ప్రశ్న 1981-82, 1982-83 సంవర్సరాలలో ఎన్. ఆర్. ఇ. పి. కై కేంద్ర ప్రభుత్వంచే కేటాయించబడిన మొత్తాలు ఎంతెంత? ముఖ్యంగా చిత్తూరు జిల్లాలోని వివిధ సమితులలో ఎన్.ఆర్.ఇ.పి. క్రింద పెద్ద మొత్తాలను అడ్వాన్సు రూపంలో కాంట్రాక్టర్లకు యిచ్చిన విషయం వాస్తవమేనా? అసలు కాంట్రాక్టర్లు అంటే ఫైనాన్స్ ఆఫీసర్లు అని చెప్పి సమితులలో పనిచేసే అసిస్టెంటునో, ఏ జూనియర్ అసిస్టెంటునో ఫైనాన్స్ ఆఫీసరుగా పెడతారు. వాళ్ళ బాధ్యత క్రింద పర్క్-ర్స్ కేటాయిస్తారు. అనాధరైడ్డిగా వాళ్ళు కొంతమంది కాంట్రాక్టర్లకు పని అప్పజెబుతారు. ఇప్పుడు ఆ విధంగా యిచ్చిన ఎన్.ఆర్.ఇ.పి. అడ్వాన్సులలో పని పూర్తికాకుండా వుండడం వల్ల మేము ప్రత్యేకంగా చౌడేపల్లి, పుంగనూర్ సమితి నుంచి కొన్ని లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం అయిందని చెప్పి 1983 జనవరి, ఫిబ్రవరి, మార్చి ఆ ప్రాంతంలో పంచాయతీ రాజ్ శాఖామాత్యుల వారికి ప్రత్యేకంగా పిటీషన్స్ పెట్టడం జరిగింది. దాని మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. మన పనుల శాఖామంత్రి శ్రీనివాసులరెడ్డి గారికి, ఆర్థిక శాఖామంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి, తరువాత పంచాయతీ రాజ్ శాఖామంత్రి

గారికి పుంగనూర్ నియోజక వర్గం నుంచి చాలా మంది సర్పంచ్‌లు లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయిందని చెప్పి మెమోరాండం యిచ్చినారు. పెద్ద మొత్తాలు అడ్వాన్స్ రూపంలో కాంట్రాక్టర్లకు యిచ్చిన విషయం వాస్తవమేనా ? అయినచో ఆ విధంగా యిచ్చిన మొత్తం ఎంత ? ఇంత వరకు పూర్తి అయిన పని ఎంత ? ఇంకనూ పూర్తి కావలసిన పని ఎంత ? పర్టిక్యులర్‌గా పుంగనూర్, చౌడేపల్లి పంచాయతీలలో లక్షలాది రూపాయలతో ఇంకనూ పూర్తి కావలసిన పనులువున్నాయి. వాటిమీద ఏమి చర్య తీసుకుంటారు? శ్ర అడ్వాన్సు పేమెంటులు ఆఫీషియల్స్‌కు యిచ్చారా ? కాంట్రాక్టర్లు కో-ఆపరేషన్ చేయడం లేదని ఆఫీషియల్స్ అంటున్నారు. అది సమితి అధ్యక్షుల ఆధ్వర్యంలో, వాళ్ళ ఇన్‌స్ట్రక్షన్స్ మేరకు ఫైనాన్స్ ఆఫీసర్లు పంపించారా? దానిపైన ఏవిధమైన చర్య తీసుకుంటారు?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, అసలు కంట్రాక్టర్లకు రావేలేదు. వాళ్ళకు అడ్వాన్సు ఇవ్వడం జరగలేదు. పోతే శ్ర ఎన్.ఆర్.ఇ.పి. గైడ్‌లైన్స్ ప్రకారంగా గౌరవ సభ్యులు సూచించినట్లు, బి.డి.ఓ. లకు కానివ్వండి, లేదా గ్రామ పంచాయతీలకు కానివ్వండి, మిగతా వాళ్ళకు అడ్వాన్సు ఇవ్వడం జరిగింది. ఆ మొత్తం 141.09 లక్షల రూపాయలు 1981-82, 1982-83 సంవత్సరాలకు గాను దానిలో నుంచి వాల్యూ ఆఫ్ వర్క్ డన్ రూ. 132.84 లక్షలు. ఇంకనూ 8.25 లక్షల రూపాయలు అడ్జస్టు కావలసివుంది. దానికి సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారు ఆ వర్క్ కుప్రయత్నిస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :- ఇప్పుడు ఎన్.ఆర్.ఇ.పి. పనులలో కొన్ని చోట్ల పనులు జరుగుతున్నప్పుడు శ్ర మొత్తం అందకపోతే సమితుల నుంచి పే చేస్తున్నారు. సమితుల నుంచి పే చేసిన తరువాత ఆరు నెలలకో, సంవత్సరానికో డబ్బు రిలీజ్ చేస్తూవుంది. శ్ర రిలీజ్ వచ్చినప్పుడు మీరు చెప్పినది ఏమిటంటే-బియ్యం ఇక్కడ నుంచి తీసుకొని ఆ వూరి డీలరుకు పంపి, ఆ వూరి డీలరుద్వారా కూలీలకు యివ్వడం. యిచ్చిన తరువాత ఇంక కూలీల పని అయిపోయింది. అయిపోయి ఆరు మాసాలు గడిచింది. అసలు పని అయిపోయిన తరువాత ఆ కూలీలు ఎక్కడో బ్రతకకపోతే ఎట్లా? వాళ్ళు ఎక్కడ వున్నారని చూడాలా ? ఏ విధంగా సాధ్యం అవుతుంది ? ఇది ఆచరణ సాధ్యం అయ్యే విధంగా లేదు? అందుకని మీరు అడ్వాన్సుగా బియ్యం యిచ్చే పద్ధతిని పెట్టుకుంటే బాగుంటుంది. లేకపోతే ఇది మానివేసే పద్ధతి అన్నా బాగుంటుంది. కానీ దీనివల్ల అపహాస్యంపాలు అవుతూవుంది. ఇది మంత్రి గారి దృష్టికి వచ్చిందా ? వచ్చివుంటే ఇది సవరించడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించినది యదార్థమే. కానీ ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారంగా క్యాష్ కాంపొనెంట్, మెటీరియల్ కాంపొనెంట్ రెండు యివ్వవలసిన అగత్యం మనకు వుంది. కేంద్ర ప్రభుత్వం మనకు కొంత అడ్జస్టు కావాలి. 50 శాతం షేర్ రాష్ట్ర ప్రభుత్వం యివ్వాలి. ఆ వచ్చే డబ్బు కోసం ఎదురు చూడకుండా, సమితి ఫండ్స్ నుండి తీసుకుని కార్యక్రమాలు ఆపకుండా చూడమని, గ్రాంట్స్ వచ్చినప్పుడు అడ్జెస్టు చేసుకోవచ్చునని చెప్పడం జరిగింది. క్రైండ్ కాంపొనెంట్ విషయంలో చాలా మంది సభ్యుల నుండి సూచనలు వచ్చాయి. వాటిని కేంద్ర ప్రభుత్వానికి పంపి సవరణలు చేయడానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్ష, అంత వరకూ రాష్ట్ర ప్రభుత్వం బియ్యం ప్రతి సమితికి అడ్వాన్సుగా ఇచ్చే ఏర్పాటు చేయాలి.

శ్రీ కె. రామచంద్రరావు :- పరిశీలిస్తాను.

శ్రీమతి జి. మాధవి :- అధ్యక్ష, ఈ ఎన్.ఆర్.ఇ.పి. నిర్దేశ సూత్రాలను ప్రతి సమితికి ప్రభుత్వం అందచేస్తున్నదా? అందచేయకపోవడం వల్లనే వాటి ఫండ్స్ లాప్స్ అయ్యే పరిస్థితి వచ్చింది. దీని మీద ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్ష, లాప్స్ అయ్యే పరిస్థితి లేదు. సరైన చర్యలు తీసుకుని, కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోంది. నిర్దేశ సూత్రాలను అన్ని సమితులకు ఇవ్వడం జరిగింది. అమలు చేయడానికి గాను తగిన ఆదేశాలుకూడా తిరిగి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎ. జనార్ధనరావు (పెక్కు-లి) :- అధ్యక్ష. గత ప్రభుత్వంలో ప్రతి సమితికి రూ. 5,000 ఇచ్చారు. పూర్తిగా ఆ డబ్బంతా ఖర్చయిందా? ఖర్చు కాని చోట పిటిషన్స్ వచ్చినట్లయితే ఏమి చర్య తీసుకున్నారు? శ్రీకాకుళములో 83-84 లో రు. 33 లక్షలు సరెండర్ చేసిన మాట వాస్తవమా?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్ష, అది వేరే ప్రశ్న. ప్రశ్న వే స్తే వివరాలు తెలుసుకుని చెబుతాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్ష, ఇచ్చిన బియ్యం కూడా పుచ్చిపోయినవి వస్తున్నాయి. ఈ పుచ్చిపోయిన బియ్యం ఎవరూ తీసుకోని పరిస్థితి వస్తుంది. ప్రతి పంచాయతీ సమితి నుంచి ఇటువంటి ఫిర్యాదులు వస్తున్నాయి. దీని గురించి ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ కె. రామచంద్రరావు :- అధ్యక్ష, బియ్యం ఎఫ్.సి.ఐ. నుండి వస్తాయి. ఇతరత్రా వచ్చే సూర్గం లేదు. పుచ్చిపోయిన బియ్యం వస్తున్నట్లుగా ఫిర్యాదులు ఎక్కువగా రాలేదు. ఉంటే చర్య తీసుకుంటాము.

MR. SPEAKER ;- I have received a letter from the Minister for Social Welfare which reads as follows :-

"Sir, I am having severe back-ache and the Doctor has advised me to take complete rest. I request that the Legislative Assembly questions and the Calling Attention notices standing in my name for to-morrow i. e., on 19-3-1984, may kindly be postponed. I am also told that all the concerned Members are also intimated in this regard.

So, I am postponing all the business which stands in the name of the Minister for Social Welfare. That means, questions 92 and 193 are postponed.

## ESCAPING OF SRI KONDAPALLI SITARAMAIAH FROM OSMANIA HOSPITAL

194—

*4186-Q.—Sarvasri N. Indrasena Reddy, (Malakpet) A. Narendra, (Hymathnagar) M. Venkaiah Naidu, Y. S. Rajasekara Reddy, (Pulivendla) K. P. Reddiah, (Vuyyur) K. Venkateswara Rao, (Kollapur) M. Jagannadham, (Wardhanapet) P. Rajam. S. Santosh Reddy, (Armoor) D. L. Ravindra Reddy (Mydukur) G. Mukunda Reddy, (Peddapalli) D. Sri Pada Rao, (Manthani) Sultan Salahuddin Owaisi, (Charminar) Md. Amanulla Khan, (Chandrayanagutta) and Khaja Abusayeed, (Yakutpura) :- Will the Chief Minister be pleased to state :

(a) whether negligence and laxity on the part of police Officers led to the escape of Kondapalli Sitaramaiah from the Osmania Hospital;

(b) if so, the action taken by the Government; and

(c) the steps taken by the Government to help family of constable Ibrahim, murdered by the followers of Sitaramaiah ?

ముఖ్యమంత్రి గారి తరపున ఆర్థిక మంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు) :

(ఎ) కాదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) మృతి చెందిన కానిస్టేబులు మహమ్మద్ ఇబ్రహీం కుటుంబానికి రూ. 20, 000/-ల ఆదనపు మొత్తాన్ని ఎక్స్‌గ్రేషియాగా మంజూరు చేయవలసిందని పంపిన ప్రతిపాదనలు అందాయి. ఆ మొత్తాన్ని మంజూరు చేయటం జరుగుతున్నది. ప్రస్తుతంవున్న ప్రోత్సాహక పథకం క్రింద రూ. 10, 000/-లు చెల్లించటం జరిగింది. మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ నిధి నుండి చెల్లించే రూ. 10, 000/- లను ఈ మొత్తం అదనంగా చూపుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్ష, మొదటి ప్రశ్నకు లేదని సమాధానం ఇచ్చారు. కొండపల్లి సీతారామయ్య గారు 1974లో రాజమండ్రి సెంట్రల్ జైలు కొల్లగొట్టి అక్కడుండే నక్సలైట్ లీడర్లను విడిపించడానికి ప్రయత్నించినప్పుడు, పోలీసులు పట్టుకోవడం, వారిని హరాస్ చేయడం జరిగింది. జైలులో తుపాకులు, పిస్టల్స్, మైనుము, తాళ్ళు వారి నుండి సీజ్ చేసిన మాట వాస్తవమేనా ? దానిలో సీతారామయ్య గారి పాత్ర ఎంతా లేదా ? అటువంటి వ్యక్తి ఆక్కడ ఆ రకంగా ఇన్‌వాల్వ్ అయిన తరువాత ఇక్కడ హాస్పటల్‌లో ఉన్నప్పుడు ఈ రకంగా ప్రయత్నం చేస్తారనే విషయం ప్రభుత్వానికి తెలియదా ? తెలిస్తే ఈ రకంగా పారిపోవడానికి ఎట్లా వీలుపుతుంది ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- అధ్యక్ష, ఈ కొండపల్లి సీతారామయ్య పీపుల్స్ వార్ గ్రూపుకు సంబంధించిన వ్యక్తి. 1977లో అసెంబ్లీలో అరెస్టు అయినాడు. తరువాత చెయిన్ ఇస్తే, చెయిన్ జంప్ చేసి కోర్టు నుండి పారిపోయాడు. 83లో నిక్కిందాకా

బాము స్టేషనులో దిగుతుండే పట్టుకున్నారు. ఈ ధావాలు గల కొందరు వ్యక్తులు డాక్టర్లు కూడా వున్నారు. వారే ఈ సీతారామయ్యకు ఈ జబ్బు చేసిందని హాస్పటల్లో చేర్చారన్న సంగతి తరువాత తెలిసింది. ముందు తెలియదు. రూల్స్ ప్రకారమే బందోబస్తుగా కాపలాకు ఒక ఆఫీసరును, నలుగురు కానిస్టేబుల్స్‌ను, ఒక స్పెషల్ ఆఫీసరును వేయడం జరిగింది. ఆ రోజు కూర్మిషియర్ డే. 4.1.84 రాత్రి 3 గంటల 40 నిముషాలకు ఈ సెంట్రీ పోలీసు ఆయనను చేయి పట్టుకుని బాత్‌రూంకు తీసుకువెళ్ళినాడు. హాస్పటల్‌లో ఒకే బాత్‌రూం ఉండదు. సముదాయం ఉంది. ఒక బాత్‌రూం తలుపు తీసుకుని లోపలకు వెళ్ళే సరికి వెనక నుంచి 3 షాట్స్‌తో చంపేశారు. ఇటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదు. ఆంబుష్‌గా జరిగింది. పోలీసుల నిర్లక్ష్యం వల్ల జరగలేదు. ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంది. ఇందుకు కారకుడైన డాక్టరును అరెస్టు చేశారు. ఫీవర్ హాస్పటల్‌లో డాక్టరు. చంపిన వ్యక్తి డాక్టరు దుస్తులు వేసుకున్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటన మాత్రం కాదని మరొకసారి సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేందర్ :- అధ్యక్ష, మంత్రిగారే ఒప్పుకున్నారు. ఒక ఆఫీసరును, నలుగురు కానిస్టేబుల్స్‌ను, ఒక స్పెషల్ ఆఫీసరును వేయడం జరిగిందని.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ఒక సవరణ, ఆఫీసరు అంటే in this case, one more extra guard commander.

శ్రీ ఎ. నరేందర్ :- అదనంగా గార్డ్ కమాండర్‌ను అప్పాయింట్ చేశారు. అంత పెద్ద హాస్పటల్‌లో సీతారామయ్య గారు ఎట్లా పారిపోవడానికి సాధ్యం అయింది. ఎవరికి తెలియకుండా తలుపులు, దార్లు మూసి ఉన్నా కూడా, వేరే దారి గుండా పారిపోయారంటే పోలీసులు ఏమి చేస్తున్నట్లు ? నిఘా విభాగం ఏమి చేస్తున్నట్లు ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- జనరల్ వార్డ్‌లో అయితే మెడిసిన్స్ బాగా అందుతాయని జనరల్ వార్డ్‌లో పెడతారు. వున్న రూల్స్ ప్రకారం పోలీసులు ఉంటారు. వారు షిఫ్ట్ చేసుకుని రాత్రులా వుంటూవుంటారు. During nature calls, they will be taken by one constable. From the bed it is only 80 yards. It is an ambush. A sudden plan. అక్కడే ఒక్కటే బాత్‌రూం వుండదు. బాత్ రూముల సముదాయం, వరుసగా నాలుగైదు వుంటాయి. ముందు ఆయన వెళ్ళాడు. ఇది యాంబుష్. ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయనిది. మెయిన్ గేట్ మూసివేసి వుంటుంది. రాత్రి మూడూ నలభయి అయిదు నిమిషాలకు జరిగింది. డాక్టర్ల డ్రెస్ వేసుకుని నలుగురు పట్టే వాచ్‌మెన్ తలుపు తీశాడు. అక్కడే వెయిటింగ్ వార్డ్ వుండటం వల్ల డాక్టర్లు వస్తూవుంటారనే ఉద్దేశ్యంతో వాచ్‌మెన్ తలుపు తెరిచాడు. మూసినది ఒడ్డున ఆపి వున్న కారులో వెళ్ళిపోయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తీసుకోవలసిన చర్యలు తీసుకున్నారు. ఇందులో పోలీసుల ఆలసత్వం లేదని మనవి చేస్తున్నాను.

شری محمد امان اللہ خاں ۔ جناب اسپیکر صاحب کنابلی//رامیا کی ہلاکت کے وقت پولیس کانسٹبل ابراہیم جو بہادر نوجوان آدمی تھا ۔ وہ اپنی ڈیوٹی انجام دے رہا تھا ۔ وہ اپنی جان کی قربانی دیا ۔ منسٹر صاحب کہے رہے ہیں کہ 20 ہزار روپیے دے رہے ہیں ۔ لیکن ابتک نہیں پہنچے یہ بڑی شرم کی بات ہے حکومت پر ۔ جو شخص اپنی ڈیوٹی انجام دیتے ہوئے اپنی جان تک دے دی ہے اسکی شادی ہوکر صرف ایک سال ہوا تھا اور اس کا ایک چھوٹا لڑکا ہے ۔ میں منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ جس طریقہ سے فارسٹ آفیسر کے قتل ہونے کے بعد جتنی بھی سرویس باقی تھی اسکی بیوی کو تنخواہ دی جارہی ہے ۔ اسی طریقہ سے اسکی بیوی کو بھی تنخواہ دیں اسکی جتنی بھی سرویس باقی تھی ۔

شری این بھاسکر راؤ ۔ آپ کی توسط سے یہ کہرہا کہ 10 ہزار روپیے دے دئے ہیں اور 20 ہزار روپیے دینے کیلئے ہی ایس پی نے سفارش کی ہے اور مزید 40 ہزار روپیے پولیس کے لوگ مل کر دئے ہیں ۔ گورنمنٹ 20 ہزار روپیے دینے والی ہے

شری محمد امان اللہ خاں ۔ میرا یہ مطالبہ ہے جس طریقہ سے فارسٹ آفیسر کے قتل ہونے کے بعد اسکی بیوی کو تنخواہ دے رہے ہیں ۔ جتنی بھی اسکی سرویس باقی تھی ۔ اسی طریقہ سے اسکی بیوی کو تنخواہ دی جائے ۔

شری این بھاسکر راؤ ۔ جس طریقہ سے فارسٹ آفیسر کی بیوی کو جو مراعات دیتے ہیں محمد ابراہیم کی بیوی کو بھی وہی مراعات دیے کیلئے پوری پوری کوشش

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- కొండపల్లి శీతారామయ్య మామూలు ఖైదీ కాదు. మామూలుగా రాజకీయ ఖైదీలు జైలులో వున్నప్పుడు ఇద్దరు గన్‌మెన్ డ్యూటీలు చేస్తూవుంటారు. ఒక చోట నుండి మరో చోటకు తీసుకువెళ్ళేటప్పుడు కూడా చాలా జాగ్రత్తలు తీసుకునేవారు. నన్ను హైదరాబాదు నుండి నెల్లూరు తీసుకువెళ్ళినప్పుడు 6 కానిస్టేబుల్స్ చేతికి బేడీలు వేసి తీసుకువెళ్ళారు. సెంట్రల్ జైలు నుండి పారిపోయి, ఎన్నోసార్లు తప్పించుకుపోయిన శీతారామయ్య గారిని జనరల్ వార్డులో పెట్టామని మంత్రి గారు చెప్పడం న్యాయం కాదు.

The Government is very much aware that Kondapally Seetharamaiah and his back ground. They/should have taken more precautions The Government and the Police have miserably failed in this regard. Even now, what are the steps the Government has taken to trace Mr. Seetharamaiah after his escape from the Hospital ? The second thing is, whether it is also a fact that certain people have represented to the Government that there are under-ground elements residing in the Osmania Medical College Hostel, on December 15th itself, i. e. before the escape of Seetharamaiah. If so what is the action taken by the Government ?

(శ్రీ ఎన్. భాస్కరరావు :- నాయుడుగారు తమకు ఇద్దరు పోలీసులను పెట్టారని చెప్పారు. వారు మోర్ దేంజరస్ అని అనుకున్నారేమో, రాత్రి మూడున్నరకు అంతా

పడుతున్నారు. ఒక పోలీసు విజిలెన్స్‌గా వుంటారు. వీరు పారిపోగానే అన్ని పోలీసు స్టేషన్స్‌కు, అన్ని ప్రాంతాలకు కూడా ఎలర్ట్‌గా వుండాలని తెల్పడం జరిగింది. హాస్పిటల్‌లో చదువుకుంటున్న విద్యార్థులు కొంతమంది వుంటున్నారు. చదువుకున్న వారు నక్సలిజంలో డెవలప్ అవుతున్నారు. అయిదారుగురు డాక్టర్స్ డ్రెస్ వేసుకుని వచ్చారని తెలిసింది. ఒకరు మాత్రం రాఘవులు అనే ఆయన దొరికారు. ఆయనను అరెస్టు చేశారు. మిగిలిన వారు దొరకలేదు. వారిని కూడా ట్రేస్ అవుట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :- స్టూడెంట్స్‌లో నక్సలైట్స్ వున్నారా అని నేను అడగలేదు.

As long as his guilty is proved we cannot say whether he is a criminal or an accused. Our charge was that long back 15 th December, it was represented to the Government that certain wanted naxalites who are in under-ground, they were residing in Osmania Medical College Hostel and if so, what action was taken ? అన్న విషయం ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయబడింది. దానిపై ఏమి చర్య తీసుకున్నారు. జనవరి నుండి పెతికిస్తున్నాం అంటున్నారు. ఇంత వరకూ అతీ గతీ లేదు.

What are the special steps you have taken ? Even a Khaidi or a thief is guided by one constable. Is the Minister aware of it? ఒక ఖైది వుంటాడు. Even he, is guided by a constable if he is put into the hospital. Then, what is the special care you have taken in this case of an Extremist Leader who has no faith in the regular democratic principles and Parliamentary democracy. Sir, you know pretty well, that they can kill people ! They do not mind killing people. what are the extra steps you have taken ?

శ్రీ ఎస్. భాస్కరరావు :- రూల్స్ పరిమితిలోనే వారు యాక్ట్ చేశారు. ఎక్స్ ట్రార్డినరి పరిస్థితుల్లో జరిగేవాటికి సంబంధించి రూల్స్ మార్చుకోవాలి. పోలీసులు ఇక్కడ విత్ ఇన్ ది రూల్స్ యాక్ట్ చేశారు. పెర్ ఫెక్ట్‌గా చేశారని లెయిస్తోంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- శీతారామయ్య గారు తప్పించుకోవడం ప్రభుత్వాన్ని ఛాలెంజి చేసి తప్పించుకున్నట్లుగా కన్పిస్తున్నది. ఇది రాష్ట్రా మొత్తంగా కలవర పరచే సమస్య. ఆయన జైల్లో వుండగా ఆయన తండ్రి చనిపోయాడని ఉత్తరం వచ్చింది. ఒక ఖైదీకి సరాసరి ఉత్తరం ఇస్తారా ? మన రాష్ట్రంలోని ఇంటలిజెన్స్ డిపార్టుమెంటు వున్నదా లేక చచ్చిపోయిందా ? వారు పారిపోయి రెండు నెలలు దాటినా పట్టుకోలేని దౌర్భాగ్య స్థితిలో మన రాష్ట్రం వున్నదా ? దీనిని పట్టించుకోని పోలీసు అధికారులపై చర్య తీసుకుంటారా ?

శ్రీ యస్. భాస్కరరావు :- సభవారి ఆందోళన పూర్తిగా అర్థం అయింది. కాని వారు రూల్స్ ప్రకారంగా ఎక్కడా పొరపాటులేకుండా యాక్ట్ చేశారు. ఇందాక మనవి చేసినట్లు యిది ప్రప్రథమైన కేసు, యాంబష్. ఇది కొత్త పద్ధతిలో జరిగింది. ఈ విధంగా జరిగింది గాబట్టి ముందు ముందు ఎలా చేయాలో వారు ఆలోచన చేయవలసిన

అవసరం వుంటుంది; సభ్యుల ఆందోళనను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ అలసత్వం జరుగలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబ్రహీం పట్నం) :- చనిపోయిన ఇబ్రహీం అనే అతను నా నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తి. ప్రభుత్వం డబ్బు యిస్తుందన్నారు. దానితోపాటు వారి కుటుంబములోని వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- డబ్బుది ఏముంది ప్రాణం పోయిన తరువాత. సమస్య ఆదికాదు. మొన్న ఫారెస్టు గార్డు చనిపోయినప్పుడు కొన్ని ప్రిన్సిపుల్స్ పెట్టారు, ముఖ్యమంత్రిగారితో మాట్లాడుదామను. అవి అన్నికూడ యితనికి అప్లయి చేయాలనే ఆలోచన వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ (నుజాత్‌నగర్) :- నక్సలైట్సు చాలామంది వున్నారన్నారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- చాలామంది వున్నారని నేను ఎక్కడ అన్నాను ? వారిని మా యింటికి తోలుతారా ?

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :- ఇటీవలి కాలములో మీ జిల్లాలో మొదట ఆరంభం అయింది. ఆ తరువాత నక్సలిజీగింది అన్నారు. ఆదిలాబాదు జిల్లాలోని సతనాల, కేశవపూర్ జాతరలలో కాంగ్రెస్‌వారు వున్నప్పుడు దర్బారు ఏర్పాటుచేసి గిరిజనుల ఆర్థికపరమైనటువంటి విషయాలు వినేవారు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని ఆపుచేశారు. వారే ఎర్ర జండాను పెట్టి దర్బారుపెట్టుకొని యీ సంవత్సరము వారి సమస్యలను సమీక్ష చేసుకున్నారు. ఇదివరలో తెలంగాణాలోని మూడు నాలుగు జిల్లాల్లో వుండే యిప్పుడు 7, 8 జిల్లాలకు ఎగబ్రాకినట్లుగా వుంది.

How far it is correct ?

ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- పార్టీలకు సంబంధం లేకుండా అందరు కూడ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రిగారు సమాధానం యిచ్చే ముందు, తీవ్రవాదుల సమస్యను ఎట్లా ఎదుర్కోవాలన్నప్పుడు తీవ్రవాదమును వ్యతిరేకించవలసిందే, దానిని అణచవలసించేనని ఏకగ్రీవంగా వ్యక్తపరిచిన సంగతి గౌరవసభ్యులు చూచివుంటారు. కనుక తీవ్రవాదుల కార్యకలాపాలను ప్రభుత్వం పూర్తిగా ఎలాంటి విచక్షణ లేకుండా మొర్రి రెస్‌గా అణచివానికి యూస్ట్ చేస్తుందని మనవి చేస్తున్నాను. ఇంకొక చోట ఎగబ్రాకింది అని చెప్పారు, తెలుసుకోవలసిన అవసరం వుంది. తెలుసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- మెడికల్ కాలేజి హాస్టలులో అండర్‌గ్రౌండు నక్సలైట్సు వున్నారని ప్రభుత్వానికి ముందే చెప్పడం జరిగింది . సీతారామయ్యగారి

పరారీకి ముందు - మంత్రిగారు విద్యార్థులున్నారేమో అంటున్నారు, విద్యార్థుల గురించి కాత్త నక్సలైట్సుగురించి కాదు. అండర్‌గ్రౌండులో వున్నవారు, వాంటెడ్ పర్సన్స్, మెడికల్ కాలేజీలో షెల్టరు తీసుకుంటున్నారని డిశంబరు 14, 15 తేదీలలో ఫిర్యాదు చేయడం జరిగింది. దాని మీద ప్రభుత్వం ఏమి యాక్షను తీసుకున్నది ? వారు డాక్టర్సు లో కలిసి యీ విధంగా చేశారు. పాపం విధి నిర్వాహణలో వున్న కానిస్టేబులును మెర్సిలెస్‌గా కాల్చివేశారు. వారి సిద్ధాంతం ఏమిటో, చంపివేశారు. అలాంటి విషయం పైన విచారణ జరిపించారా ?

What are the special steps you are taking to trace them ? What are your efforts ?

దాని సంగతి చెప్పాలి. కాని యికమీదట వచ్చేవారికి రెండు చేతులకు కడుతాము, మామూలుగా వుండేవారికి కూడ కడుతాము అంటే ఎట్లా ? ఎక్స్‌ట్రీం లైనులో పోయే వారికి, డెమొక్రసీ మీద నమ్మకం లేనివారు పారిపోయే మనస్తత్వం గలవారు, అఫెన్స్ మనస్తత్వం గలవారు వున్నారు, అందరికి అప్లయి చేసి సివిల్ లిబర్టీస్‌కు నష్టం ఎందుకు కల్పిస్తారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ప్రిలిమినరీ ఎంక్వయిరీలో అలాంటిది లేదని చెబుతున్నారు ఆఫీసర్సు. మళ్లీ ఎంక్వయిరీ చేయించి తెలుసుకుంటాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనరెడ్డి :- డిశంబరు 15 నాడు ఫిర్యాదు యివ్వడం జరిగిందా లేదా, దానికి సరైన ఆన్సరు రాకపోతే ఎట్లా ?

శ్రీ ఎ. నరేంద్ర :- కొండపల్లి సీతారామయ్యగారు పరారీ అయిన తరువాత పది హత్యలు జరిగినవి. అసలు విషయం బయటకు రావాలి. మంత్రిగారు ఏమి చెప్పారు, అయిదుగురు అప్పటికే బాత్‌రూమ్‌లో వున్నారు, పిస్తోలుతో పేల్చారంటే, పురి పప్పుడు రాదేమో ? కొండపల్లి సీతారామయ్యగారిని ఎత్తుకుపోతుంటే ఎవరు చూడ లేదా ? అయిదుగురు డాక్టర్సు డ్రెస్‌లో వున్నారంటే వీరు వేరే డ్రెస్‌లో వుండాలిగదా. రెండుపది, మూడీనది ప్రక్కన కారు వున్నదన్నారు, అయిదుగురిలో ఒకరిని పట్టుకున్నామన్నారు, నలుగురిని యింతవరకు పట్టుకోలేకపోతే పోలీసుల అజాగ్రత్త కాదా ? పోలీసులు జాగ్రత్తగా వ్యవహరించారని చెప్పడంలో సమంజసములేదు. వారిమీద ఏమి చర్య తీసుకోబోతున్నారు. ఇప్పటికీ మూడు నెలలు దాటిపోయింది, పర్యవసానంగా పది మంది నిండు ప్రాణాలు పోయినవి. ఆయన పరారీ తరువాత వారి ఆర్డర్లై జేసిను తరువాత పది హత్యలు జరిగినవి. పోలీసులు అజాగ్రత్తగా వుండబట్టే జరిగినవి. అసలు ఆ కారు ఎవరిది ? మూడీనది ప్రక్కన వున్నటువంటిది - ప్రభుత్వములో వున్నటువంటి ప్రముఖులకు సంబంధించింది అవునా కాదా ? ఆ కారు మంత్రివర్యులలో ఒకరు పంపిన కారు కాదా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- అలాంటి సమాచారం నావద్దలేదు. ఒకటి మనవి చేస్తున్నాను. ఇది యాంబుష్, ప్లాష్‌లా సడన్‌గా జరిగింది. బాత్‌రూమ్‌లో దాక్కుని

డాక్టర్సులాగా వెళ్లినారు. కొండపల్లి సీతారామయ్యగారికి ఏమి డ్రస్ వేశారంటే, ఆయనను ఎపుడు చూశారు, తలుపులు తీయించుకొని వెళ్లారు కారుగా, రాఘవులను మాత్రం పట్టుకున్నారు, బోర్డర్సుతోసహా ఎలర్ట్ చేయడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :- ఇది హాస్పిటల్ మీద దాడి.

శ్రీ కొత్త రాజిరెడ్డి (హుజరాబాదు) :- పోలీసు అధికారులు తమ బాధను తాము వ్యక్తపరుస్తున్నారు. అతివాదులను అరెస్టు చేస్తున్నారు, తరువాత బెయిల్‌మీద రిలీజ్ చేస్తున్నారు. ఆ తరువాత వారిపని వారు చేస్తున్నారు. యు. పి., యం. పి. హర్యానాలలో తెచ్చినట్లుగా చట్టములోని - ఆయుధాల చట్టము సెక్షన్ 22-లో మార్పు తీసుకురానంతవరకు అతివాదులను అణచలేమని చెబుతున్నారు. అతివాదుల అరాచకాలు పెరిగిపోతున్నాయి. కరీంనగరము జిల్లాలో పది హత్యలు జరిగినవి. 307, 323 సెక్షన్సులో మార్పు తీసుకురావాలి. అరెస్టు చేసిన తరువాత ఆరు నెలలవరకు బెయిల్ మీద వదలకుండా చట్టములో మార్పు ఎందుకు తీసుకు రాకూడదు ?

శ్రీ ఎన్. భాస్కరరావు : తీవ్రవాదులయొక్క కార్యకలాపాలు నిర్దాక్షిణ్యంగా నిర్మూలంగా అణచివేయడం జరుగుతుందని తమ ద్వారా మనవిచేసినాను. ప్రభుత్వం కంకణం కట్టుకొన్నది. ఇటువంటి పిచ్చిపనులు చేసేవారిని ప్రభుత్వం సహించేదిలేదని పునరుద్ఘాటించి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మెడికల్ కాలేజీ హాస్టల్స్‌లో అండర్‌గ్రౌండు నక్సలైట్స్ వున్నారు. వారి సంగతి చెప్పరేమిటి ?

మిస్టర్ స్పీకర్ :- నక్సలైట్స్ గురించి వారు చెప్పినారు. అటువంటిది యేమీ లేదని చెప్పినారుకదా.

శ్రీ ఎన్. భాస్కరరావు :- ప్రిలిమినరీగా వారు తెలుసుకున్నారు. వారికి అటువంటిదేమి తెలియలేదు. వారు చెప్పిన దానిని మరల తెలుసుకోమని మనవి చేస్తాను. మిగిలిన పిటీషన్స్ పంపించడం వేరే విషయం. ఆ పిటిషనులు పంపించడం వేరే విషయం. ఆ పిటీషను మరల ఎంక్వైర్ చేయమంటాను, తెలుసుకోమంటాను. ఈ విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

Mr. Speaker: I am Postponing the Q No. 195

( Q No. 195 was postponed )

RECONSTITUTION OF SPINNING MILLS IN THE STATE

196 —

* 2037 - Q - Sri M. Venkaiah Naidu :- Will the Chief Minister be pleased to state :

(a) Whether it is also a fact that Government have decided to reconstitute the Spinning Mills to improve the working and production of the Spinning Mills in the State:

(b) If so, the steps taken in this regard; and

(c) Whether it is also a fact that a standing committee called Andhra Pradesh State Spinning Mills Co-operative Society has been formed; who are the members of that standing committee; what are their duties?

ముఖ్యమంత్రిగారి తరపున, సమాచార శాఖా మంత్రి (శ్రీ పి. హెచ్. వెంక ట్రాము జోగయ్య)

ఎ : అవునండీ.

బి, సి : వివరణ సభాసమక్షంలో వుంచబడింది.

STATEMENT

An ordinance to regulate the working of certain Co-operative Spinning Mills in the State and for matters connected therewith or incidental thereto was promulgated on 21-7-'83. The Ordinance is called the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) Ordinance 15 of 1983. This has now become an Act. In terms of the above, the byelaws of the Co-operative Spinning Mills and their Federation were amended en-bloc. This was done inter-alia to enable better coordination between the Mills and Federation and clear demarcation of functions between the Chairman and Chief Executive. Government have nominated the Board of Directors for all the Co-operative Spinning Mills with District Collectors as Chairmen of the Mills for a period of 3 years.

Further, a sum of Rs. 15.00 lakhs has been sanctioned to Federation for setting up of Cotton Testing Laboratory so as to ensure purchase of quality cotton by Co-operative Spinning Mills and for production of quality yarn. The administrative set up of the Federation is being strengthened to advise the Member mills in Technical, Financial and Legal matters. For this purpose, Government have also sanctioned Rs. 10.00 lakhs as grant in-aid to meet the cost of staff.

It was proposed to form Andhra Pradesh State Spinning Mills, Co-operative Society by amulgamating all the Co-operative Spinning Mills and Federation into a single society on the National Textile Corporation pattern which was not accepted by Government of India and National Cooperative Development Corporation. Hence the byelaws were amended enbloc to streamline their working. As per the amended byelaws of the Act, the

Federation would advise on all Policy matters such as spin plan, purchase of cotton, sale of yarn, selection of machinery etc.

It will also recruit suitable technical and other personnel required for the member mill. The Managing Committee of the Federation is nominated by the Government is as :—

1. Sri V. Lakshminarayana Rao, M. L. A. ... Chairman.
2. Director of Handlooms and Textiles, A. P. Hyderabad. ... Member.
3. Joint Secretary/Deputy Secretary Industries & Commerce Department, Government of Andhra Pradesh, dealing with the subject Spinning Mills. ... Member.
4. One representative of Industrial Finance Corporation of India. ... Member.
5. One representative of National Cooperative Development Corporation. ... Member.
6. Joint Secretary/Deputy Secretary Finance Department, Government of Andhra Pradesh, dealing with the subject spinning mills. ... Member.
7. (a) Chairman, Andhra Cooperative Spinning Mills Ltd., Guntakal, Ananthapur District. ... Member.
   (b) Chairman, the Chirala Co-operative Spinning Mills Ltd., Chirala, Prakasam District. ... Member.
   (c) Chairman, Rajahmundry Co-operative Spinning Mills Ltd., Rajahmundry, East Godavary District. ... Member.
   (d) Chairman, Nellore Cooperative Spinning Mills Ltd., Nellore Nellore District. ... Member.
   (e) Chairman, Karimnagar Cooperative Spinning Mills Ltd., Anthergaon Karimnagar District. ... Member.
   (f) Chairman, Adilabad Cotton Growers Cooperative Spinning Mills Ltd., Adilabad, Adilabad District. ... Member.
   (g) Chairman, Sathavahana Cotton Growers' Cooperative Spinning Mills Ltd., Sattenapalli, Guntur District. ... Member.

(h) Chairman, the Andhra Pradesh Cooperative Wool Spinning Mills Ltd., Mahaboobnagar, Mahaboobnagar District. ... Member.

(i) Sri Patti Rajgopal, M. L. A., Ananthapur District. ... Member.

(j) Sri Vavilala Gopalakrishnaiah Sattenapalli. ... Member.

(k) Sri Daggupati Chowdary, M.L.A., Parchur. ... Member.

8. The Managing Director of the Federation. ... Member.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- అధ్యక్ష, ఆంధ్రప్రదేశ్‌లో వున్నటువంటి నూలు మిల్లులు తీరును అభివృద్ధి చేయడం కోసం అన్ని మిల్లులను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా ? అంటే అవును అన్నారు. సభానమక్షములో యేమి పెట్టినారంటే అన్ని నూలు మిల్లులకు కలిపి ఒక ఫెడరేషను వేసినాము, వీరు సభ్యులు అన్నారు. ఈ నూలు మిల్లులు యిష్టా రాజ్యంగా కొనసాగుతున్నాయి. దానిపైన ఒక చెక్ లేదు. అనేక నూలు మిల్లులలో దుర్వినియోగం జరుగుతోంది. ప్రొడక్షన్ పడిపోయింది. విపరీతంగా నష్టాలు వస్తున్నాయి. వీటి యొక్క- పని తీరు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ? అనేది మొదటి ప్రశ్న. దీనికి మంత్రిగారి నుంచి స్పష్టమైన సమాధానం లేదు. ఇప్పటికైనా యిస్తారా ?

శ్రీ సి. హెచ్. వెంకట్రామ జోగయ్య :- ఈ నూలు మిల్లుల యొక్క- బైలాస్ అన్నీ రీకాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. మరి అవికూడా యింతకు ముందు ఒక యూనిఫార్మటీ లేకపోవడం, చైర్మన్లు, ఎం. డి. ల యొక్క- అధికారాలు స్పష్టంగా నిర్దేశించకపోవడం ఫెడరేషన్స్‌కు, మిల్స్‌కు ఉండేటటువంటి సంబంధాలు యీ బైలాస్‌లో సక్రమంగా చూపించక పోవడం, వీటన్నింటివల్ల యీ మేనేజీరియల్ ఎఫిషియన్సీ లేక ఆ మిల్లులు గతములో దెబ్బతింటూ వచ్చినాయి. ఇవన్నీ సరిచేస్తూ కొత్త బైలాస్ మనము యేదైతే ఆర్డినెన్స్ ద్వారా తీసుకొని వచ్చినామో, ఆ ఆర్డినెన్స్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ యీ మిల్లులలో ఉన్నటువంటి బైలాస్ సవరణ చేయడం జరిగింది. ఈ బైలాస్ వల్ల ఒక యూనిఫార్మిటీ వచ్చింది. ఎం. డి. లకు. చైర్మన్లకు ఉన్నటువంటి అధికారాలు స్పష్టంగా తెలియపరచడం జరిగింది. ఈ విధంగా మేనేజిరియల్ ఎఫిషియన్సీ క్రియేటు చేయడం ద్వారా వీటికి ప్రభుత్వం అదనంగా రూ. 2 కోట్లు డబ్బు యివ్వడం ద్వారా ఆ మిల్లులు వారి యొక్క- లాసెస్ తగ్గించుకుంటూ అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తూ రావడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :- ఈ నూలు మిల్లులలో యారన్ పర్చేజ్ విషయంలో కాని, స్పిండిల్స్ కొనే విషయంలో కాని ఆ తర్వాత వాటివి డిస్పోజ్

చేయడం విషయంలో కాని పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం జరిగింది. ఇంతకుముందు చైర్మన్ల హయాంలో దీనిని అరికట్టడానికి యీ పవర్ యే ఒక చైర్మన్‌కో, యం. డి. కో యివ్వడం పంచిది కాదు. దీనికి ఒక కమిటీ ఉండి యీ పర్చేజస్ చేయవలసిన అవసరం యెంతయినా ఉందని యింతకుముందు సభలో ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఇప్పుడయినా యీ కొత్త వ్యవస్థలో యీ పర్చేజస్ చూసే యేర్పాటు వుందా ? సూలు మిల్లులలో జరిగిన అవకతవకలు, ఆరోపణలు ఉన్నాయంటే రిటన్‌గా వచ్చిన వాటిమీద విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా ?

శ్రీ సి. హెచ్. వెంకటరాము జోగయ్య :- ఈ పర్చేజస్ గతంలో కూడా సెంట్రల్ పర్చేజస్ కమిటీ అనేది యేర్పడి మిల్లులకు కావలసిన ప్రత్తి కొనాలని ప్రయత్నం చేసినారు. అయితే కొన్ని మిల్లులు యీ ఫెడరేషన్ యొక్క అధికారాలను ప్రశ్నించడం, ప్రత్తి ఫెడరేషను కొనడం ఏమిటని, కావలసిన ప్రత్తి యే మిల్లుకు ఆ మిల్లు రాచే కొనుక్కుంటామని చెప్పడం, కొన్ని మిల్లులు వారే స్వంతంగా కొనడం సాగింది. కాని యిప్పుడు రీ కాన్‌స్టిట్యూట్ చేసినటువంటి బైలాస్ ప్రకారంగా ఫెడరేషనే మొత్తం ప్రత్తి కొనుగోలుచేసే అధికారం యీనాడు దగ్గర పడింది. ఈనాడు యే మిల్లు రూడా స్వంతంగా కొనుగోలుచేసే అధికారం లేదు. ఈ మిల్లుకు సంబంధించిన సభ్యులందరూ యీ ఫెడరేషన్‌లో సభ్యులుగా వుంటారు. దాని చైర్మన్ కూడా అందులో సభ్యులుగా ఉంటారు. దానిలో నాన్ అఫిషియల్ బాడీ నుండి నామినేట్ చేయబడింది. ఆఫీసర్లు కూడా దానిలో నామినేట్ చేయబడినారు. ఈనాడు యీ ఫెడరేషను యీ మిల్లులకు కావలసిన ప్రత్తిని యిక్కడనే కొని సప్లయిచేసే పరిస్థితి యీనాడు కొత్తగా రీ కాన్‌స్టిట్యూట్ చేసిన బైలాస్ ప్రకారం ఫెడరేషన్‌కు దగ్గర పడింది. గతములో మిల్స్ మీద సభ్యులు చెప్పినట్లుగా రిటన్‌గా ఫిర్యాదులు వచ్చివుంటే అవి తప్పనిసరిగా ఎంక్వయిరీ చేయించి నాన్ అఫిషియల్స్ అయితే నాన్ అఫిషియల్స్, మేనేజింగ్ డైరెక్టర్స్ అయితే మేనేజింగ్ డైరెక్టర్స్ వారి మీద యే విధమైన ఫిర్యాదులు ఉన్నా వారి మీద తప్పనిసరిగా విచారణ చేయించడం జరుగుతుంది.

## NON-CONVENING OF LABOUR ADVISORY BOARD

197—

* 2587-(P)-Q.—Sarvasri N. Raghava Reddy, M. Ramakrishna Rao, (Khamam) M. Yerraiah Reddy, (Bhadrachalam) M. Omkar, (Narasampet) Smt. M, Swarajyam. (Tungathurty) :- Will the Chief Minister be pleased to state :

the reasons why the Labour Advisory Board and Evaluation and Implementation Committee were not convened so far after the Telugu Desam Government came to power ?

ముఖ్యమంత్రిగారి తరపున సమాచార శాఖామంత్రి :- శ్రీ సి. హెచ్. వెంకట్రామ జోగయ్య.

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సలహామండలి సమావేశం 27-1-84 తేదీన జరిగింది.

స్థూలంగా రాష్ట్ర కార్మిక సలహామండలి సమావేశం జరిగిన తర్వాత పదింపు అపుడు సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతోంది. అయితే, ఆ సంఘం పదవీకాలం 17-1-84 తేదీతో ముగిసినందువల్ల రాష్ట్ర కార్మిక సలహా మండలి సమావేశంతోపాటు అనగా 27-1-84 న ఆ సంఘ సమావేశం ఏర్పాటు చేయలేదు. ఆ సంఘాన్ని 15-3-84 తేదీగల కార్మిక ఉపాధి పౌష్టికాహార సాంకేతిక విద్య (కార్మిక) శాఖ యం. యస్. నెం, 84 జి. ఓ. లో ఇటీవలే తిరిగి ఏర్పాటుచేయడం జరిగింది. త్వరలోనే యీ సంఘం సమావేశం యేర్పాటు చేయడము జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అసలు యింత ముఖ్యమైన యీ లేబర్ మొత్తం వ్యవహారాన్ని గురించి కావలసిన సలహాలు యిచ్చేటటువంటి కమిటీని, నేను యీ ప్రశ్న వేసిన తర్వాత యీ సంవత్సరం జనవరి నుంచి సమావేశ పరచకుండా వుండడం యీ ప్రభుత్వానికి కార్మికవర్గం మీద వున్నటువంటి అభిమానాన్ని తెలియపుతుందా ? లేక యీ పద్ధతి యేమిటి ? ఎవాల్యుయేషన్ కమిటీ యీనాటికీ రూపొందలేదని చెబుతున్నారు. ఇది హాస్యాస్పదం కాదా ? ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినా కమిటీలను యేర్పాటు చేయడం కాని దీనికి కావలసిన సలహాలు యివ్వడానికి, తరచుగా సమావేశాలు లేకుండా కార్మికవర్గం సమస్యలు ఎట్లా డీల్ చేస్తారు ? ఇప్పటికయినా తక్షణం రెండు, మూడు నెలలకు ఒకసారి సమావేశం జరిగేవిధంగా చేస్తామని హామీ యిస్తారా ?

శ్రీ సి. హెచ్. హరిరామ జోగయ్య :- ఈ ఎవాల్యుయేషన్ కమిటీని 15-3-1984 న రీ కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. అది 17-1-84 న ఎక్స్‌పైర్ అయిపోయింది. ఈ ఎడ్వయిజరీ బోర్డు 7-5-1982 తో ఎక్స్‌పైర్ అయిపోయింది. అది 18-11-83 న రీ కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. 27-1-1984 న మొదటి మీటింగు కూడా జరిగింది. వారు సూచించిన ప్రకారం యికముందు ప్రతి 4 మాసాలకు మీటింగు వుండేది కనుక, యికముందుకూడా ప్రతి 4 మాసాలకు తప్పనిసరిగా మీటింగు జరిపే యేర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :- ఆ కమిటీ సభ్యులు యెవరు ?

శ్రీ సి. హెచ్. వెంకటరామ జోగయ్య :- ఈ అడ్వయిజరీ బోర్డులో ప్రైవేట్ పార్టీ నుంచి 10 మంది ఎంప్లాయీస్ 10 మంది ప్రభుత్వము నుండి ఎంప్లాయర్స్ 17 మంది వున్నారు. ఇది ప్రైవేట్ కమిటీ. దీనిలో

GOVERNMENT NOMINEES :

1. Minister in charge of Labour, Government of A. P. Chairman.
2. Secretary to Government, Labour, Employment, Nutrition and Technical Education—Vice-Chairman,
3. Secretary to Government, Home, Department,
4. Secretary to Government, Irrigation Department,
5. Secretary to Government, Panchayatiraj Department,
6. Secretary to Government, Industries & Commerce Dept.,
7. Secretary to Government, Forest & Raral Development,
8. Secretary to Government, Housing, Municipal Administration & Urban Development,
9. Special Officer, Municipal Corparation of Hyderabad,
10. Director of Employment & Training,
11. Commissioner of Labour, Hyderabad,
12. Regional Provident Fund Commissioner, A. P., Hyderabad,
13. Regional Labour Commissioner (Central), Hyderabad,
14. Regional Director, Employees' State Insurance Corporation, A.P., Hyderabad,
15. Director of Factories & Boilers, Hyderabad,
16. Director General, Bureau of Public Enterprises, Hyderabad,
17. Director, Insurance Medical Services, A. P., Hyderabad.

వీరేమో ఆఫిషియల్ సభ్యులు మొత్తము 17 మంది వున్నారు.

REPRESENTATIVES OF EMPLOYERS :

1. Sri Krishna Reddy, Managing Director, Novapan, Pattancheru, Medak District,
2. Sri M, L. N. Reddy, Deputy General Manager (Personnel), B. H. E. L., Ramchandrapuram,
3. Sri M. R. Naidu, Chief Executive, Bharat Heavy Vessels & Plates, Visakhapatnam.
4. Sri K. C. Jain, Managing Director, Kesoram Cements, Basanthnagar,
5. Sri Soma Venkateswara Rao, President, A. P. Chambers & Commerce and Trade, Secunderabad,
6. Sri Nrupender Rao, Managing Director, Magarjuna Signodes, Secunderabad,
7. Sri K. L. Chug, Managing Director, Bhadrachalam Paper Boards, Khamam District,
8. Sri P. Obul Reddy, Managing Director, Indo National Ltd., Nellore,
9. Sri Sushil Kumar, Managing Director, Nizam Sugar Factory Limited, Hyderabad,

10. Sri Ramachander Rao, Managing Director, Kakatiya Karshak, Nacharam, Hyderabad.

వీరు ఎంప్లాయర్స్ నుండి.

REPRESENTATIVE OF EMPLOYEES :

1. Sri G. Sanjeeva Reddy, President' INTUC,
2. Sri N. V. Bhaskara Rao, Secretary, CITU Office,
3. Sri K. L. Mahendra, General Secretary, APTUC,
4. Sri T. S. Rama Rao, President, BMS,
5. Sri K. V. Narayana Rao, M. L. A., Sirpur,
6. Sri P. Vasudev, President, TNTUC, Hyderabad,
7. Sri N. Raghavendra Rao, Vice President, HMS, Padmaraonagar, Secunderabad,
8. Sri Boyini Appa Rao, TNTUC, Chittinagar, Vijayawada,
9. Sri Ramana Reddy, M. L. A., Yerraguntla, Cuddapah District.

## INCLUSION OF KRISHNA PATNAM PORT IN NELLORE DIST. IN COMMERCIAL PORTS

198 —

* 599 - Q - Sarvasri Nissankararao Venkata Ratnam (Guntur-2) Vasantha Nageswara Rao :- Will the Minister for Works be pleased to state :

(a) whether Krishna Patnam Port in Nellore District is included in the Commercial Ports;

(b) the amount spent for its development during the last 3 years; and

(c) the present stage of development, its future projects and the expenditure therefor ?

నిర్మాణాల శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి)

(ఎ) అవునండి

(బి)

| | |
|---|---|
| 1980 - 81 | రూ. 0.900 లక్షలు |
| 1981 - 82 | రూ. 3.277 లక్షలు |
| 1982 - 83 | రూ. 2.541 లక్షలు |
| మొత్తం | రూ. 6,718 లక్షలు |

(సి) బకింగ్‌హాం కాల్వమీద వంతెన స్థాకు యార్డులు మొదలైన మౌలిక రేవు సౌకర్యములు యిప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. కృష్ణాపట్నం రేవులో

బ్రిటీషు ఓవర్‌సీస్ అభివృద్ధి సంస్థ సహాయంతో చేపల రేవు నిర్మించాలని తల పెట్టడం జరిగింది. ఈ చేపల రేవు నిర్మాణం తరువాత చేపలరేవుకు ఏర్పాటు చేసే సౌకర్యాలను ఉపయోగించుకొని వాణిజ్య రవాణాకు వీలుగా యీ రేవును అభివృద్ధి పరచడంతోపాటు వాణిజ్య రేవుకు అవసరమైన యితర సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయవచ్చు, ఈ రేవు అభివృద్ధి పనుల నిమిత్తం 1983-84 బడ్జెట్‌లో ఒక లక్షరూపాయల మొత్తం కేటాయించడం జరిగింది.

శ్రీ ఏ. నాగేశ్వరరావు :- కృష్ణ పట్టణం ఓడరేవును కమ్మర్షియల్ ఓడరేవుగా మార్చడానికి యీ సంవత్సరము అభివృద్ధి చేయడానికి లక్ష రూపాయలవుతుందని అన్నారు. ఈ లక్ష రూపాయలతో ఎగుమతి చేయటానికి వీలుగా ఓడరేవు అభివృద్ధి అవుతుందని ప్రభుత్వము భావిస్తున్నదా? తడ నుండి ఇచ్చాపురం వరకు మన ప్రధాన ఓడరేవు విషయం తమరికి తెలుసు. కాకినాడ, మచిలీపట్టణం, కృష్ణపట్టణం యివన్నీ అభివృద్ధి చేయటానికి గురుతరమైన పథకాలు ప్రభుత్వము దగ్గర వున్నాయా? మన రాష్ట్రము నుండి ప్రతి సంవత్సరము చేపలు, రొయ్యలు, రైస్‌బ్రాన్ ఎగుమతిచేయడానికి యిబ్బందికరంగా వున్నదాన్ని దృష్టిలో పెట్టుకొని, వీటిని పెంచడం కోసము ప్రభుత్వము ప్రత్యేక పథకాన్ని ఏమైనా ఆలోచిస్తున్నదా? ఎగుమతి చేసుకోడానికి వీలుగా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వ మేమైనా ఆలోచిస్తున్నదా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- బ్రిటీష్ ఓవర్‌సీస్ డెవలెప్‌మెంట్ సంస్థ వాళ్ళను అడగడం జరిగింది. దీన్ని చేపల రేవుగా అభివృద్ధి చేయమని అడిగాము. ఆ విధంగా చేయడానికి 50 లక్షలు అవుతుందని అన్నారు. కమ్మర్షియల్ పోర్ట్‌గా మార్చవలెనని రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. కాని మొదట ఫిషింగ్ హార్బర్‌గా అభివృద్ధి చెందిన తరువాత కమ్మర్షియల్ హార్బర్‌గా రూపొందించడానికి ప్రభుత్వానికి అదనంగా 2 1/2 లక్షలు అవుతుంది. అయితే ఏ రూపంలో చేయడానికి ప్రయత్నించారో ఆ రూపంలో చేయడానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుంది.

శ్రీ కె. పి. రెడ్డయ్య :- ఇప్పటివరకు మన ప్రభుత్వము ప్రపంచ బ్యాంక్ లోనుని ఇరిగ్రేషన్ ప్రాజెక్టులకు ఉపయోగించడం జరిగింది. వేరే రాష్ట్రాలలో చిన్న చిన్న రేవులనుగాని, మధ్యతరగతి రేవులనుగాని అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంక్ లోను కూడా తీసుకొని ఆ రేవుల అభివృద్ధి చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. అదేవిధంగా మన ప్రభుత్వముకూడా కొత్తగా అప్రోచ్ అయి, ఈ రిసోర్సెస్ మాకు సరిపోవు రండ్లీటుగా పూర్తి కావాలంటే అని చెప్పి, ఆర్థిక సహాయాన్ని కోరుతారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఈ రేవుకు సంబంధించిన ప్రపంచ బ్యాంకుని ఎయిడెడ్ కొరకు అడగడం లేదు. బ్రిటీష్ ఓవర్‌సీస్ డెవలెప్‌మెంట్ సంస్థను ఎప్రోచ్ అవడం జరిగింది.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :- కృష్ణ పట్టణం ఓడరేవు అభివృద్ధి గురించి 350 లక్షలు మొత్తము కావాలని మంత్రిగారు అన్నారు. దీనిలో బ్రిటీష్ సహాయం ఎంత ? ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వము యిప్పటివరకు ఎంత ఖర్చు చేశారు. ఈ కృష్ణ పట్టణం ఓడరేవు చాలాకాలం నుండి పెండింగులో వుంది. ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- మొదటి పంచవర్ష ప్రణాళిక నుండి 4వ పంచవర్ష ప్రణాళిక వరకు 3.531 లక్షలు ఖర్చు చేశారు. 5వ పంచవర్ష ప్రణాళికలో 7.93 లక్షలు ఖర్చు చేశారు. 80 - 81 లో 0.900 లక్షలు ఖర్చు చేశారు. 81 - 82 లో 3.277 లక్షలు, 82 - 83 లో 2.541 లక్షలు, 83 - 84 లో లక్ష యిచ్చారు. డిసెంబరు ఏ 92 వేలు రూపాయలు ఖర్చు అయింది. తరువాత మార్చి ఆఖరికి పూర్తి అవుతుంది. 84 - 85 లో యింకో లక్ష యివ్వడం జరుగుతుంది. ఇది ఫిషింగ్ హార్బరుగా డెవెలెప్ చేయడానికి బ్రిటీష్ ఓవర్‌సీస్ డెవెలెప్‌మెంట్ సంస్థ ఒప్పుకుంది. తరువాత కమ్మర్షియల్ హార్బర్‌గా రాష్ట్ర ప్రభుత్వమే భరించి అయినా పూర్తిచేయటానికి ప్రయత్నం చేస్తుంది.

## SETTING UP OF DRAINAGE BOARD FOR NAGARJUNA SAGAR CANALS

199—

* 1788 - Q - Sri Daggubati Chowdary :— Will the Minister for Works be pleased to state:

(a) whether the Government propose to set up a drainage Board for N. S. Canals as has been done for the Krishna and Godavari deltas;

(b) if so, when will the Board be constituted; and

(c) if not, how does the Government propose to tackle the problems of drains in N. S. Canals ayacut which have fallen into disrepaiar and are causing heavy damage to staple and cash crops year after year ?

( శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి )

(ఎ) లేదండీ, ప్రస్తుతం వున్న కృష్ణా, గోదావరి డెల్టాల డ్రైనేజి బోర్డును ప్రభుత్వం 13-7-87 న పునర్ నిర్మించింది. 1976, ఆంధ్రప్రదేశ్ (నాన్ డెల్టా ప్రాంతం) డ్రైనేజి సెస్సు చట్టం లోని 7 (1) విభాగం క్రింద డెల్టాకాని ప్రాంతాలలో వున్న మురుగుకాల్వల విషయంలోకూడా ప్రభుత్వం అప్పుడప్పుడు అప్పగించే అధికారాలను వినియోగించడానికి, విధులను నిర్వర్తించడానికి ఆ బోర్డు అధికారం కలిగి వుంది.

(వి.సి) నకు ప్రశ్నలకు తావులేదు.

శ్రీ దగ్గుబాటి చాదరి :- ఉపయ డెల్టాలలో డ్రెయినేజి బోర్డును యేర్పాటు చేయడానికి కారణం మిశ్రా కమిటీ చేసిన రెకమెండేషన్. 1963 - 64 లో డెల్టాలో సంభవించిన వరదల కారణంగా మిశ్రా కమిటీ వచ్చి పెంపొరిగా అక్కడున్న ఫ్లడ్ సిట్యుయేషన్ కాపాడటానికి గాను 27 కోట్ల ఖర్చుతో ఒక స్కీము తయారుచేశారు. దాన్ని ఎగ్జిక్యూట్ చేయడానికి బోర్డును యేర్పాటు చేయవలెనని నిర్ణయం చేశారు. ఆ స్కీమును యొక్క వర్కియోజనం ఏమిటంటే. ఆది డెల్టాల్లో వున్న డ్రెయినేజిలో మోర్ ఫ్లడ్ లెవెల్‌ను పంద పర్సెంటు ఎక్కువ చేయడానికి యేర్పడిన బోర్డు. సాగర్ కాలువలో పెంచడానికి కూడా వీరుపొన్న తరువాత యీ కాలువలను కృష్ణా డెల్టాలో వున్నటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ చానెల్స్‌గాని, రెగ్యులర్ ఇరిగేషన్ చానెల్స్‌గాని వాటిల్లో కంటెంక్ట్ చేయడం జరిగింది.

నకు డ్రెయినేజ్ బోర్డువల్ల ఏ విధమైన ఉపయోగం మాకు కనపడడం లేదు. ఇరిగేషన్ ప్రొడెక్టివ్ మాత్రమేనని, డ్రయినేజ్ పనులు చేకప్ చేయమని నాగార్జునసాగర్ అధికారులు చెబుతున్నారు. దీనిగురించి యీ ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా ? లేకపోతే అవ్ ల్యాండు ఏరియాలలో డ్రయినేజ్‌లు ఫెయిలయిపోయి వున్న పరిస్థితులలో యీ ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా ?

1. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- 1976 లో యీ నాన్ డెల్టా డ్రెయినేజ్ సెస్ యాక్టు వచ్చింది, దాని ప్రకారంగా సెక్షన్ 7 సబ్ సెక్షన్ 1 ప్రకారం టైము టు టైము యీ నాన్ డెల్టా ఏరియాలకు డ్రైన్స్‌ఫూడా నోటిఫై చేసి దీని క్రింద తీసుకు రావడానికి అవకాశం వుంది. మరి అప్పర్ నల్లమడ విషయంలో కూడా నోటిఫై చేయడం జరిగింది, నక్కలు చెబుతున్న విషయం కూడా టైమ్ టు టైము నోటిఫై చేయడానికి అవకాశం వుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) అప్పర్ నల్లమడ లాండు విషయంలో ఎక్విజిషన్ చేయడానికి, లాండు కాంపెన్‌సేషన్ పోస్సిబ్లిటీ వుంది. అందువల్ల అన్ని ఏరియాలు ఒకే విధంగా తీసుకోలేవాదు. వరల్డు బ్యాంకు ఎయిడ్ వున్న 18 నుంచి 22 బ్లాకులలో తప్ప ప్రకాశం జిల్లాలో డ్రెయినేజు పద్ధతి ఎక్కడా జరగడం లేదు.

No drainage work is taken up any where.
We are suffering a lot on account of that.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- వరల్డ్ బ్యాంకు ఎయిడ్‌తో రైట్ కెనాల్ బ్లాకు 15 నుంచి 22 వరకూ తీసుకోవడం జరిగింది. 10.80 కోట్ల ఖర్చుతో ఇది జరిగింది, అట్లాగే లెఫ్ట్ కెనాల్‌లో వరల్డు బ్యాంకు ఎయిడ్‌తో 20 నుండి 21 బ్లాక్సు రు. 12.13 కోట్లలో ఆ పని తీసుకోవడం జరిగింది. నాన్ టేసిక్ ఏరియాలలో ఓగేరు, నక్కవాగు డ్రెయిన్స్ 1982 లో ఎమ్మిన్స్ట్రేటివ్ పోస్సిబిజిన్ యిచ్చి 85.36 లక్షలకు శాంక్షన్ యివ్వ

డు జరిగింది. సబ్జక్ట్ టు ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ ఆ పనులు తీసుకోవడం జరుగుతుంది, వాటిని నోటిఫై చేయడం జరుగుతోంది, డ్రాయినేజీ సెస్ యిస్తామని ముందుకు వ్రజులు నస్తే రాష్ట్ర ప్రభుత్వం యీ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ బి. యిచ్చయ్య చౌదరి :- ప్రతి సంవత్సరం కూడా యీ డ్రాయినేజ్ సెస్సు వసూలు చేస్తున్నారు, ఈ ఏడాది కూడా అట్లాగే వసూలు చేసారు. మేజర్ డ్రయిన్స్ పోగేరు, సక్కవాగుల నీరు చల్ల ప్రతి గ్రామానికి సంబంధించిన వేలాది ఎకరాలు భూమి మునిగిపోవడం జరుగుతోంది. ఇపుడు మంత్రిగారు దీనికి పాసిటీ ఆఫ్ ఫండ్స్ అంటున్నారు. ఇప్పుడైనా మంత్రిగారు యీ వాగుల డ్రాయినేజ్ స్కీముల విషయంలో శ్రద్ధతీసుకొని తగిన చర్య తీసుకుంటారా ?

శ్రీ సల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- పరిశీలన చేద్దాము.

శ్రీ పసంత నాగేశ్వరరావు :- మంత్రిగారి సమాధానంలో ఎన్. ఎస్. కెనాల్స్‌కు డ్రాయినేజ్ బోర్డు వేసే ఆలోచన లేదన్నారు. అలా బోర్డును వేయఁబోయినా ప్రైలెండు పోబ్లమ్స్ చూడడానికి ఒక కమిటీ వేశారు. ఆ కమిటీవారు చేసిన రిపోర్టు ఏమిటి ? పంటల్ బ్యాంకు సహకారంతో 20, 21 బ్లాకులలో ఎన్. ఎస్ కెనాల్స్ పని జరుగుతోంది. ఆ పని ఎప్పటివరకూ కొనసాగిస్తారు ? ఎన్. ఎస్. కెనాల్స్ క్రింద ఉన్న భూముల విషయంలో ప్రభుత్వం ఒక కమిటీ వేసినది, దాని రిపోర్టు ప్రభుత్వం పరిశీలన చేస్తున్నదా ? పరిశీలన చేస్తుంటే చర్య తీసుకోవడం ఏ స్థాయిలో ఉంది ?

శ్రీ సల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- లెఫ్ట్ కెనాల్ 20, 21 బ్లాకులో పరల్డ్ బ్యాంకు ఎయిడ్‌తో 12.13 కోట్ల ఖర్చుతో 1980 జాన్యువరిలో ఆర్డర్సు యిస్యూ చేయడం జరిగింది. ఆ పద్ధతిలో చాలా పరకూ ఖర్చు అయింది. మిగిలినపద్ధతి కూడా ఖర్చుపెట్టడం జరుగుతుంది. ప్రైలెండు కమిటీ విషయంలో రిపోర్టు యిచ్చింది. దానిని పరిశీలించి దానిలోని సాధ్యమున్న అంశాలను ప్రభుత్వం ఆమోదించింది. అది ఇక ఖర్చుపెట్టవలసి వుంటుంది.

శ్రీ బి. యిచ్చయ్య చౌదరి :- నాగార్జున సాగర్ కాలువల క్రిందపాంతాల లోని సుమారు కాలువలను అభివృద్ధి చేయనందువల్ల లక్షలాది ఎకరాలు భూమి పాడవుతున్నది. ఈ సంవత్సరం బడ్జట్‌లో అయినా ప్రయారిటీ యిచ్చి యీ డ్రాయినేజ్ పన్లు చేయిస్తారా ? కోట్లాది రూపాయల పంట రైతులు నష్టపడుతున్నారు.

శ్రీ సల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- ఫండ్స్ ఎవైలబిలిటీ బట్టి తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీమతి ఎన్. రాజకుమారి (సత్తెనపల్లి) :- ఎన్. ఎస్. కెనాల్స్ గురించి క్రిందని కాలువలు మరమ్మత్తులు లేకుండా సత్తెనపల్లి, నర్సారావుపేట ఏరియాలలో ఏమీ శ్రద్ధ ఆఫీసర్సు చూపడం లేదు. అక్కడ ఇంబనీర్లు ప్రజల మాట, రైతుల మాట

వినడం లేదు. ఏమైనా అంటే మా దగ్గర నిధులు లేవు అంటున్నారు. గతములో చేసిన కాంట్రాక్టరులకు డబ్బు చెల్లించడానికి డబ్బు లేదంటున్నారు. గవర్నమెంటు వారికి విడుదల చేయరేదంటున్నారు. ఆ విధంగా ఇంజనీర్లు ఒక నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారు. కాలువలోని, పూడికలు తీసే కూలీలు యీ రైతులకు లేదు. ఏదో చిన్న చిన్న పనులు రైతుల చేతనే చేయించుకోవడం జరుగుతోంది. అందువల్ల మొన్న వరదలు సమయంలో, అధిక వర్షాలు పడ్డినపుడు పంటలు దెబ్బతిన్నాయి. కాబట్టి మంత్రిగారు కాలువ బాగు చేయడానికి నిధులు కేటాయిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- ఇది కాలువలకు సంబంధించి ప్రశ్న. అసలు ప్రశ్న ఏమిటంటే డ్రాయినేజ్ విషయం అడిగారు. గౌరవ సభ్యులు కాలువల మరమ్మత్తు విషయంలో అడిగారు కాబట్టి వారు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకొని నిధులు విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తాము.

యీ సమస్య తీవ్రరూపం దాల్చి మంత్రులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్వంత నిర్ణయానికి రైతులు వచ్చి ఆందోళనకు దిగక ముందే ప్రభుత్వం కదిలి అవసరమైతే యిక్కడి నుండి అన్ని పక్షాలతోకలిపిన రాయభారాన్ని తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చే ఒక ఆందోళన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టముగా ప్రకటించవలసిన అవసరం ఎంతైనా వుంది. పబ్లిక్ ఒపీనియన్ క్రియేట్ చేసి పొగాకు క్వోడ్‌ను సెంట్రల్ గవర్నమెంట్ కర్రమబద్ధం చేసి మొత్తం ఆర్డర్సు ఎస్ టి సి. వారికి పోయేట్లు వత్తిడి తీసుకురావలసిన అవసరం వుంది. మంత్రిగారు ఆ ప్రయత్నాలు చేస్తారా ? మీరు అంగీకరించిన రేటు అమలుపరచడం లేదు. దానికి మీరు ఏమి చేస్తారు ? ఆందోళన చేస్తామంటే కంపెనీలు మూసివేస్తున్నారు. మంత్రిగారి జోక్యం అక్కరలేదు.

I will see that all the tobacco producing committees are opened and they are distributed. But they will close the company the next day and come out. What are the steps taken ? Let the Minister agree covertly.

మంత్రిగారు నిస్సహాయులు అయితే ఎట్లా ?

శ్రీ వి. అబ్బయ్య (బూర్గంపాడు) :- చిన్న క్లారిఫికేషను కావాలి. మంత్రి గారు సుమారు 5 రూపాయలు తగ్గించామని చెప్పారు. గత సంవత్సరం పుల్ల రేటు ఎంత యీ సంవత్సరం ఎంత పెరిగింది ? ఆరు నెలలు జరిగిన పోరాటం తరువాత రైతుల కన్నీరు తుడవడానికి తగ్గించామని చెబుతున్నారా ?

శ్రీ కె. జానారెడ్డి :- ప్రతి సంవత్సరం ప్రైస్ కమిటీ వుంటుంది. ఆ సంవత్సరము మొత్తం జరిగినటువంటి ఆక్షన్సును దృష్టిలో పెట్టుకొని యావరేజ్ రేటు తీసి నిర్ణయిస్తారు. దాని మీద పది పర్సంటు, పదిహేను పర్సంటు అదనంగా వేసి - కూలీ రేట్సు, ట్రాన్స్‌పోర్టు రేట్సు యితర రేట్సు దృష్టిలో పెట్టుకొని - నిర్ణయం చేస్తారు. అటువంటి పొగాకు పుల్ల రైతులకు మొదటిసారిగా తీసుకున్న చర్య, యావరేజ్ ప్రైస్ ఫిక్స్ చేసిన తరువాత దాని మీద 15 పర్సంటు అదనంగా చార్జెస్ వేయకుండా చూశాము. అది మొదటిది. ఆ తరువాత నిర్ణయించిన యావరేజ్ ప్రైస్ నుండి 5 రూపాయలు తగ్గించాము. వివిధ ప్రాంతాలలో యిది వివిధ రకాలుగా వుంటుంది. వరంగల్, కరీంనగరంలలో ఒక రకంగా వుంటుంది. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక రకంగా వుంటుంది, కర్నూలు, ఒంగోలు, నెల్లూరులలో యింకొక రకంగా వుంటుంది. అక్కడ వున్నటువంటి యావరేజ్ ప్రైస్ ఆధారంగా వుంటుంది, సుమారు రూపాయల నుండి 70 రూపాయలపైగా వుంది. వివరాలు కావాలంటే సభ్యులకు

శ్రీ యం. రామకృష్ణా రావు (ఖమ్మం) :- గత సంవత్సరము రూపే యీ సంవత్సరం పిక్స్ చేసిన యాభరేక్ పైన్సిస్ ఎంత ఎక్కువ వుంది ?

శ్రీ కె. జానారెడ్డి :- ఉన్న రేటు ఎంతైనా వుండని, ఆ రేటుపై 5 రూపాయలు తగ్గించాము. అది గమనించాలి. టన్నుకు ఎంత వుండేది, ఎంత కలపడం జరిగింది, ఎంత తగ్గించారనేది రాయితీ కాగితం పెట్టి తెలియజేస్తాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : గుట్టు మీద రేటు యిచ్చినట్లా ? 30 రూపాయలకు పెంచి 15 రూపాయలు తగ్గించడం.

శ్రీ కె. జానారెడ్డి : ఆంధ్రా పరిస్థితిలో పొగాకు ఉత్పత్తి ఎక్కువ జరుగుతుంది, శాశ్వత పరిష్కార మార్గం కావాలని యాజమాన్యం ఏర్పాటు చేయడం ఆక్షన్ను జరపడం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మినిమం పైన్సిస్ కొనాలని ఒత్తిడి గత ఆరు నెలల నుంచి కేంద్ర ప్రభుత్వం మీద తీసుకురావడం కారణంగా వారు తప్పనిసరిగా ఆమోదించి చెంటనే చేపట్టడానికి నిర్ణయించారు. గత రెండు మూడుసార్లు ఎస్. టి. సి. రంగములోకి దిగాలని వారితో మాట్లాడడం, ప్రజాస్వామ్యంలో ఎవరి దార్శనికత వారు అర్థం చేసుకోవాలని తెలియజెప్పడం మొదటి చర్య. పటిష్టమైన ప్రజలు భరించే నటువంటి పరిస్థితి వచ్చి ఆందోళన రూపం చెందే పరిస్థితి వున్న సంగతి సభ్యులకు తెలుసు. ఉన్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలంటే ఎంత కష్టమో కూడా సభ్యులకు తెలుసు. కేంద్ర ప్రభుత్వం గతములో కొన్నటువంటి సరుకు నిలవ వుంది యిప్పటివరకు పోనటువంటి సంగతి వుంది, డిమాండ్ అండ్ సప్లయి మీద ఆధారపడిన ఎక్స్పోర్టు పంట యిది. అందుకని కేంద్ర ప్రభుత్వం పాత్ర దీనిలో వుంది. ఒక్కొక్కసారి యిటువంటి పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం తట్టుకోవలసి వస్తుంది, అదిక లాభాలు వచ్చినప్పుడు ఆర్జించినటువంటి మొత్తం వారికి వుంది. అందుకని వారు ఎక్కువగా దీనిని తీసుకోవలసిన అవసరముంది. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవలసినంత మేరకు తీసుకోవానికి సిద్ధంగా వుంది. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా రాష్ట్ర ప్రజల ఆందోళనను తెలియపరచడమే గాదు భరించరానటు వంటి పరిస్థితులలో యీ ఆందోళనపై రాష్ట్ర ప్రభుత్వము మార్గదర్శకంగా వుంటి ఫోర్ ఫ్రంట్లో నిలబడి డిస్ట్రిక్ తెలియేషను తీసుకురావడమే గాదు, ప్రజల ఆందోళనను తెలియపరిచి కేంద్ర ప్రభుత్వం మీద పత్తిడి తీసుకువచ్చి వారి బాధ్యతను వారు గుర్తెరిగేట్లు చేసి పొగాకు ఉత్పత్తిదారులను ఆదుకొని సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. గౌరవ సభ్యులు సూచన యిచ్చిన మేరకు ప్రభుత్వ పరంగా అన్ని పార్టీలతో కూడిన ఒక కమిటీని తెలియేషనుగా ఏర్పాటు చేసుకొని యీ సమస్య పునరావృతమవుతున్న పరిస్థితులను కేంద్ర ప్రభుత్వానికి తెలియపరిచి ఒత్తిడి తెచ్చి

1. re : Peculiar disease due to pollution of air at Ramagundam etc.

తగు విధంగా సహాయపడమని కోరి ఆ తరువాత యీ రాష్ట్ర శ్రేయస్సుకు రైతు శ్రేయస్సుకు తీసే ఉద్యమాలకు ఆందోళనలకు మీ అందరి సహాయసహకారాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని ఆ విధంగా యీ రైతుల యొక్క యిబ్బందులను తొలగించడానికి కృషి చేయడానికి తగినటువంటి విధంగా కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి చేయడానికి యీ ప్రభుత్వం నాయకత్వం వహిస్తుందని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

## CALLING ATTENTION MATTERS

re : Peculiar disease due to pollution of air at Ramagundam etc.

ముఖ్యమంత్రిగారి తరపున, ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఎన్. భాస్కరరావు :- శాసనసభ సభ్యులు ప్రస్తావించిన మాల్కాపురం గ్రామంలోని సర్వే నెంబరు 125 లో గల 133.12 ఎకరాల భూమి యావత్తూ మొదట్లో పారిశ్రామిక ప్రాంతంగా ప్రకటించడం జరిగింది. ఎందుకంటే, ఈ ప్రాంతంలో అనేక పెద్దతరహా పరిశ్రమలు నెలకొల్పుతుండటం చేత, అనుబంధ పరిశ్రమలు స్థాపించడానికి ఇక్కడ అవకాశం ఎక్కువ ఉంది. 133.12 ఎకరాల భూమిలో 80.27 ఎకరాల భూమిని ఎస్. టి. పి. సి., ఎఫ్. సి. ఐ. లకు కేటాయించి, మిగతా 52.5 ఎకరాలను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థకు అప్పగించడం జరిగింది. ఈ భూమిని 36 ప్లాట్లుగా విభజించి, చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లను స్థాపించడానికి 4 షెడ్లను నిర్మించడం జరిగింది. ఈ పారిశ్రామిక యూనిట్లు స్థానికులకు ఉద్యోగ అవకాశాలను సమకూరుస్తాయి. 1982 లో టౌను, కంట్రీ ప్లానింగ్ డైరెక్టరు నుండి లే అవుటుకు ఆమోదాన్ని పొందిన తరువాత, 24 ప్లాట్లకు సంబంధించిన 22 మంది పారిశ్రామికులకు రిజర్వేషను లేఖలను కూడ జారీచేయడం జరిగింది.

రామగుండం ప్రాంతం శీఘ్రగతిన పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ వుండటం చేత, నైట్రోజన్, సల్ఫర్, ఆమోనియా, ఆక్సైడ్‌లు వంటి కలుషిత వాయువులు, మురుగు, పరిశ్రమలలోని వ్యర్థ పదార్థాలు ద్రవరూపంలో విడుదల అవుతూ ఉంటాయి అనడంలో సందేహంలేదు. ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషను కంట్రోలు బోర్డు, ఆ ప్రాంతంలో పరిశ్రమలను పెంపు చేయవలసిన అవసరాన్ని కూడ దృష్టిలో వుంచుకొని అనుమతించదగు పరిమితుల మేరకు కాలుష్యపు స్థాయిలు పెరగకుండ చూసేందుకు చర్యలు తీసుకొంటున్నది. ఈ బోర్డు, ఈ విషయంలో సెంట్రల్ పొల్యూషను బోర్డు నుండి లభించే నిపుణుల సహాయంతో ఈ ప్రాంతానికి సంబంధించి అనుకూలత విషయంలో నివేదికను తయారు చేయడానికి చర్యలు తీసుకొంటున్నది.

శ్రీ ఎం. వర్ణయ్య (మైలవరం) : అధ్యక్ష, రామగుండం ఒక పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నప్పుడు ప్రజలు, అది అభివృద్ధి చెందాలని, అక్కడ

1. re: Peculiar disease due to pollution of air at Ramagundam etc.

కిద్యోగాలు దొరుకుతాయని పరిశ్రమలను ఆహ్వానించిన మాట వాస్తవమే, ప్రతి వ్యక్తి ఒక పరిశ్రమ వస్తే దానితో బ్రతుకు తెరువు గడుస్తుందని ఆలోచిస్తాడు. కాని అక్కడ విష వాయువులు చేత వాతావరణం కాలుష్యం అయి అనారోగ్యానికి దారితీస్తుందన్న స్పుడు ఆ ఆవేదన మరో రీతిగా ఉంటుంది. మంత్రిచర్యలు చెప్పినట్లు అక్కడ మల్కాపూర్‌లో సర్వే నెంబరు 125 భూమిలో 181 ఎకరములు ఉంటే అందులో ఎస్. టి, పి. సి. వారికి కొంత, ఎఫ్. సి. ఐ. హవుసింగ్ బోర్డుకు కొంత, ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్‌కు కొంత, అట్లాగే ఎస్. సి. ఎస్. టి. వారు హవుసింగ్ బోర్డు ఒకటి యేర్పాటు చేసుకొని వారికి కొంత భూమిని కేటాయించవలసినదిగా కోరినప్పుడు అక్కడ కలక్టరు, శర్మగారు వీరి ముగ్గురుకు యిస్తూ. ఎస్. సి., ఎస్. టి. అంబేక్కర్ అసోసియేషన్ వారికి మాత్రం తిరస్కరించి 181 ఎకరముల లేండ్‌ను అందరికీ పంచగా 56 ఎకరముల భూమిని యిన్‌ఫ్రాస్ట్రక్టర్ క్రింద డెవలప్ చేయడంలో అర్థం కాకుండా ఉంది. 181 ఎకరముల భూమి పూర్తిగా యిండస్ట్రియల్ జెక్ట్‌గా డెవలప్ చేసేది ఉంటే, అక్కడ యీ హవుసింగ్ బోర్డు రాకుండా ప్రజలకు అనారోగ్యం కల్గించకుండా ఉండేది. కాని అక్కడ వాతావరణం కాలుష్యం అయిన తర్వాత ప్రజలందరూ, అక్కడ బ్రతకాలనా? లేక చావాలనా? ఆక్కడ వచ్చే కెమికల్స్‌తో అక్కడ వాటర్ చెడిపోయి పంటలు మాడిపోయి వ్యవసాయదారులకు చాలా నష్టం కలుగుతుంది. అక్కడ వాతావరణం కాలుష్యం అయిన తర్వాత పొల్యూషన్ బోర్డు యేదో చేస్తారని అంటే పంటలు నాశనం అయిన తర్వాత చూస్తారా? మొదటపొల్యూషన్ బోర్డు వాతావరణ కాలుష్యం కాకుండా చేసిన తర్వాత పరిశ్రమలు నెలకొల్పడం మంచిది. 181 ఎకరముల భూమిని ఎఫ్. సి. ఐ. హవుసింగ్ బోర్డుకు, ఎక్స్ సర్వీసుమెన్ హవుసింగ్ బోర్డుకు. డ్రైవర్స్ అసోసియేషను హవుసింగ్ బోర్డుకు, యిచ్చి ఎస్. సి., ఎస్. టి, వారికి కలక్టరు శర్మ గారు యివ్వకపోవడానికి కారణం ఆయన బ్రాహ్మణుడు, వీరు ఎస్. సి., ఎస్. టి. లు కావడమే కారణమా? 181 ఎకరములు నుండి 65 ఎకరములకు దిగజారిన తర్వాత అంతర్గామ దగ్గర రైల్వే సౌకర్యాలు ఉన్నాయి, గోదావరి దగ్గర ఉంది. అక్కడ 2,000 ఎకరములు భూమి చదునైనది, చాలా చక్కటిది ఉందని అక్కడ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకోమని చూపించిన తర్వాత, అక్కడ సర్వే జరిగిన తర్వాత అది కాదు, యిక్కడనే చేస్తామని, అక్కడ చుట్టూ ఒక దిక్కు ప్రయివేటు కాలనీ వచ్చింది. ఇంకొక దిక్కు సింగరేణికాలరీ కాలనీ, ఎఫ్. సి. ఐ. కాలనీ వచ్చింది, అట్లా వారు బ్రతుకుతున్న దానిలో మధ్యలో ఏదో కెమికల్స్ చిన్న పిన్న యిండస్ట్రీస్ పెడుతున్నారు. ఆ విధంగా అక్కడ వాతావరణ కాలుష్యం జరుగుతున్నదానిని తర్వాత యేదో చేస్తామనే దానిని మరచిపోయి, అక్కడ యీ యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను లేవదీసినారు. ఇప్పుడు నాకు లెటరు యేమని వచ్చిందంటే యిక్కడ డెవలప్‌మెంట్స్ అన్నీ అయినాయని, లక్షల రూపాయలు ఖర్చు అయిందని, కనుక యిప్పుడు తీసివేయడానికి వీలు

1. re : Peculiar disease due to pollution of air at Ramagundam etc.

లేదని, ఆ పాయింట్ రేయిజ్ కాదని, ఆ బోర్డు అధ్యక్షులు ద్వారా, మరియు మంత్రి వర్యుల ద్వారా వచ్చింది. ఎప్పుడయితే ఆ పని ప్రజలకు శ్రేయస్కరం కాదో దానికి యింత ఖర్చు అయినదనేది కాదు. ప్రజల క్షేమం కూడా చూడవలసి ఉంది. ప్రజలకు నష్టం కల్గించేది అయినప్పుడు దానికి ఎంత ఖర్చు పెట్టినా దానిని అక్కడనుంచి తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కనుక అక్కడ నుంచి యిన్‌ఫ్రా స్ట్రక్చర్ తీసి అనుకూలమైన ప్రదేశములో పెట్టి ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా సమకూరుస్తారని అశిస్తున్నాను.

శ్రీ ఎన్. భాస్కరరావు : ఈ విషవాయువులు వల్ల వాతావరణం కాలుష్యం అనేది యిక్కడనే కాదు, దేశంలో అనేక ప్రాంతాలలో నడుస్తున్నది. అందువల్లనే కేంద్రం వారు కూడా యీ పొల్యూషను బోర్డు ఒకటి పెట్టినారు. వారితోకూడా సంప్రదించి తగు చర్యలు యెటువంటి జాప్యం లేకుండా తీసుకోవాలని ఆలోచనలో ప్రయత్నం కూడా ఉంది. ఆ బోర్డు వారికి కూడా ఆదేశాలు యివ్వడం జరిగింది. గౌరవసభ్యులు వెలిబుచ్చిన ఆందోళనతో పూర్తిగా యెకీభవిస్తున్నాను. అయితే దానిని యెట్లా కార్య క్రమం తీసుకోవలసిన అవసరం ఉందుందో, ఆ ప్రాంతం డెవలప్‌మెంట్ కూడా దృష్టిలో పెట్టుకొని ఆ కాలుష్యాన్ని యెంత తక్కువ చేయవానికి వీలవుతుందో అంత తక్కువ చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

అయితే ఆ శర్మగారి గురించి యేదైతే కులం మీద రిఫర్ చేసినారో అది మంచిది కాదు, ఆయన నా దగ్గర స్పెషల్ అసిస్టెంట్‌గా ఉన్నారు. చాలా మంచి ఆఫీసరు. మనము అటువంటిది ఆపాదించడానికి అస్కారం లేదు.

శ్రీ ఎం. నర్సయ్య : అక్కడ ఎఫ్, సి. ఐ. వారు ఆ కాలుష్యమైన నీటిని యిటు ప్రజల వైపు మళ్లిస్తూ ఉంటే అక్కడ యేదైనా గార్డెనులాగా చేద్దామనుకున్న ప్రదేశంలో అక్కడ యిళ్ల వేసుకొన్న పేద హరిజనులకు అక్కడనుంచి మార్చిన తర్వాత. అక్కడేదో టాంక్ కడుతున్నారు. అక్కడ సర్కస్ వారి ఏనుగు వచ్చి తిరుగుతూ నీరు త్రాగుతూ చచ్చింది, గొర్రెలు కూడా చచ్చినాయి. వ్యవసాయం పంట పాడవుతున్న చోట యిప్పుడు కూడా నిర్మిస్తున్నారు. వారు వెళ్లి అక్కడ మేనేజిమెంటును యిది బాగా లేదు, యిక్కడ కట్ట వద్దు అని అంటే వారు 'మేము పొల్యూషన్ బోర్డుకు వ్రాసినాము. పొల్యూషను బోర్డు వద్దు అని అంటే ఆపుతాము, అంతవరకు కడతామని,' అన్నారు, ఎన్ని చెప్పినా యీ మాటలు పట్టించుకోవడం లేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు : గౌరవ సభ్యులు అక్కడ ప్రత్యేకమైన పరిస్థితులు చెప్పినారు. ఈ రోజునే వారిని తెలుసుకోమని చెబుతాను. కంటోన్మెంట్ చేయమని

Sri K. Jana Reddy: C. A. No. 2 re: Distruction of crops in West Godavari, Krishna and Guntur Districts by Brown-hopper Pest (Domakatu). దీనికి సంబంధించిన సమాచారాన్ని ఆ నాడు నాకు కౌన్సిల్‌లో ఉండదేమోనని గౌరవ సభ్యులు కోరిన మీదట నేను పర్సనల్‌గా ఒప్పుకున్నాను. ఈ నాడు తీసుకోవడానికి అక్కడ కూడా 3, 4 ప్రశ్నలు వేరే వచ్చిన సందర్భంగా మరల యీ వాయిదా కోసం వ్యాసినాను. తమకు తెలుసు. కాని బిజినెస్ అప్పటికే పూర్తి అయింది; కాబట్టి రాలేదు. యీ నాడు పూర్తి సమాచారం లేదనే దానిమీద వారు సేకరించలేక పోయినారు. కనుక దీనిని వాయిదా వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :- ఇన్‌ఫర్మేషన్ నేను ఇన్‌సిస్ట్ చేయను. అయితే డేట్ చెప్పండి ఎప్పుడు వస్తుందో ?

శ్రీ కె. జానారెడ్డి :- 24 వ తేదీన వస్తుంది.

శ్రీ కె. బాపిరాజు :- 24 న హౌస్ లేదు.

మిష్టర్ స్పీకర్ :- 26 వ తేదీన వస్తుంది. It was postponed.

MR. SPEAKER: The calling attention re: migration of harijan families from Badwel to Cuddapah due to harassment. is postponed at the request of the Minister.

(The calling attention Was postponed)

## PAPERS LAID ON THE TABLE

re: Report of the Commission of Inquiry into the circumstances leading to and cause of death of Sri Habibullah, former, M.L.A. of Rayachoty, Cuddapah district.

SRI NALLAPAREDDY SREENIVASUL REDDY: Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the Report of the Commission of Inquiry into the circumstances leading to and cause of death of Sri Habibullah, former M. L. A., of Rayachoty, Cuddapah district on 4-7-1982, together with the memorandum of action taken thereon as required under Sub-section (4) of section 3 of the Commissions of Inquiry Act, 1952.

MR. SPEAKER; Paper laid on the Table of the House.

SRI M. VENKAIAH NAIDU: Point of order, Sir. As per rules, there should be a memorandum of action taken on the report of the commission of inquiry.

Page 2 of the report placed reads like this :

" The Government have accepted the findings of the Commission and accordingly issued instructions to the Director General of Police, Hyderabad.

(a) to issue suitable instructions to all concerned as recommended by the Commission for prompt investigation and follow up action ;

and

(b) to take disciplinary action against the Police personnel concerned.

Do you think that issuing of instructions is the action taken ?

MR. SPEAKER : That is the action taken by the Government.

SRI M. VENKAIAH NAIDU : It is a serious matter. The Government also realised the seriousness of the situation and ordered a Judicial enquiry. The Judge made certain recommendations. The Government have examined the recommendations and decided to act upon. The Government issued instructions accepting the findings of the Enquiry Commission. The action taken in this regard is issuing of instructions. Is it the action taken on the recommendations ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :- ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చానంటే చర్య తీసుకొన్నట్లే కదా.

SRI M. VENKAIAH NAIDU : How can issuance of instructions to the D. G. P. becomes taking of immediate action ?

ఈవిధంగా జరగకూడదని వుండాలి. వారి సమాధానము సంతృప్తికరంగా లేదు. వారు ఏమి చర్య తీసుకున్నారో సభకు పెట్టాలని మంత్రిగారిని ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :- సరే.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :- రిపోర్టు ప్లేస్ చేశారు. రిపోర్టు మీద ఏమి చేశారని అంటే పరిశీలన చేస్తున్నామని అన్నారు. మరి యాక్షన్ తీసుకొన్నట్లు ఎట్లా అవుతుంది.

You must immediately put before the House. The moment you accept the report, what action has been taken in the matter should be placed before the House.

It is stated like this— "(b) to take disciplinary action against the Police personnel concerned."

What action has been taken ? That should be specific. Let him not hold brief. The default is from police side and let this mistake not occur again.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :- ఇన్స్ట్రక్షన్ యివ్వడం జరిగింది. చర్య తీసుకొంటున్నారు.

re : 8th Annual Report of Sponge Iron India Ltd. for the year 1982 - 83.

SRI NALLAPAREDDY SRINIVASUL REDDY : Sir, I beg to lay on the Table a copy of the 8th Annual Report of Sponge Iron India Limited for the year 1982-83 together with Audit Paras and the comments of the Comptroller and Auditor General of India, in compliance with section 619 A (3) of the Companies Act, 1956.

re : Ammendments to the T. T. D. Rules, 1979.

SRI N. SREENIVASUL REDDY : Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the amendments to the Tirumala Tirupathi Devasthanams Rules, 1979 issued in G. O. Ms No. 596, Revenue (Endts. III) Department, dated 30-4-1982 as required under sub-section (2) of Section 46 of the Tirumala Tirupathi Devasthanams Act, 1979.

re : Amendment to the A. P. Rectified Spirit Rules, 1971.

SRI T. JEEVAN REDDY : Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Rectified Spirit Rules, 1971, issued in G,O. Ms. No. 1842, Revenue, dated 1-12-1982 and published in the Rules supplement to Part-1 extraordinary of the Andhra Pradesh Gazette dated 2-12-1982, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

re : Amendment to the A. P. Excise (Tapping of Trees and Toddy Shops Special conditions of Licences) Rules, 1969.

SRI T. JEEVAN REDDY ; Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Excise (Tapping of Trees and Toddy Shops Special conditions of Licences) Rules, 1969, issued in G. O. Ms. No. 273, Revenue (T) Department, dated 17-2-1984 and in G. O. Ms. No. 275, Revenue (T) Department, dated : 17-2-1984 and published at the Andhra Pradesh Gazette dated : 25-2-1984, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

MR. SPEAKER : Papers laid on the Table.

GOVERNMENT BILL :

THE ANDHRA PRADESH OBSCENE CINEMA POSTERS (PROHIBITION) BILL, 1984.

SRI CH. VENKATA RAMA JOGAIAH : Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Obscene Cinema Posters (Prohibition) Bill, 1984."

MR. SPEAKER : Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Obscene Cinema Posters (Prohibition) Bill, 1984."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1984-85.

Demands for grants

DEMAND NO. XX — Education (Discussion — Contd.)

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షె, విద్యాశాఖ మాత్యులు ప్రవేశపెట్టిన ఈ డిమాండును చూస్తే ఎక్కడ కూడా ఆశాజనకంగా లేదు. తెలుగు దేశం ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా విధానములో ఎన్నో సంస్కరణలు తీసుకొని వస్తారని ఆశగా వుండేది. అది అంతా కూడా కేవలము వాగ్దానాలవరకే పరిమితమైందని స్పష్టంగా మీరు తీసుకొన్న చర్యద్వారా తెలుస్తున్నది. ఈనాడు రాజ్యాంగ పరంగా విద్య అనేది తప్పనిసరిగా 14 సంవత్సరములు వయస్సు కలిగిన పిల్లలకు ఇప్పించాలనేది వున్నప్పటికీ కూడా, దాన్ని అమలుచేసే తీరు ఆశాజనకంగా లేదు. అందువల్లనే రాష్ట్రములో తలపెట్టిన కార్యక్రమాలలో ప్రాథమిక ఎడ్యుకేషన్ గురించి ఒకసారి ఆలోచనచేస్తే, ప్రాథమిక విద్యాభివృద్ధికి సంబంధించిన సౌకర్యాలు ఏ మాత్రం సరిగ్గా లేవు. గ్రామాలలో పేద ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రజలకే అక్షరాస్యత వుంచే విద్యావిజ్ఞానం, సమాజంలో వారి యొక్క బాధ్యత గురించి హక్కుల గురించి, ప్రోత్సాహించడానికి అనుకూలంగా వుండే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వము ఇంకా చాలా నిర్లక్ష్య వైఖరి చూపుతున్నది. ఈనాడు రాష్ట్రములో 46,847 ప్రాథమిక స్కూల్స్ వుండగా ....

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- సమ్మయ్య గారు స్వచ్ఛమైన తెలుగు భాషలో మాట్లాడుతున్నారు. మంత్రి గారికి పూర్తిగా అన్ని విషయాలు అర్థము కావు. మామూలు సాంప్రదాయం ఏమిటంటే సభలో సంవత్సరానికి ఒకసారి చర్చ జరుగుతున్నపుడు దానికి సంబంధించిన సెక్రటరీ గాని, డైరెక్టరు గాని, కమీషనర్ గాని ఆఫీసర్లు వచ్చి, ఈ విషయాలన్నిటినీ పరిశీలన చేయాలి. అవసరమయితే మంత్రి గారికి కావలసిన పోగట్టా అందించాలి. కాని ఆఫీసర్లు వచ్చినట్లు కనబడడం లేదు. వారు రాలేదా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : I have instructed the officers to come over here. They have come. They might not aware that the Demand has started. They will come now. However, I am noting all the points and I will reply to all the points.

శ్రీ బి. సమ్మయ్య :- ఈనాడు ఉన్నటువంటి ప్రాథమిక విద్య విషయంలో విద్యార్థులను స్కూల్సులో చేర్పించడానికి గ్రామాలలో 1,821 స్కూల్సు పెట్టారు. ఇది ఆల్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వే రిపోర్టు ద్వారా వెల్లడి అయింది. కాని యీనాడు రాష్ట్రంలో 1982-83 నాటికి 600 స్కూల్సు ఓపెన్ చేసారు. దీనివల్ల ప్రాథమిక విద్య కొరకు కంప్లీట్‌గా స్కూల్సు పెట్టాము అని సంతృప్తి పడవలసిన కాదు. సింగిల్ టీచర్సు స్కూల్సు డబుల్ టీచర్ స్కూల్సు చేస్తామని చెప్పి యీ మధ్యనే 14,621 ఎస్. జి. బి. టి. పోస్టులలో 2,117 స్పెషల్ టెక్చరర్స్ పోస్టులు క్రియేట్ చేయడం జరిగింది. కేవలం యిది ఏడ్చేవాని కంటినీరు తుడిపినట్లుగా ఉంది కాని టీచర్సుకు ఏమీ చేసినది లేదు. ఎందుకంటే 388 రూపాయలు జీతంతో కన్‌సాలిడేటెడ్ పేతో మార్చి ఏప్రిల్ వరకు ఆ ఉపాధ్యాయులు పనిచేయాలి. తరువాత వారు జూన్, జూలై మధ్య కాలంలో ఉద్యోగాలు లేకుండా తిరగాలి. ఈ విధంగా టీచర్సును అప్పాయింటుమెంటు చేసుకునే విధానం సరైనది కాదు. దానివల్ల పిల్లలకు, టీచర్సుకు ఏమీ ఉపయోగం లేదు. ఈ స్కూల్సులో పిల్లయినీ స్కూలు పిల్లలకు ఒక విధమైన స్పోర్టివ్ స్పిరిటు పెంచడానికి ఫిజికల్ ట్రయినింగు అయిన టీచరును పెంచే అవసరం ఉంది. అట్లా చేసిన పక్షంలో ప్రాథమిక విద్య నుంచి కూడా క్రమశిక్షణకు పిల్లలు అలవాటు పడతారు. లేకపోతే హైస్కూలు ఎడ్యుకేషన్‌లో ఆ పని చేయలేము. అందువల్ల ఎక్కువ మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సును అప్పాయింటు చేయాలని కోరుతున్నాను. ఇక మిడ్ డే మీల్సు పోగ్రాము విషయం తీసుకుంటే ఎవరు అయితే స్కూల్సుకు రావడానికి వీలులేకుండా ఉండి ఆకలి బాధతో పొట్టపోషించుకునే వారు ఉన్నారో వారి పిల్లలను స్కూల్సుకు రప్పించడానికి ఏర్పరచిన యీ పోగ్రాము కంప్లీట్‌గా నీరు కారిపోయింది. కేవలం ఎలక్షన్స్‌లో చెప్పాము కదా అని చేయడం తప్ప యీ మిడ్ డే మీల్సులో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ నీరు వారుస్తున్నారు. దీనివల్ల యీ స్కీము

కంప్లీట్‌గా పైల్ అయింది. ఆనాడు ఎలక్షన్స్ పూర్వము ప్రాథమిక విద్యను మొదటి క్లాసు నుంచి 6 వ క్లాసువరకూ అందరి పిల్లలకు యిస్తామన్నారు.

(Sri E. Vasudeva Rao in the Chair)

నేడు గ్రామాలలో పాఠశాలలు పాకశాలలుగా మారాయి. అందువల్ల దానిని మార్చి బన్ను, పాలు యిస్తామన్నారు. న్యూట్రీషన్ ఫుడ్ యిస్తామన్నారు, ఈ పోగ్రామును సర్పంచులకు యిచ్చిన తరువాత యీ స్కీము ఫెయిల్ అయింది. 36 లక్షల మందికి వర్తించవలసిన యీ పోగ్రాములో - 240 రోజులకు 51.81 కోట్ల రూపాయలు కేటాయిస్తే జరిగే పోగ్రామును 140 రోజులకు తగ్గించి 25 లక్షల మంది పిల్లలకు 30 కోట్ల రూపాయల పోగ్రాముగా దానిని తగ్గించారు. తరువాత 3000 రూపాయలు ఇన్‌కమ్ కంటే తక్కువగా ఉండే తల్లి తండ్రులు పిల్లలకే యిస్తామని చెప్పి అందులో కూడా సేవింగ్ చేసారు. దీనివల్ల స్కూల్సులో ఉన్న పిల్లలతో సెగ్రగేషన్ వస్తున్నది. చిన్న పిల్లలకు గిరిజన, వెనుకబడిన, హరిజన కాలిరలో 3000 రూపాయలు ఇన్‌కం లోపు పిల్లలకు యిస్తామనే విచక్షతో చేయడంవల్ల ఆ అమాయక పిల్లలలో విచక్షత చూపుతున్నారనే భావం కలుగుతున్నది. ఇపుడు పిల్లవానికి 55 రూపాయలు యిస్తున్నందువల్ల సర్పంచులు ఆ డబ్బుతో కట్టెలు, మిర్చి మొదలైన వస్తు కొంటూ దానిని యింప్లిమెంటేషన్ చేయడం ఎట్లాగో వారికి అర్థం కావడం లేదు. అంతేకాకుండా వంటమనుషులకు జీతాలు లేవు, ఇంతకుముందు ఎసంబ్లీలో ఆ సంగతి వచ్చినా దానిమీద ఏమి చర్య యీ ప్రభుత్వం తీసుకున్నదో తెలియదు. ఇటువంటి మిడ్ డే మీల్సు స్కీము పెట్టి అమలు జరగడంలో ఉన్న పొరపాట్లను సర్దుకుంటామని చెప్పి తప్పించుకోవడం కోసం కాని దీనివల్ల పేద ప్రజలకు, పిల్లలకు ఏమీ ఉపయోగం లేదు. గ్రామాలలో ఉన్న పిల్లలకు విద్య నేర్పించాలనే తపన ఆలోచన యీ తెలుగుదేశం ప్రభుత్వానికి అసలు లేదని మనవి చేస్తున్నాను. ఇక నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ విషయంలో ఎక్కడ అయితే కనీసము వారి పిల్లలను స్కూల్సుకు పంపించ లేక వారి పిల్లలను కమతాలకు ఉంచుకునే తల్లితండ్రులకు మేలు చేయడం కోసం వారి పిల్లలకు విద్య నెరపడం కోసం చేసిన యీ స్కీము ఏమాత్రం అమలు జరగడంలేదు. ఒక జిల్లాకు 5 స్కూల్సు సెలక్టు చేస్తే ఒక్కొక్క జిల్లాలో 14, 15 బ్లాకులు ఉన్నపుడు ఏ విధంగా యిది ఇంప్లిమెంటు అవుతుంది? ఈ నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ ప్రతి సమితికి ఎక్స్టెండు చేయాలి, ఈ నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్‌వల్ల గ్రామాలలో నిరక్షరాస్యత పోయి కూలిచేసుకునే పిల్లలకు యిది ఉపయోగపడుతుంది. కాని యీ స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది, తరువాత యీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రయివేటు ట్యూషన్సును టీచర్స్ చెప్పకూడదని రద్దు చేసారు. ఆ విధంగా

ట్యూషన్స్ రద్దు చేస్తూ ఒక ఆర్డరు యిస్యూ చేసిన తరువాత అది ఎంతవరకూ ఇంప్లిమెంటేషన్ అవుతున్నదీ చూడకుండా యీ ఘనత ఉపన్యాసాలు చెప్పుకోవడానికి ఉపయోగ పడుతోంది తప్ప టీచర్స్ ట్యూషన్స్ చెపడం మానడం లేదు. అసలు ఉపాధ్యాయులు ట్యూషన్స్ చెప్పడం వల్ల నష్టం ఏమిటి? ఈనాడు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో స్టాండర్డ్‌ఆఫ్ ఎడ్యుకేషన్ సరిగాలేదని మంత్రిగారి పిల్లలనే ప్రయివేటు స్కూల్సు ఇంగ్లీసు మీడియం స్కూల్సుకు పంపుకునే పరిస్థితులలో యీనాడు యీ ప్రభుత్వ స్కూల్సులో చదువుకునే పిల్లలకు విద్యాభివృద్ధికి అవకాశం లేకుండా యీ ట్యూషన్స్‌ను రద్దు చేసారు. కాని అదికూడా అమలు జరగడం లేదు. తరువాత మన ముఖ్యమంత్రిగారు ఒక సంవత్సరం తమ ప్రభుత్వ పరిపాలన పూర్తి అయిన సందర్భంగా జాన్యువరి 9 వ తేదీన ప్రయిమరీ స్కూలు లో చదివే విద్యార్థులకు 12 సంవత్సరాల వయస్సులోపున ఉన్నవారికి ఫ్రీ బస్సు పాసులు యిచ్చామన్నారు. దానివల్ల ప్రయోజనం ఏమిటి? ఈనాడు ఆర్. టి. సి. ఒక విచిత్రమైన నష్టాలతో నడుస్తూ ఉంటే యీ విధంగా విద్యార్థులకు సంతోషం, సంతృప్తి కొరకు ఫ్రీ బస్సు పాసులు యిచ్చారు. అయినా పాఠశాలలో చదువుకోవడానికి గాను ఎడ్యుకేషన్, సరైన ఉపాధ్యాయులను వేయడం వంటి కార్యక్రమాలు చేస్తే వారు సంతృప్తి పడతారు కాని ఏదో బస్సులలో ఆటునుంచి యిటు 10 సార్లు తిరగడానికి అవకాశం యివ్వడం సరైన పద్ధతి కాదని అది విద్యార్థులయొక్క సంక్షేమం గురించి చేసినది కాదని మనవి చేస్తున్నాను, ఈనాడు రాష్ట్రంలో 570 రికగ్నైజ్డ్ ప్రయివేటు స్కూల్సు ఉన్నాయి, కాని అందులో యిచ్చే జీతాలు కనుక చూస్తే 500 రూపాయలు ఉపాధ్యాయులకు యిచ్చి, 1000 రూపాయలు యిచ్చినట్లు రిజిస్టర్లలో చూపిస్తున్నారు. అందులో కూడా ఆ ఉపాధ్యాయులకు అన్నీ పోను యిచ్చేది 200 రూపాయలు మాత్రమే. డైరెక్టుగా చెక్స్ ద్వారా ప్రయివేటు స్కూల్సులో ఉన్న వారికి జీతాలు యిచ్చే కార్యక్రమం గత ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ఈ ప్రభుత్వం దానిని అమలు చేయడంలో విఫలమైంది, ప్రయివేటు ఎయిడెడ్ స్కూల్సులోకొన్నిటిలో అయిదారు నెలలుగా కూడా జీతాలు ఇవ్వని పరిస్థితి ఉంది. ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని కంభంలో భ్రమరాంబ ఎయిడెడ్ అప్పర్ ప్రయిమరీ స్కూలులో ఆగస్టు నుంచి ఇప్పటి వరకూ జీతాలు ఇవ్వలేదు. ఇటువంటి స్కూల్సు చాలా ఉన్నాయి, ఈ విషయంలో ఏ రకమైన చర్య తీసుకుంటున్నట్లుగా లేదు. అధికారులు సక్రమంగా ఆదేశాలను అమలు చేస్తున్నట్లుగాలేదు. ఈ విషయం ప్రభుత్వం గుర్తించాలి. ప్రభుత్వపరంగా టీచర్ ట్రైనింగ్ స్కూల్సు తక్కువగా ఉన్నాయి. ప్రయివేటువి చాలా ఉన్నాయి. వాడ వాడకు యీ ప్రయివేటు ట్రైనింగ్ స్కూల్సును తెరుస్తూ, దాదాపు కొన్ని వందల, వేల రూపాయలను డొనేషన్‌గా తీసుకుంటూ. నడుపుతున్నారు. ప్రభుత్వం డొనేషన్లలను రద్దు చేస్తామనీ కాపిటేషన్ ఫీజులను తీసేస్తామనీ మాటలు చెప్పడమే కానీ ఈ విషయంలో ఏమి చర్య.

తీసుకుంటోంది : చేసిన వాగ్దానాలకు, చేసే పనులు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. తెనాలిలో గవర్నమెంటు రికగ్నయిజ్ చేసిన ట్రైనింగ్ స్కూలు ఒకటి ఉంది. ప్రిన్సిపాల్‌కు, డి. ఇ. వో. కు లావాదేనీలు సరిగ్గా కుదరక, పిల్లలకు హాల్‌టికెట్స్ కూడా ఇవ్వని పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు ? అవినీతిని నిర్మూలిస్తామని చెప్పుకునే యీ ప్రభుత్వం పిల్లలకు హాల్‌టికెట్స్ కూడా రాయండా ఉన్న పరిస్థితి వచ్చిందంటే, మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి విద్యార్థులపట్ల గౌరవం ఉంది అనిపించడం లేదు. సెక్రెటేరియట్‌కు ముఖ్యమంత్రితో మాట్లాడడానికి విద్యార్థులు ఊరేగింపుగావస్తే వారికి అవకాశం ఇవ్వకుండా నెట్టించిన సందర్భం ఉంది. విద్యార్థుల విషయంలో గౌరవం చూపుతున్నామని అనేమాట వట్టి బూటకం. ఐ. టి. ఐ. విద్యార్థులు అసెంబ్లీకి ఎద్యుకేషన్ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని, స్పీకరుగారినీ కలసి మెమోరాండం ఇస్తామంటే వీలులేకుండా చేసారు. ప్రజాస్వామ్యాన్ని ఈ ప్రభుత్వం ఎట్లా పరిరక్షిస్తుందో తెలియడం లేదు. ప్రజాస్వామ్య పరిరక్షణకాదు, వెనక్కి పోవడానికే ఈ ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నదని నేను మనవి చేస్తున్నాను.

ఇక రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్ పెట్టారు. ప్రతి జిల్లాకు ఒకటో రెండో ఇస్తున్నారు. దీనిలో హరిజనుల, గిరిజనుల, వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి శాతం ఎంత ఉండాలనేది ముందు నిర్ణయించారు. తరువాత దీనిలో మార్పు తెచ్చిన మాట వాస్తవమా ? అనే విషయం ముఖ్యమంత్రి గారితో చెప్పి, ఆ పర్సంటేజ్‌ని తగ్గించిన సంగతి మాకు తెలిసింది.

X X X X X Expunged

SRI P. ANANDAGAJAPATHI RAJU : He cannot make allegations.

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్ష, ఈ తెలుగు దేశం సభ్యులు స్వయంగా మాట్లాడుకుని ఈ విధంగా చేయడం జరిగింది.

CHAIRMEN : This is an allegation against certain group of people. You Project your views.

SRI S. JAIPAL REDDY : That cannot be a point of order.

SRI P. ANANDAGAJAPATHI RAJU : If an allegation is made in this House against somebody, then that somebody should be in a position to defend himself. When the other Member is not in a position to defend himself, then making allegation is not correct. When an allegation is made the minister is naturally constrained to stand up and defend the Member.

SRI S. JAIPAL REDDY : Any Member is free to make an allegation and the Minister or other Members are equally free to refute but no direction from the Chair to the effect that allegation should not be made.

CHIRMAN : The allegation is not specific.

SRI S. JAIPAL REDDY : Members or the Minister can always ask the Member to be more specific.

CHAIRMAN : That is what they have been asking.

SRI P. ANANDAGAJAPATHI RAJU : Value allegation is something which cannot be accepted, If he has any facts and figures he can place and that can be answered.

CHAIRMAN : They will be expunged.

శ్రీ బి. సమ్మయ్య :. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మొదటిగా ఇచ్చిన పర్సంటేజి ఉంది. తరువాత మార్చింది ఉంది. కావాలంటే ఆ వివరాలు మీ ద్వారా మంత్రి గారికి అందచేస్తాను. ఈ మార్పు ఎందుకు చేయవలసి వచ్చింది ? సోషల్ వెల్ ఫేర్ ఫండ్స్‌తో స్టార్ట్ చేసిన ఈ పాఠశాలలోని పర్సెంటేజీ ముందు పెట్టింది తీసేసి ఎందుకు మార్చవలసి వచ్చింది అని కొందరు తెలుగుదేశం శాసన సభ్యులు కూడా అందోళన చేసినా, దానిని ఖాతరు చేయలేదనే విషయాన్ని నేను సభ దృష్టికి తెస్తున్నాను. ఇప్పటికైనా ఆ వివరాలు మీ ద్వారా మంత్రి గారికి ఇస్తాను. రెసిడెన్షియల్ స్కూల్స్ అలాట్ చేసేటప్పుడు పక్షపాత ధోరణి అవలంభించడం జరుగుతోందనే దానికి ఒక ఉదాహరణ చెబుతాను. రకాలలో రెసిడెన్షియల్ స్కూలు పెట్టడానికి గాను శాంక్షన్ చేయబడి, కలెక్టరు రికమండ్ చేసిన తరువాత కూడా దానిని క్యాన్సిల్ చేసి జనగాంలో పెట్టారు. మాకు తెలిసిన విషయం ఏమిటంటే రకాల శాసన సభ్యుడు తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తికాదు. జనగాం తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడికి చెందినది కనుక అక్కడ పెట్టాలనే పక్షపాత ధోరణితో వ్యవహరించడం జరిగింది. కేవలం తమ పార్టీ వారి సంతృప్తి కోసమే ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరించడం మంచిది కాదు. దీని వల్ల రెసిడెన్షియర్ స్కూల్స్ యొక్క పర్పస్ పోతుంది. ఇటువంటి పరిస్థితిలో మళ్లీ మేము నిష్పక్షపాతంగా ఉండాలని కలెక్టరును కోరిన మీదట తిరిగి రకాలకు ఇచ్చిన సందర్భం ఉంది. ఒక్కసారి శాంక్షన్ అయిన తరువాత ఎందుకు మార్చవలసి వచ్చింది ? ప్రజల సంక్షేమానికై ఎక్కడ అవసరమో అక్కడ పెట్టవలసిన అవసరం ఉంది. అదే రకంగా సైనిక స్కూలు కోరుకొండలో ఉంది. దానికో స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బాగా ఉంటుందని ఆశిస్తే, ఇప్పుడు అక్కడ కూడా తగ్గిపోతోంది.

ఇక్కడ ఒక ఉదాహరణ చెబుతాను. ఒక సంవత్సరం క్రితం పేపర్లో చూశాను. శ్రీనివాసులు అనే అబ్బాయి 9వ తరగతి చదువుతుండగా రాగింగ్ చేస్తే పారిపోయి వచ్చాడు. ప్రైవేటు స్కూల్స్‌లో క్రమశిక్షణ లేకుండా ఉన్నది. దాని విలువను, పరిశుద్ధతను కాపాడకుండా ప్రభుత్వం వ్యవహరిస్తే ఏమీ బాగాలేదు. ఈ నాడు ఎడ్యుకేషనుకు సరయిన స్థానం లేకుండా ఉన్నది. స్కూలు బిల్డింగు లేకుండా ఒక టీచరునిస్తే వర్షాకాలం వచ్చినా, ఎండా కాలం వచ్చినా, చలి కాలం వచ్చినా స్కూలు బందు. ఈ విధంగా ఉండే పరిస్థితులలో మన ప్రైమరీ ఎడ్యుకేషను, రూరల్ ఏరియాలలో అమలు చేస్తాము అనేది సరయినది కాదు. 1983-84 కు రు. 712/- లక్షల రూపాయలు గవర్నమెంటు శాంక్షను చేస్తే, రు.600/- లక్షలకు తగ్గించారు. సేవింగ్సు అన్నారు. ఎడ్యుకేషను డిపార్టుమెంటు స్కూల్సు బిల్డింగ్సు లేకుండా బాధ పడుతుంటే, శాంక్షను ఎమౌంటు తగ్గించవలసిన అవసరం ఏముంది ? ఇది చాలా అన్యాయం. సెకండరీ స్కూలు బిల్డింగ్సు కోసం మీరు 1983-84 లో రు 200 లక్షల శాంక్షను చేస్తే ఎకానమీ మెజర్సు క్రింద, దానిని కంప్లీట్‌గా గవర్నమెంటుకు సరండరు చేసారు. ఈ విధంగా చేస్తే స్కూలు బిల్డింగ్సు ఏ విధంగా కన్‌స్ట్రక్టు అవుతాయి ? ఏ విధంగా విద్యా వ్యాప్తికి సహాయం చేసిన వాళ్లవుతారు ?

యూనివర్శిటీల విషయం. అన్ని యూనివర్శిటీలలో కూడా ఈనాడు స్టూడెంటు అన్ రెస్టు ఉన్నది. ఉస్మానియా కానీ, కాకతీయ గానీ పోలీసు బలగంతో నడిపే పరిస్థితి ఏర్పడుతోంది. కాకతీయ యూనివర్శిటీలో లాబరేటరీ ధ్వంసం చేస్తే లక్ష రూపాయలు నష్టం అయింది. వారి మీద తీసుకున్న చర్య ఏమిటి ? లక్కడ ఉన్నటువంటి వాళ్ళు పి. హెచ్. డి చేసి థీసిస్ సబ్‌మిట్ చేస్తే అవి కూడా కాలి పోయాయి. వాళ్ల రెండు సంవత్సరాల శ్రమ వృధా అయింది. ఈ విధంగా కొంత మంది ఆరాచక శక్తులు ఉండి, వారు చేసే కిరాతక చర్యల వల్ల, బాగా చదువుకునే స్టూడెంట్సుకు నష్టం జరుగుతోంది. ప్రభుత్వం చర్య తీసుకోకపోతే, స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషను ఏ విధంగా ఉంటుంది. యూనివర్శిటీలు పెంచడంలో ముఖ్యమంత్రిగారు అగ్రగణ్యులు. ఎక్కడ ఏ సభలో ఏ ఆలోచన వస్తే అక్కడ ఒక యూనివర్శిటీ ఇచ్చేస్తాము అంటారు. ఈ విధంగా స్త్రీలకు పద్మావతి కళాశాల స్థాపిస్తాము అన్నారు. తిరుపతిలో స్థాపిస్తే రాష్ట్రి వ్యాప్తంగా ఉన్నటువంటి స్త్రీలంతా తిరుపతికి పోయి చదువుకోవాలి. పోనీ అక్కడ ఉన్నటువంటి యూనివర్శిటీ వైస్ ఛాన్సలరు గానీ, రిజిస్ట్రారు గానీ తెలుగు వాళ్ళా అంటే కాదు. మద్రాసు నుంచి దిగుమతి చేసుకున్నారు. అంటే ఇక్కడ చదువుకున్నవాళ్లు లేరా ? ఏ యూనివర్శిటీ పెట్టినా, ఏ మంచి కార్యక్రమం జరిగినా, ప్రక్క రాష్ట్రాల నుంచి రావాలి తప్ప, ఆంధ్రుల ఆత్మ గౌరవం చూడాలని చెప్పి అస్తమానం చెప్పే ముఖ్యమంత్రిగారికి ఈ విషయంలో ఏమీ అనిపించదా ? దీని

సంగతి నాకు అర్థం కావడం లేదు. ఒక తెలుగు యూనివర్శిటీ స్థాపిస్తామని అన్నారు. ఉర్దూవాండ్లకు ఒక యూనివర్శిటీ, ఫార్సీ వాళ్లకు, ఒక యూనివర్శిటీ ఏ భాష మాట్లాకితే, ఏ ప్రాంతం వాళ్లకు ఆ ప్రాంతంలో ఒక యూనివర్శిటీ ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్య మంత్రిగారు ఆలోచన చేస్తే, ఎవానిమిటల్‌గా స్యూటబిలిటీ ఉంటా, రీసోర్సెస్ ఉన్నాయా అనే ఆలోచన లేకుండా ఉంటే ఎలా? ఇలా యూనివర్శిటీలు పెంచుకుంటూ పోతే, దాదాపు మన రాష్ట్రంలో రు. 3 కోట్ల వరకూ మెయింటెనెన్స్ గ్రాంటు ఇవ్వవలసి వస్తుంది. యు. జి. సి. వాళ్లు మనకు ఇవ్వవలసిన గ్రాంట్సు ఇవ్వడం లేదు. కొత్త క్లాసెస్‌ను, కొత్త సబ్జెక్టును ఇంట్రోడ్యూస్ చేసుకునే అవకాశం లేకుండా పోతోంది. ఇవన్నీ మర్చిపోయి కొత్త యూనివర్శిటీ పెట్టాలనే ఆలోచన మంచిది కాదు.

ఇంకొక విచిత్రమైన విషయం ఏమిటో అంటే వేద విశ్వవిద్యాలయం. ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపిస్తామన్నారు. ఈ విశ్వవిద్యాలయాలు ఉపనిషత్తులకు ఒకటి, భారతానికి ఒకటి, భాగవతానికి ఒకటి, ఈ విధంగా ఒక్కొక్కదానికి మీరు ఒక్కో యూనివర్శిటీని పెట్టుకుంటూపోతే ఈనాడు రాష్ట్రంలో ఏమున్నా విద్యా వ్యాప్తికోసం మనకు ఈ డిగ్రీ కోర్సులు, పోస్ట్ గ్రాడ్యుయేషను పూర్తిచేసిన వాళ్లంతా ఏ రూపంలోనూ ఫర్‌థర్ స్టడీస్‌కు గానీ, వాళ్లకి ఎంప్లాయిమెంటు రీసోర్సెస్ కల్పిస్తున్నామా అనే టటువంటిది లేకుండా, ఈ విధంగా వేద విశ్వవిద్యాలయాలు, తెలుగు విద్యాలయాలు, యూనివర్శిటీలు పెంచడం ద్వారా, ఈ విధంగా ఈ రాష్ట్రంలో విద్యావ్యాప్తి జరుగుతుంది. అభివృద్ధి జరుగుతుంది. ఈ మాట అసత్యం అని మనవి చేస్తున్నాను. ఈ వేద విశ్వవిద్యాలయమునకు స్విట్జర్లాండులో ఉండే మహేష్‌మహర్షిగారిని పిలిపించి వారి ద్వారా ఇక్కడ ఈ వేద విశ్వవిద్యాలయం తిరుపతి సమీపంలో స్థాపిస్తారని పేపర్లో చూడడం జరిగింది. ప్రతి విషయంలో ఏదయినా ఒక మంచి పని జరిగినా, కోట్లాది రూపాయలు ఈ రాష్ట్రి అభివృద్ధి కోసం ఖర్చు పెడితే దానికి తప్పకుండా తెలుగుదేశ కార్యకర్తలో లేక తెలుగుదేశానికి సంబంధించిన హస్తం ఉంటుంది అనే విషయం వేద యూనివర్శిటీ ద్వారా స్పష్టం అవుతోంది. ఈ విషయం ఆంధ్రభూమిలో ఈనెల 15 తేదీన పేపర్లో వచ్చింది. ఈ వేద విశ్వవిద్యాలయ స్థాపనకు మహేష్‌మహర్షిగారిని వేస్తారని. వీరు ఇంతకు ముందు అవినీతి కార్యకలాపాల్లో చాలా అగ్రగణ్యులు. రహస్య సమాచారాలు అందచేయడంలో చాలా అందెవేసిన చెయి. వారిపైద ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఆలాంటివారిని ఈ వేద విశ్వవిద్యాలయానికి వేస్తే, అది ఈ రాష్ట్రానికి ఎంతో దురదృష్టకరమయిన మాట అనే విషయం మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఈ వేద విశ్వవిద్యాలయాల స్థాపనకు జయచంద్రినాయుడు, యతిరాజులు 'అనేటటువంటి వారు, డాక్టర్ వెంకటేశ్వరరావు, ముఖ్యమంత్రి అల్లుడుగారు పాపం వీరు చాలా అమాయకులు, వీరినికూడా దీనిలో జొప్పించారు. ఈవిషయంలో వేద విశ్వ

విద్యాలయ నిర్వహణను మహేష్ మహర్షిగారికి కనుక యిచ్చినట్లయితే, దానికి ప్రతిఫలం మేము ముట్టచెపుతామని మహేష్ మహర్షిగారు చెప్పారు. ప్రతిఫలం ఏ విధంగా ఉంటుందీ అంటే, దాదాపు 30 లక్షలు విలువచేసే బ్రిటిష్ మేడ్ రిగ్ ఇస్తామని, అంతే కాకుండా, అక్కడ ఉన్నటువంటి కంట్రాక్టుకు సంబంధించి మేము సహాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు.

SRI P. ANANDAGAJAPATHI RAJU: The Hon'ble Member seems to have a lot of information regarding the Veda University. Why not he place a white paper in this House instead of this Government doing it.

(interruptions)

శ్రీ బి. సమ్మయ్య: అధ్యక్ష, వేద విశ్వవిద్యాలయ స్థాపనకు ప్రభుత్వం మహేష్‌మహర్షిగారితో కుమ్మక్కై, వీరు రు. 30 లక్షలు తీసుకుని ఏదో స్థాపించడానికి, లేకపోతే కంట్రాక్టు తీసుకోవడానికి, తెలుగుదేశం కార్యకర్తలూ, మీరు ఈ విధంగా కుమ్మక్కై చేసేటటువంటిది ఈ వేద విశ్వవిద్యాలయం. వేద పద్ధతులను, చదువుకునే బాల్లను ఎందుకు మోసం చేస్తారని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

SRI P. ANANDAGAJAPATHI RAJU: He is making lot of allegations. He is basing his reports on newspapers. What is given in the newspapers is not a documented one. It is not a document. It is based on speculation or something which is happening or going to happen. He cannot base it as a document. If he is so conversant with the subject why not he lay a white paper in this House. We will go through the white paper.

(interruptions)

శ్రీ బి. సమ్మయ్య: అధ్యక్ష, ఈ వేద విశ్వవిద్యాలయ స్థాపన విషయం ప్రభుత్వ దృష్టిలో లేదా అని నేను అడుగుతున్నాను. ఒకవేళ విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి రాకుండానే ఇవన్నీ జరిగిపోతే మా దురదృష్టం, విద్యాశాఖ మంత్రిగారికి తెలియకపోవడం అనేది రాష్ట్ర ప్రజల దురదృష్టం.

CHAIRMAN: Before further going, why not you pass on the paper. It is a newspaper, The Govenment says that it is not an authenticated one.

SRI P. ANANDAGAJAPATHI RAJU; It is only a proposal. That is all. It has not materialised. You are giving so many details. That is why I am asking you to pass on that information.

శ్రీ బి. సమ్మయ్య :- ప్రపోజల్‌కంటే ముందే ఇంత కుంభకోణం నడుస్తున్నది. ఆ ప్రపోజల్ కనుక ఇంప్లిమెంట్ అయితే ఏ విధంగా వుంటుందనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

SRI P. ANANDAGAJAPATHI RAJU : I object to his making allegations which are baseless. If it is based on documented fact or something substantial, then he can say, but he cannot make allegations in the air.

శ్రీ బి. సమ్మయ్య :- ఈ ప్రపోజల్ కనుక మెటీరియలైజ్ అయిన నాడు ఈ విషయాలు నిజం అనే విషయం మీ దృష్టికి రావడానికి నేను చెబుతున్నాను.

CHAIRMAN : It has no value. You have brought it to the notice of the Minister. Kindly pass on the paper to him,

SRI M. VENKAIAH NAIDU : I only suggest to one thing. When a Member is making a serious charge that Telugu Desam people have collected something, why not the Government come forward and order for an enquiry and bring out the truth.

CHAIRMAN : What the Minister says is that it is not the mind of the Government. It is only a paper statement.

SRI M. VENKAIAH NAIDU : When a Member says something in this House he is doing with responsibility. Let the Government order for an enquiry.

SRI P. ANANDAGAJAPATHI RAJU : He is making certain allegations against the Government. As for as we are concerned we know that there is no such proposal. If he can prove that there are certain things then the question of enquiry comes. You cannot order for an enquiry for each and everything. That is not possible.

CHAIRMAN : Why not you pass on to the next subject.

శ్రీ డి. సత్యనారాయణ (విజయవాడ) :- అనవసరంగా పార్టీ కార్యకర్తలు అని చెప్పి, పార్టీ ఎం. ఎల్. ఏ. లు అని చెప్పి ....

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, నేను మంత్రిగారికి చెప్పిన విషయం ఏమిటంటే మీ ప్రపోజల్స్ మీరు మెటీరియలైజ్ చేసే నాటికి ఈ విషయం దృష్టిలో పెట్టుకోండని చెబుతున్నాను. తెరవెనకాల ఇవన్నీ జరుగుతున్నాయి. ఈ కాంట్రాక్ట్స్ కానీ, ఒప్పందాలు కానీ మీ తెలుగు దేశం కార్యకర్తలు చేస్తున్నారు. అందుకోసమని వాటిని .... .... (ఇంటరప్షన్)

SRI P. ANANDAGAJAPATHI RAJU : I am only bringing this to your notice. He is levelling certain allegations. He is making certain allegations against the Government. As far as I am concerned it is only a proposal. If he has grave allegations let him pass on the information, we will find out whether there is any truth. If there is any truth what he says is absolutely correct. we have no objection in taking further action in the matter.

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, యూనివర్శిటీలలో ఈనాడు వున్న పరిస్థితి ఆలోచిస్తే అక్కడ స్టూడెంట్స్ యూనియన్ కానీ, లెక్చరర్స్, ప్రొఫెసర్ కానీ, ఇంకా అందరినీ అని చెప్పడం లేదు, కానీ బైట చూస్తే ప్రతివాళ్లు ఏదో ఒక పొలిటికల్ పార్టీకి అఫిలియేట్ అయివున్నారనే అనుమానం కలిగించే విధంగా ఈనాడు యూనివర్శిటీలు వున్నాయి. ఈనాడు స్టూడెంట్స్ కూడా అదేవిధంగా వుండడం వల్ల వాళ్లు విశేషంగా చదువుపై శ్రద్ధ చూపించడానికి బదులు ఒక పొలిటికల్ ప్రిన్సిపుల్స్‌ను ప్రొజెక్ట్ చేయడానికి మాత్రమే యిది వుపయోగపడుతున్నది. పొలిటికల్ సెంటర్స్‌గా ఈనాడు యూనివర్శిటీలు మారిపోయినావా అనే అనుమానాన్ని రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు కల్గిస్తున్నాయి. ఈ పరిస్థితులు చక్కబెట్టడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకుని, ఎవరయితే యీనాడు అన్ సోషల్ ఎలిమెంట్సును, వారు టీచింగ్ కానీ, నాన్ టీచింగ్ కానీ, స్టూడెంట్స్ ఎవ్వరైనా కానీ వారిపై కఠినమైన పనిష్‌మెంట్ యివ్వక పోతేయీనాడు యూనివర్శిటీలలోవున్న పరిస్థితులు బాగుపడవు, ప్రయివేట్ ఇంజనీరింగ్ కాలేజీలు కానీ, ప్రయివేటు మెడికల్ కాలేజీల విషయంలో కానీ మనం ఒకసారిచూస్తే రాష్ట్రంలో కాపిటేషన్ ఫీజు కానీ, డొనేషన్స్‌కానీ, ఇవన్నీకూడా రద్దు చేస్తామని యీనాడు సరస్వతిని బజారులో అమ్మము, ఇది జరగనివ్వమని ముఖ్యమంత్రిగారు ఘంటాపథంగా వాగ్దానం చేశారు గదా! కానీ దానిమేరకు యీనాడు, రాష్ట్రంలో వున్న కాపిటేషన్ ఫీజు, డొనేషన్స్ తీసివేసి, కేవలం పాత ధోరణిలో మాత్రమే, మీరు వాళ్లకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోటి యీనాడు, విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీకి మీరు ప్రత్యేకంగా సహాయపడడానికి మాత్రమే విదేశాలలోవున్న ఆంధ్రులకు సీట్లు కల్పిస్తామనే ఒక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి వాళ్లకు సహాయం చేసిన మాటపై యీనాడు రాష్ట్రంలోని ప్రజలందరు ఆందోళన చేస్తున్నారు. వేరే కాలేజీలన్నిటినీ పక్కకు త్రోసి మీకు అవసరమయితే, మీకు నచ్చితే, వాళ్లమీద ఇష్టా, ఇష్టాలు కలిగితే ఒక ఆర్డినెన్సు ప్రత్యేకంగా ఒక కాలేజీ కోసం మాత్రం తీసుకువచ్చి, ఈనాడు విదేశాలలోవున్న ఆంధ్రులు అక్కడ అడ్మిట్ కాకపోతే, ఆ సీట్లను ఇక్కడ మరలా రాష్ట్రంలోవున్న వేరేవాళ్లకు డొనేషన్స్ ద్వారా యివ్వడమనేది, ఇది సరస్వతిని అమ్ముకున్నట్టు కాదా?

తెలుగుదేశం పార్టీ చేసిన వాగ్దానానికి యిది విరుద్ధం కాదా ? అని అడుగుతున్నాను. కేవలం వాళ్ల ఏదో ఈ "మహానాడు సభలకు" విజయవాడలో సహాయం చేశారనే వుద్దేశ్యంతో ఏమైనా చేసివుంటే అది మాత్రం సరైనది కాదనే విషయం మనవి చేస్తున్నాను.

SRI P. ANANDAGAJAPATHI RAJU : If he is fighting against the Government's policy he can always do, but to throw an allegation which is baseless is not good. If he says anything wildly it cannot be accepted by the Government. The Government is responsible. You cannot make wild allegations against the Government.

శ్రీ బి. సమ్మయ్య :- మేము రిటన్ డాక్యుమెంట్స్ యిచ్చినప్పటికి కూడా దానిమీద ఎంక్వయిరీ కాని, చర్యకాని తీసుకోని సందర్భాలు చాలావున్నాయి. అయి వంటప్పుడు యీ రాష్ట్రంలో అన్ని కాలేజీలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోవుంటే, అందరికీ వర్తింప చేయాలి గదా ? కేవలం ఆ కాలేజీకి మాత్రమే యీనాడు రాష్ట్రంలో ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి సహాయం చేయడమనేది అనుమానానికి ఆస్కారం కలిగించడం లేదా ? అందుకోసమని యీ రాష్ట్రంలో మీరు విద్యా విషయకంగా కూడామీపక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారనేది చిన్న ఉదాహరణ. ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. ఈనాడు ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో కూడా సిక్స్ పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంట్ చేయాలనేది కోర్టు తీర్పు యిచ్చినప్పటికి కూడా యీనాడు రాష్ట్రంలో అమలు జరపకపోవడం, దీనివల్ల ప్రజలలో ఏ విధమైన అనుమానాలు యీ రాష్ట్ర ప్రభుత్వం మీద కలుగుతాయన్నది యిప్పటికైనా వారు ఆలోచించకపోతే, ఒక ప్రక్కన అన్యాయం జరిగిందని చెప్పుకుంటూవుంటే వాటి విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడే వెంటనే చర్య తీసుకోకపోతే యీనాడు కోర్టు జడ్జిమెంటును కూడా రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయకపోతే యిది రాష్ట్ర ప్రభుత్వ వినాశనానికి మాత్రమే దారితీస్తుంది తప్ప మరి వేరు కాదనే విషయం మనవి చేస్తున్నాను. అంతే కాకుండా యీనాడు కొత్తగా ప్రైవేటు కాలేజీలు యివ్వడం, గత ప్రభుత్వాలలో అక్కడవున్న పరిస్థితులను బ్యాక్‌వర్డ్‌నెస్‌నుబట్టి ఒక లక్ష రూపాయలు, ఒక లక్ష అరువదివేల రూపాయలతో ఒక జూనియర్ కాలేజీకి పెట్టాము ఆ రోజులలో. ఈనాడు యీ ప్రభుత్వం అయిదు లక్షల రూపాయల వరకు పెంచారు.

డిగ్రీ కాలేజీలకు రు. 10 లక్షల వరకు పెంచారు. వెనకపడిన ప్రాంతాలు, కాలేజీలు లేని ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వమే స్వయముగా కాలేజీలను పెట్ట వలసిన బాధ్యత లేదా ? 2, 3 కాలేజీలు వున్న చోట మరొక కాలేజీ కంట్రీబ్యూ

షన్ అడగవచ్చు కాని వెనుకపడిన ప్రాంతాల ప్రజలను కూడా కంట్రిబ్యూషన్ అడగడం న్యాయమేనా అని అడుగుతున్నాను. మన రాష్ట్రములో డి. ఫార్మసీ కోర్సు వుంది. వేల మంది విద్యార్థులు ఈ కోర్స్ పాస్ అయి వున్నారు. వారికి ఫర్దర్ కోర్స్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు గాని, ఎంప్లాయిమెంటు రీసోర్సెస్ గాని ప్రొవైడ్ చేయ లేదు. వారు ఆందోళన చెందుతున్నారు. ఒక కోర్స్‌ని ప్రవేశపెట్టినపుడు పైకి చదువు కొనే అవకాశం కాని, ఎంప్లాయిమెంటుకు అవకాశం కాని కలుగచేయకపోతే ఏమి ఉపయోగము ? వీరి విషయం ఆలోచించి పరిష్కార మార్గాన్ని కనుగొనాలని మనవి చేస్తున్నాను, యూనివర్సిటీలలో సెనేటు, సిండికేట్స్‌కి మెంబర్స్‌ని వేస్తారు. గత ప్రభుత్వాల హయాములో జరిగింది చూడండి. ప్రతిపక్షాల సభ్యులను కూడా వాటిల్లో వేసిన సందర్భం వుంది. ప్రజాస్వామ్యమని చెబుతూ అన్నింటిలో తెలుగుదేశానికి సంబంధించినవారే వుండుట మంచిది కాదు. అన్ని పక్షాలవారికి అవకాశం యిచ్చి ముందుకు తీసుకుపోవలసిన అవసరం వుంది. రిటైర్డ్ టీచర్స్ ఎంతో మంది వున్నారు వారి రిటైర్‌మెంటుమూలంగా ఎన్నో ఖాళీలు ఏర్పడినాయి. ఆ ఖాళీలను ఫిల్‌అప్ చేయలేదు. దానివల్ల కాలేజీలలో గాని, హైస్కూల్స్‌లో గాని టీచర్స్ లేక పిల్లలు ఎంతో యిబ్బంది పడుతున్నారు విద్యావిషయకముగా, ఆ ఖాళీలను నింపకపోతే చాలా అన్యాయము చేసినవారమవుతాము. ఇంజనీరింగ్ కాలేజీలలో, మెడికల్ కాలేజీలతో మన రాష్ట్రము నుంచి యితర రాష్ట్రాలలోని కాలేజీలకు ఎక్స్‌ఛేంజి ఆఫ్ సీట్స్ విషయంలో ఇంతకు ముందు ప్రభుత్వ దృష్టికి తెచ్చాం. ఎక్కువగా వారికి సంబం ధించినవారికే యివ్వడం కాకుండా మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని దృష్టిలో పెట్టు కొని చేయాలని మనవి చేస్తున్నాను. తెలుగు భాషాభివృద్ధి. కేవలం తెలుగు హైపు రైటర్స్ సప్లయి చేసినంతమాత్రాన కాదు. దానితోపాటు అధికార భాషగా తెలుగును ఉపయోగించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలి. ఆదేశాలు యిచ్చినంతమాత్రాన అమలు జరగడం లేదు. మనమనుకొన్నంత అభివృద్ధి జరగనపుడు తొందరగా జరుగు తుందనే నమ్మకం లేదు. ముఖ్యమంత్రిగారు అధికారములోకి రాగానే సంగీత, నృత్య అకాడెమీలను ఒకటిగా చేశారు. ముఖ్యమంత్రిగారు ఒక కళాకారుడని ఆశించిన కళాకారులందరికి నిరాశా, నిస్పృహలే మిగిలాయి. విద్యా సంవత్సరం ఆరంభమయ్యే లోపల టెక్స్ట్ పుస్తకాలు అందచేస్తామని వారిచ్చిన వాగ్దానం వుంది. కొన్ని పుస్తకాలు అందుతున్నాయి. కొన్ని అందకుండా పోయినవి. దానివల్ల సిలబస్ పూర్తిచేయడం కష్టమౌతుంది. కనుక హైములో అందే విషయం చూడాలి. లైబ్రరీస్. రాష్ట్రములో వున్న లైబ్రరీ సంస్థలను చైతన్యవంతం చేసి ముందుకు తీసుకుపోవాలని ఎక్కాటే గారి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు అవడం, వారు కొన్ని సిఫార్సులు చేయడం జరిగింది. ఆ కమిటీ సిఫార్సు లేమీ అమలయినట్లు లేదు. ప్రైవేటు లైబ్రరీలకు

సంబంధించి కొన్ని రిజర్వేషన్స్ ఉన్నవి. ప్రతి ప్రాంతములో ఫైబ్రసీలను అధి వృద్ధి చేయకపోతే ప్రజలను చైతన్యవంతులను చేయలేము. కనుక ఫైబ్రసీల అధి వృద్ధికి తగిన శ్రద్ధ తీసుకోవాలి.

యూత్ సర్వీసెస్‌లో ఏదో కార్యక్రమం చేస్తామని వ్యాఖ్యానం చేశారు. యువశక్తి అనే పేరుతో తలపెట్టిన కార్యక్రమాలు ఏ విధంగా వున్నాయి ? ప్రభుత్వ పరముగా ప్రవేశపెట్టిన కార్యక్రమాలుగా లేవు. కేవలం పార్టీ కార్యకర్తలను తయారు చేసుకొనడానికి, వారి పార్టీకి ఉపయోగపడే విధంగా వాటి ఆశయాలు వున్నట్లుగా కన్పిస్తున్నది. మండల్ యువశక్తి, జిల్లా యువశక్తి, రాష్ట్ర యువశక్తి అని మూడు విధాలుగా పెట్టుకొని, వానిలో తెలుగుదేశం యువకులను చేర్చుకొని యూత్ సర్వీసెస్‌కు వున్న ఫండ్స్‌ని రిలీజ్ చేయించుకొని వారి అభివృద్ధికి చేసుకొనడం తప్ప మరేమీ కాదు. తెలుగుగంగ ప్రాజక్టుకు సర్వీస్ చేయాలనే విధంగా వేస్తే కాదు. పార్టీలతో నిమిత్తము లేకుండా రాష్ట్రములోని యువకుల అభివృద్ధి కోసము పాటు పడాలి. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను అభివృద్ధి చేసుకొనడానికి ప్రయత్నం చేస్తే రాష్ట్రములోని యువకులందరు ఎదిరించే పరిస్థితి వస్తుంది. యువశక్తిలో వున్న వారికి జిల్లా స్థాయిలో ట్రెయినింగ్ యివ్వాలని పెట్టారు. లీడర్‌షిప్ క్వాలిటీస్‌తో ఎంప్లాయిమెంటు రిసోర్సెస్, అక్కడున్న రిసోర్సెస్‌ని ఏవిధంగా ఉపయోగించుకొని బాగుపడాలి అనే పద్ధతిలో ట్రెయినింగ్ వుండాలి తప్ప వారి కార్యకర్తలను బాగుచేసుకొనడానికి ప్రయత్నం చేయడం సరియైన విధానం కాదు. ఎల్లప్పుడూ యువకులు వారితోనే పుట్టారనేది భ్రమ. రాష్ట్రములో వున్న యువకులు ఎప్పుడు, ఏది తగినది అని నిర్ణయం తీసుకొనే శక్తి వుంది.

ఇంతేకాకుండా మీరు యిదివరలో యిచ్చిన హామీ దృష్ట్యాకూడా వృత్తి విద్య ద్వారా కాకు హాయిగా బ్రతకగలము అనే ధైర్యం విద్యార్థులలో కల్పించవలసి వుంది అందుకు యూనివర్శిటీ విద్యకు ప్రాధాన్యత యివ్వకుండా ప్రాథమిక విద్యకు, వృత్తి విద్యకు ప్రాధాన్యత యిచ్చి విద్యా ప్రమాణాలను పెంచవలసి వుంది. విద్య లేనిదే ఏ దేశంలోకూడా అభివృద్ధి జరగదనే భావంతో ప్రభుత్వం ముందుకు నడవాలనీ, అందుకు విద్యార్థులను, విద్యావంతులను నిర్లక్ష్యం చేయకూడదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మొదట్లోనే ప్రభుత్వోద్యోగులతో విరోధం తెచ్చుకుంది. ఇప్పుడు టీచర్స్ వ్యతిరేకంగా వున్నారు. ఉపాధ్యాయులు సమ్మె విరమించడానికి తగిన చర్యలు తీసుకోవాలని. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచటానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI P. ANANDAGAJAPATHI RAJU : Sir, I have a small submission to make. In his speech, the Member was dwelling more on criticism and charges rather than suggesting any improvement in the educational system. He has covered practically everything that has to be covered. If other Members have something new which is not already covered, I welcome.

శ్రీ బి. సమ్మయ్య :- ఏ ప్రభుత్వం ఏ తప్పులు చేసినా మేము నోరు మూసుకు కూర్చోవాలన్నట్లుగా మంత్రిగారు మాట్లాడారు. వారు చేస్తున్న తప్పులు చూపిస్తూ మేము కొన్ని సలహాలు కూడా యిస్తున్నాము. కేవలం తప్పులు ఎత్తి చూపకుండా సలహాలు యివ్వటం సాధ్యం కాదు. వారు తప్పులను సవరించుకుని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరుతున్నాను.

POINT OF INFORMATION Re: Demands of Physical Education Teachers.

CHAIRMAN : Sri K. Mruthyunjayam has to make a statement on a matter of urgent public importance.

శ్రీ కె. మృత్యుంజయం :- (కరీంనగర్) అధ్యక్ష, రాష్ట్రంలో పి. ఇ. టి. లాంటి నిరుద్యోగులుగా వున్నవారు దాదాపు రెండు సంవత్సరాల నుంచి జరుపుతున్న అందోళన ప్రభుత్వానికి, అందరకూ తెలుసు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు జిల్లాలలో పర్యటించినప్పుడు వారందరకూ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో ఆ నిరుద్యోగులు నిరాహారదీక్ష జరిపినప్పుడు వారు వారి శిబిరానికి వెళ్లి మీకు ఉద్యోగాలు కల్పిస్తాను, మీకు పోస్టులు క్రియేట్ చేస్తాను అని వారికి హామీ యివ్వడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో యిప్పుడు వారు పదిహేనురోజులుగా రిలే నిరాహార దీక్ష జరుపుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. మేము శాసనసభలో ముఖ్యమంత్రిగారికి, విద్యామంత్రిగారికి విజ్ఞప్తి చేశాము. ప్రభుత్వం తను యిచ్చిన హామీని నిలుపుకొనకపోవడం వల్ల యీరోజు వారు సెక్రటేరియట్ వద్ద పికెటింగ్ చేయడం, కేవలం నిరుద్యోగులే కాకుండా ఉద్యోగులుకూడా అందులో పాల్గొనడం జరిగింది. ఆ సందర్భంలోనే వన్ను అరెస్టు చేయడం నేనిప్పుడు బెయిల్‌మీద వచ్చి యిక్కడ మాట్లాడటం జరుగుతున్నది. ప్రభుత్వం యిచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోవడం దురదృష్టం. సెక్రటేరియట్ వద్ద జరిగిన పికెటింగ్‌లో అనేక మంది పి. ఇ. టి. వారు, శాసనసభ్యులు, కౌన్సిల్ సభ్యులుకూడా అరెస్టు అయ్యారు. దీనిగురించి ముఖ్యమంత్రిగారు కాని, విద్యామంత్రిగారుకాని వారి ఉద్యోగ భద్రత గురించి, వారికి ఉద్యోగాలు కల్పించే విషయం గురించి ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

CHAIRMAN : The Government will take notice of it.

శ్రీ ఎమ్. కాశిరెడ్డి (కనిగిరి) :- అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన విమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఎలిమెంటరీ విద్యావిధానంలో ఏవిధమైన మెరుగుదల కన్పించడం లేదని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఎలిమెంటరీ పాఠశాలలు చాలా అధ్వాన్నస్థితిలో వున్నాయి. దిగ్గ కాలేజీలు, జూనియర్ కాలేజీలు, టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి తీసుకుంటున్న శ్రద్ధ ఎలిమెంటరీ విద్య లో తీసుకుంటున్నట్లు కన్పించడం లేదు. గత ప్రభుత్వపు అశ్రద్ధవల్లనే గ్రామీణ ప్రాంతాలలో ఎలిమెంటరీ విద్యావిధానం కుంటుపడివుంది. ఇప్పుడు యీ ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచాలని ఎంత ప్రయత్నించినప్పటికీ ఇనుక పునాదులపై భవనం కట్టినట్లే వుంటున్నది. భవనం గట్టిగా వుండాలంటే ఆ ఇనుక పునాదులను తొలగించి గట్టి పునాదులు వేయాలి. కనుక ప్రభుత్వం పాత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని పూర్తిగా మార్చవలసి వుంది. గ్రామాలలోని ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లకుండా టీచా తీసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఎలిమెంటరీ విద్యా విధానాన్ని నిర్లక్ష్యం చేసినందువల్లనే యీనాడు యీ పరిస్థితి ఏర్పడింది. ఎలిమెంటరీ విద్యను పంచాయితీలకు అప్పగించకుండా వుంటే తప్ప లేకపోతే ప్రయోజనం వుండదని మనవి చేస్తున్నాను, వెనుకబడిన తరగతులవారు లాలూ హెడ్ క్వార్టర్స్‌లోని హాస్టల్స్‌లో రెండు మూడు తరగతులు చదువుకొనే పిల్లలను చేర్పించి చదివిస్తున్నారు. గత ప్రభుత్వం అనుసరించిన పద్ధతులనే యీ ప్రభుత్వమూ అనుసరించి ఆదే ఆశ్రద్ధను కనుపరిస్తే కట్టుదానిస విధానం యింకా ఎక్కువ అయే ప్రమాదం వుంది కనుక ప్రభుత్వం దీని గురించి సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. వృత్తి విద్యా కోర్సులను పెంచవలసి వుంది. కేవలం బి. ఎ. బి. కాం. కోర్సులకు సీట్లు పెంచినంటువల్ల ప్రయోజనం లేదు. చదివే చదువులకు, చేసే ఉద్యోగాలకు సంబంధం లేకుండా వుంది. ప్రస్తుత విద్యావిధానంలో లోట్లు ఎక్కువగా వున్నాయి.

12 Noon ఇంకొక విషయం. పుట్టగొడుగుల్లాగా లేస్తున్నవి టీచర్స్ ట్రెయినింగు స్కూల్స్. ప్రతి వాడలో ఎక్కడ చూసినా నడుస్తున్నవి. కోర్టుకు పోయి స్టే తీసుకువచ్చి పేపర్సులో పబ్లిష్ చేస్తున్నారు. విద్యార్థుల మరి వారి తల్లిదండ్రుల అమాయకతను ఆసరాగా తీసుకొని కొంత మంది స్వార్థపరులు సెక్రటేరియట్ చుట్టూ తిరిగి చాలా కుతంత్రాలు పన్ని ఒక్కొక్క యినిస్టిట్యూట్‌వారు లయిదారు లక్షల సొమ్ము చేసుకుంటున్నారు. అందులో రెండు మూడు లక్షలు ఖర్చు పెట్టి మిగతాది తిని వేస్తున్నారు. విద్యార్థులను. మీరు అసెంబ్లీకి పోయి ధర్నా చేయండి అని పురికొల్పుతున్నారు. ఈ విధానం గురించి ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నదని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా మించిపోయింది లేదు. దాని కొరకు ఒక బిల్లును ప్రవేశపెట్టి అటువంటి దోపిడీలను శిక్షించడానికి కఠినమైనటువంటి చర్యలు

శ్రీమతి పి. పద్మమ్మ (పెనుగొండ) :- అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ శాఖకు గాను 1983-84 లో రు. 22 లక్షలు కేటాయించగా, 1984-85 లో రు. 23.60 లక్షలు కేటాయించడం నిజంగా హర్షదాయకం. మధ్యాహ్న భోజన పథకం పట్ల చాలామంది సభ్యులు చాలా లోచనీయంగా మాట్లాడినారు. ఈ పథకంలో అవకతవకలు జరిగినమాట నిజమే, కానీ నేను 6 జిల్లాలు తిరగడం వల్ల మహిళా సంస్థలు చాలా బాగా యీ పథకాన్ని అమలు చేయగలరనే నిర్ణయానికి వచ్చాను. ఒక గ్రామంలో ఎన్ని స్కూల్స్ వున్నాయో, అన్ని స్కూల్స్‌కు డబ్బు ఒకే చోటకేటాయించి, ఒకేచోట వంట చేయించి, గిన్నెలలో పెట్టి పాఠశాలలకు పంపుతున్నారు. కనుక మహిళా సంఘాలకు యీ పని అప్పచెబితే పథకం సద్వినియోగం కాగలదు. పురుషులకన్నా స్త్రీలకే బాధ్యతలు సరిగ్గా తెలుస్తాయి. కనుక మహిళా సంఘాలైతే చక్కగా వీనిని అమలు చేయగలరని నా అభిప్రాయం. పాఠశాలలు వంటశాలలుగా మారిపోతున్నాయనే భావన చాలా మందిలో వుంది. పాఠశాలలను అదే రకంగా వుంచి, ఒక ప్రక్కగా భోజన సముపాయం కల్పిస్తే తప్పకుండా అంతా సక్రమంగా సాగుతుంది, సమృద్ధిగారు ఒక విషయం చెప్పారు. ఈ డిమాండు ఎట్లా పాస్ చేశారని, యీ మంత్రిగారికి ఏమీ తెలియదని హేళనగా మాట్లాడారు. ఆయన ఎప్పుడూ యిదేరకంగా మాట్లాడుతారు. విద్యా మంత్రిగారి తండ్రిగారి నుంచి కూడా ఎన్నో పెద్దపెద్ద విద్యా సంస్థలకు, సైనిక స్కూల్స్‌కు ఎన్నో రకాలుగా సహాయం చేశారు. మన మంత్రిగారు కూడా ఎంతో చక్కగా చదువుకుని, మంచి ఉద్దేశాలు వున్నవారు. మా ప్రాంతానికి జూనియర్ కాలేజీ శాంక్షన్ చేశారు. గత ప్రభుత్వంలో యిందుకుగాను సుమారు రు. 25 వేల వరకూ లంచం అడిగారు. 40 నుండి 50 వేల రూపాయలు ఖర్చు అయినా కూడా ఫలితం లేదు, ఈ సంవత్సరం ఒక్క రూపాయికూడా ఖర్చు కాకుండానే కాలేజీ వచ్చింది. ఎక్కడ ఏ రకంగా కావాలంటే ఆ రకంగా స్కూల్స్ పెట్టించే యేర్పాటు చేస్తుంటే, వారిమీద యీ విధమైన ఆరోపణ వింటుంటే మాకు బాధగా వుంది. వారి కుటుంబం అంతా మాకు తెలుసు, నా కుమారుడు కూడా అక్కడ సైనిక్ స్కూలులో చదువుతూ నావెల్ లెఫ్టినెంటుగా తయారు అయినాడు. స్కూలు పద్ధతి బాగావుంటుంది.

స్కూల్స్‌లో ఎన్. సి. సి. తప్పకుండా పెట్టించాలి. దానివల్ల పిల్లలకు క్రమ శిక్షణ వచ్చి, మంచి దాట వేయగలరు, మా అబ్బాయికూడా ఎన్. సి. సి. లో పెట్టే క్యాండిడేట్‌గా సెలక్టు అయ్యాడు కాబట్టి, ఉద్యోగం రావడానికి కారణం అయింది. మామూలు స్కూల్ లో కూడా ఎన్. సి. సి. పెట్టడం చాలా మంచిది. అలాగే వయోజన విద్య విషయంలో, కేవలం పురుషులకే కాక స్త్రీలకు కూడా ఉపయోగించాలి. అంగనవాడి ట్రైనింగు అయ్యి, చిన్న పిల్లలకు చక్కగా ఆటలు పాటలతో స్కూల్స్ నడుపుతున్నారు, ట్రైనింగు అయినవారికి రు. 175/- లు యిస్తున్నారు. వీరికి యింకొక

50 రూపాయలు పెంచితే చాలుంటుంది. ప్రయోజన విద్యలో శిక్షణ యిచ్చినట్లయితే ఆడవాళ్లకుకూడా ప్రయోజన విద్య గరిపించిన వాళ్లం అవుతాము, వృత్తి విద్య, వృత్తివిద్య స్కూల్సులో నుంచే నేర్పితే చాలుంటుంది. స్కూలులో చదువుకున్న తరువాత, పైర్రినింగుకు పోవాలన్నా, కాలేజీలో చదువుకోవాలన్నా కొన్ని కష్టాలను గురవుతున్నారు. డిగ్రీలు చదవాలంటే స్కీమ్ దొరకక నానా బాధలు పడుతున్నారు. స్కూల్సులో వృత్తి విద్య కోర్సులు పెడితే పిల్లల భవిష్యత్తు చాలా బాగుంటుంది. గిరిజన స్కూల్సు మారు మూల ఉన్న ఏరియాలకు పోలే, పంచాయతీ ఆవరణకోసం, గుడిసెలకోసం, పెట్టి ఎన్నో చోటులు వదులుతున్నారు. వీటికి శ్రద్ధ తీసుకుని చిన్న చిన్న బిల్డింగులు కట్టిస్తారని ఆశిస్తున్నాను.

(Mr. Speaker in the chair)

గర్ల్సుంచాలయాలు. పనం దేవాలయాలకు ఎంత ప్రాముఖ్యతనిస్తామో గర్ల్సుంచాలయాలకు కూడా అంతే ప్రాముఖ్యం ఇవ్వవలసిన అవసరం ఉంది. భవిష్యత్తులో ఇవి ఎంతో ఉపయోగకరం కనుక వీటిని కాపాడవలసిన బాధ్యత మన మీద ఉన్నది. ఈ గర్ల్సుంచాలయాలకు భవనాలు కట్టించాలని కోరుతున్నాను, పోతే, జూనియర్ కళాశాలలు యిచ్చారు. వీటికి కూడా పక్కా బిల్డింగులు ముందుగా ఏర్పాటు చేయకపోతే, కొంత కష్టాలకు గురికాక తప్పదు, చెట్ల క్రింద నడుపుతున్నారు. విద్యా పరికరాలు దాచుకోవడం కష్టంగా వుంది. వీటికి ముందుగా పక్కా బిల్డింగులు ఏర్పాటు చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను,

శ్రీ ఎమ్. వెంకటాస్వామి నాయుడు (చంద్రగిరి) :- అధ్యక్ష, విద్యా శాఖ మంత్రిగారు ప్రతిపాదించిన యీ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ప్రాథమిక విద్యా విషయాలు బాగాలేదు, స్టాండర్డు వుండడం లేదు అని చెబుతున్నారు కానీ కారణాలు ఏమిటి? స్కూళ్లను సమితి క్రింద పెట్టి టీచర్లకు ట్రాన్స్‌ఫర్లు లేకుండా దాన్ పెట్టి ఆ ఊరునుండి మార్చే విధానం లేనప్పుడు, ఏ విధంగా విద్య బాగుపడుతుంది? ఎందుకంటే ఎప్పుడయినా ఏ టీచరునయినా, మార్చమంటే, ఆయనను మార్చకుండా దాన్ అడ్డం పెడుతున్నారు. ఆ టీచరు ఎన్ని తప్పులు చేసినా వారే వాళ్లను ఏమీ చేయడం లేదు. ఆ బ్యాన్ ఎన్. ఎల్. సి, సంపాదించి పెట్టుతున్నారు. కాబట్టి బ్యాన్ తొలగించాలి. విద్యా విధానం సమితి క్రింద లేకుండా, ప్రభుత్వమే దీనిని తీసుకోవడం మంచిదని నా అభిప్రాయం. ఈ టీచర్లు బ్యాన్ వల్ల, 3, 5, 7 సంవత్సరాలు అక్కడే వుండడం వల్ల విద్య చెడిపోతోంది. జూనియర్ కళాశాలలు అంటూ పెట్టారు. ఎలక్షన్స్ ముందు పోయిన ప్రభుత్వం వారే యీ కళాశాలలు అక్కడ పెట్టింది, ఇక్కడ పెట్టిందీ అన్నారు. మా చంద్రగిరిలో ఆడపిల్లలకు ఒక జూనియర్ కళాశాల పెట్టారు. అది హై స్కూలులోనే వుంది. మధ్యాహ్నం వరకు టీచర్లు. ఆ తరువాత లెక్చరర్లు,

ఆ బిల్లంటేదే, ఆ స్థానంలోనే మార్చాలి. మగపిల్లలకు మాదా ఒక జూనియర్ కాలేజీ పెట్టాము. స్కూలుకు దానికి సంబంధం లేదు. చిల్లర మనుషులున్నారు. మధ్యాహ్నం వరకు స్కూలు, ఆ తరువాత కాలేజీ నడుస్తోంది. అమ్మాయిల కమిటీ చిన్నదిగా ఆర్. అండ్ బి. వాళ్లది వుంది, నిండిపోయి రాత్రి చిన్నదిగా ఎందుకున్నారు. కనుక అది బాగానే వుంది. కాబట్టి దానిలో కాలేజీ నడుపుకోవడానికి పర్మిషన్‌కి పర్మిషన్ ఇవ్వమని, నాదగ్గరా ఒక లెటర్ ఇచ్చారు, దాని విషయం ఆలోచిస్తారా ? కాబట్టి కాలేజీలకు చిన్నదిగా కట్టాలి. ఈ ప్రాంతమంతా విద్యకు సంబంధించి నుంచి తప్పించి, పర్మిషన్ మేనేజ్ చేస్తే బాగుంటుంది. టీచర్లను ట్రాన్స్‌ఫర్ చేయకుండా మధ్యే ట్రాన్స్‌ను తొలగించి, ఎక్కడైనే టీచర్లు సరిగా విద్యా బోధన చేయకుండా వుంటారో వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని నా అభిప్రాయం. మధ్యాహ్న భోజన పథకం మంచిదే. పేదలకు రుచికరమైన భోజనం పెట్టించి, చదువు చెప్పించడం మంచిపనే. బాగానే వుంది కానీ, దీనిలో కొన్ని కష్టాలు వున్నాయి. కర్రీలకు పెట్టారు. అది వారికి సాధ్యం కాని పని. వారు పన్నే పనులు చేయలేక సర్‌చార్జీలు పెడుతూ వుంటే, సర్పంచులు అన్నం వండి పెట్టబోదేది లేదు. వాళ్లకు లీకు వుండదు. మజ్జిగారు చెప్పినట్లుగా సర్పంచులకు కాకుండా, ప్రతి స్కూలులో వుండే మహిళలకు సంబంధించి పిల్లలకు వండించి పెడితే, మాకు యింత ఆదిరికారం యివ్వాలని సంఘంలో ఆడవారు ఉప్పొంగిపోతారు, వారికి అన్నం వండి పెడతారు. మా అభిప్రాయాలను కూడా కొంచెం ఆలోచించండి. ఈ విద్యావిధానానికి ముఖ్యమైన ట్రాన్స్ తీసివేయాలని, సమితి నుంచి తప్పించి పర్మిషన్ సూపర్‌విజన్ చేయాలని కోరుతున్నాను. లండన్ ప్రభుత్వము వారు ప్రాథమిక పాఠశాలలు కట్టించమని యిచ్చారు, ఆ పాఠశాలను జి. ఓ. ప్రకారం ప్రభుత్వ ఇంజనీర్లు చూసేక్ చేసి పరిశుభ్రంగా కట్టించమని యిచ్చారు. అది చాలా ముఖ్యమైన విషయం. ఆ జి. ఓ. లో విదేశాల నుంచి వచ్చినటువంటి ధనం, ఒక వీధిబడికి రు. 20,000/- చొప్పున కట్టించమని యిచ్చారు. ఇంజనీర్లను కట్టించమని యిస్తే, సమితి ప్రెసిడెంటులు వాళ్లకు యిష్టం వచ్చిన వాళ్లకు, వాళ్లకు కావలసిన వాళ్లకు యిచ్చి, సిమెంటు అంతా వారు ఏదో ఒక విధంగా ఉపయోగించుకుని, సింగిల్ కొండను పెట్టి యిష్టం వచ్చినట్లు చేసుకున్నారు. ఆ విషయంలో మా సమితిలో స్టే యివ్వడం జరిగింది. రాష్ట్రీ వ్యాప్తంగా వచ్చిన ఫండ్సు ప్రభుత్వ ఇంజనీర్లతో సూపర్‌విజన్ చేసి, ప్రజలకు పనికివచ్చే విధంగా చేస్తారా ? ఆ జి. ఓ. ను అమలు చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను.

## MESSAGE FROM THE COUNCIL

MR. SPEAKER :- I have received a message from the Hon'ble Chairman, Legislative Council which reads as follows :-

" The Andhra Pradesh Prevention of Dangerous Activities of communal offenders Bill, 1984 (L. B. Bill No : 5 of 1984) which was passed by the Andhra Pradesh Legislative Assembly

Announcement
re : Admission of Sri S. Palakonda-rayudu, M. L. A., into ... Congress (I)

Annual Financial Statement
(Budget) 1984 - 85
Demands Education (contd.)

on 14-3-1984 and transmitted to the Andhra Pradesh Legislative Assembly for its concurrence was considered by the Legislative Council in its sitting held on 15-3-1984. The Bill was rejected by the Legislative Council and it is returned to the Andhra Pradesh Legislative Assembly.

Yours sincerely,
Sd/- X X X X
CHAIRMAN

## ANNOUNCEMENT.

re ; Admission of Sri S. Palakondarayudu, M.L.A into ... Congress (I)

MR. SPEAKER : I am to announce to the House that I have received a letter from Sri S. Palakondarayudu, M.L.A., that he has joined the Congress-I Legislature Party. I have also received a letter from Sri A. Madan Mohan, Leader of the Congress-I Legislature Party informing/that Sri S. Palakondarayudu has been admitted into Congress-I Legislature Party.

## Annual Financial Statement (Budget) for 1984-85 Education. (contd)

శ్రీ ఎన్. రాజువరెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు ఈ విద్యాశాఖ డిమాండు మొత్తం ప్రభుత్వ డిమాండులన్నిటికన్నా పెద్దదిగా వున్న మాట నిజమే. మన రాష్ట్రంలో విద్య ఆల్ ఇండియా యావరేజ్ కంటే తక్కువ శాతం వున్నదనే సంగతి విద్యాశాఖ మంత్రిగారికి తెలిసినటువంటిదే, ఆల్ ఇండియా యావరేజ్ 34 శాతం అయితే మనం 29 శాతంలోనే వున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరాల కాలం అయినా ఇప్పటికీ అక్షరాస్యుల సంఖ్య 29 శాతం దగ్గర వుంటే, ఇంక 71 పుంటికి వచ్చే వరకు ఇంకా ఎంత కాలం పడుతుందనే లెక్కన చూస్తే చాలా బాధాకరంగా వుంటుంది. ఇకపోతే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని మార్పులు వస్తాయని అనుకున్నాము, ప్రభుత్వం కూడా చెప్పింది. కాపిటేషన్ ఫీజు ఇల్లాంటివి ఏవో కొన్ని మార్పులు వున్నాయి. అలాగే పాఠ్య పుస్తకాలు గత సంవత్సరాలతో పోల్చిచూస్తే ఈ సంవత్సరం చాలా మెరుగని సకాలంలో అందజేయడానికి కృషి చేశారని చెప్పారి. ఇంకా ఏ కొన్నిటికి ఆలస్యం అయినా, ఆ ఆలస్యం లేకుండా ఈ సంవర్సరం అయినా కృషి చేయాలి. రెండవ వైపున ఈ పాఠ్యపుస్తకాల ధరలు తగ్గించామనే పేరు మీద, కొన్ని మొత్తం ఓవర్‌ఆల్‌గా చూసినప్పుడు

పెరిగాయి. ఆ పెరిగే దానిని తగ్గించడానికి ప్రయత్నం చేయాలి. ప్రాథమిక విద్యతో కూడా విపరీతమైన సంస్కరణ కావలసిన అవసరం వున్నదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఎస్. జి. బి. టి. టీచర్లు వున్న పాఠశాలల్లో వాళ 5 వ తరగతికి యీ సంవత్సరం యిచ్చిన లెక్కలు చాలా కఠినంగా వున్నాయని మీకుకూడా చెప్పవలసిన అవసరం లేదని అన్నారు. 5 వ తరగతి చదివే పిల్లవాని వయస్సు 10 సంవత్సరాలు వుంటుంది. వాడి గ్రాహక శక్తి ఎంత? వారికి ఎంత వుండాలి అనేది మనం పరిశీలించకుండా, విద్యను చూసి భయపడే పరిస్థితి వస్తే యిక కుర్రవాడు పంతుళ్లను కొట్టి పారిపోయే వైపు ప్రయాణం చేస్తాడు తప్ప, చదువు నేర్చుకుందామనే వైపు కాదు. అందుకని అంత చిన్న ప్రాయంలో కఠినమైన సబ్జక్టు పెట్టి వాళ్లను యిబ్బంది పెట్టడం అనేది సబబు కాదు. పిల్లల వయస్సునుబట్టి సిలబస్ వుండాలి. దానిని కొంచెం ఆర్ద్రం చేసుకుని వాళ్ల సిలబస్‌ను సంస్కరించాల్సిన అవసరం వున్నదని ప్రత్యేకంగా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అట్లాగే కాలేజీలను పెంచామని ప్రభుత్వం చెప్పుకున్నది. ప్రాథమిక పాఠశాలలు ఎన్ని పెంచారు? ఇప్పటికీ చాలా చోట్లలో ప్రాథమిక పాఠశాలలు లేవు. హరిజన పల్లెలలో పాఠశాలలు లేవు. అందుకని ఎన్నో చోట్ల ప్రాథమిక పాఠశాలలు కావలసిన అవసరం వున్నది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలు వున్నచోట కూడా 6, 11 సంవత్సరాలలోపు పిల్లలు ఎంతవరకు పాఠశాలకు వస్తున్నారు? ఎంతమంది రావడం లేదు? ఆ వచ్చిన వాళ్లలో 100 కి 80 మంది ప్రాథమిక విద్యతోనే వెనక్కు పోతున్నారు. ఈ విషయంగా పేదవానికి ఎన్ని హాస్టల్స్ పెట్టి, ఎన్ని చేసినా విద్య అందుబాటులోకి రాలేదనేది మీరు గమనించవలసిన అవసరం వున్నది. ప్రత్యేకంగా గుర్తించి కృషి చేయవలసిన అవసరం వున్నది. హై స్కూళ్ల స్థాయిలో హాస్టళ్లు పెడుతున్నాం, హాస్టళ్లలోకూడా సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన వాళ్లనుకూడా తీసుకుంటున్నాం, కానీ జరుగుతున్నది ఏమిటి? హాస్టళ్లలో చదువుకున్న విద్యార్థుల ఉత్తీర్ణతా శాతానికి లెక్కలోకి తీసుకోవాలి, మీరు పెట్టే ఖర్చు వృథా పోతున్నది. కనుక హాస్టళ్లను, హై స్కూళ్లను రెండింటిని కలిపి రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చండి. ఆ రకంగా చేస్తే బాగుంటుంది. ప్రభుత్వ ధనం వేస్ట్ అవుతున్నది. వాళ్లకు చదువు రావడం లేదు. అట్లా పని జరుగుతున్నది గనుక యిప్పుడు హరిజన, గిరిజన, తదితర విద్యార్థులందరికీ అవకాశం యిచ్చి, ప్రతి హాస్టల్‌కో, రెండు హాస్టళ్లకో ఒక హై స్కూల్‌ను జోడించి దానిని ఎక్కువగా యీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు గనుక మార్చినట్లయితే సక్సెస్ వస్తుంది. అట్లానే ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఓరు సాంక్షను చేసుకుంటూ పోతున్నారు. వాళ్లు రూ. 1,500 పెట్టారు సాంక్షన్ యిచ్చారు. సాంక్షన్ యిచ్చిన తరువాత 8, 4 నెలలు పంతుళ్లను యివ్వరు. వాళ్లు యిస్తే ఏడాది కాలం మాత్రం పంతుళ్లను యిస్తారు. ఆ తరువాత మానుకుంటున్నారు. టీచర్లులేకుండా పోయేవరకు, యింతవరకు ప్రైమరీ స్కూళ్లతో

వున్న ముగ్గురు, నలుగురు టీచర్లే ఏడవ తరగతి నిర్వహించవలసి వస్తున్నది. స్కూల్ అసిస్టెంట్స్‌ను యిచ్చేది లేదు. మాకు యీ సంవత్సరం మొత్తం, మొత్తంగా ఒక భాషా పండితుడిని యిచ్చారు. ఆ భాషా పండితుడు కూడా ఏప్రిల్ మసు ఫించాపు. ఆ తరువాత వుంటారో, వుండరో ఆయనకూ తెలియదు, మాకూ తెలియదు. అల్లాంటి పరిస్థితి వుంది. 400 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్స్ వుంటే అక్కడ చదువు ఎంత వస్తుందో గమనించాలి. మొత్తంగా టీచర్స్ రిక్వైర్‌మెంటు స్టేటుకు ఎంతవుంది. ఈ సంవత్సరం ఏమైనా యిచ్చారా? అసలు ఆ విద్యార్థుల సంఖ్యను బట్టి కనీసం 50 మందికి ఒక్కరినైనా యిచ్చారా? యివ్వడానికి పూనుకున్నారా? 3, 4 సార్లు ప్రశ్న రూపంలో యిస్తేకూడా యిప్పటివరకు దిక్కు, దివాణం లేదు. అట్లా ప్రాథమిక విద్యను మీరు అభివృద్ధి చేయడానికి తీసుకున్న కనీస చర్యలు ఏవన్నది యిక్కడ గుర్తించవలసి వున్నది.

మధ్యాహ్న భోజనం అని, దీని ద్వారా స్కూల్ స్ట్రెంగ్త్ పెరిగిందని చెప్పారు, నిజమే. ఆ పెరిగినచోట పంతుళ్లు లేకుండా స్ట్రెంగ్త్ పెరిగితే ఉపయోగమేమి?. . ఆ పెరిగిన చోట్ల పంతుళ్లను యివ్వడానికి ప్రయత్నం చేయండని చెబుతున్నాను. ఈ మధ్యాహ్న భోజనం యీ సంవత్సరం తీసి వేయదలచుకున్నట్లు కనిపిస్తున్నది. మీరు యిందులో 40 లక్షలమంది విద్యార్థులకు రు, 33 కోట్లు పెట్టారు. లెక్కలు చేస్తే రోజుకు పావలా పడుతుంది; ఒక్కొక్కరు విద్యార్థికి. పావలాకు కనీసం టీ వస్తుందా? పావలా డబ్బులతోటి ఒక్కొక్కరు విద్యార్థికి భోజనం పెడతామని చెప్పి. వంటాయనకు జీతం, వంట సామాగ్రి, దానితోపాటుగా తిరగమోత, నూనె,సకలం యీ ఖర్చులన్నిటికి డబ్బు ఎలా సరిపోతుంది? 33 కోట్ల రూపాయలు 40 లక్షలమంది విద్యార్థులకు. 40 లక్షలకు రోజుకు 40 లక్షల పావలాలు అయితే 10 లక్షల రూపాయలు, 10 లక్షల రూపాయలు రోజుకు అయితే 30 రోజులకు 300 లక్షలు. అంటే మూడు కోట్ల రూపాయలు 10 నెలలు పెడితే 33 కోట్లు అయిపోయినవి. మరి యీ లెక్క ప్రకారం నాలుగడాల లోపు భోజనం ఎట్లా అవుతుందో నాకు అర్థం కావడం లేదు. ఇదీ మధ్యాహ్న భోజనం.

వయోజన విద్య: నిరక్షరాస్యతను దూరం చేయడానికని చెప్పి 11 లక్షల మందికి వయోకన విద్య జరుపుతాము. వయోజన విద్యకు కేటాయించిన మొత్తం మూడు వందల- 56 లక్షల రూపాయలు. మూడు వందల- 56 లక్షల రూపాయలు 11 లక్షల మంది విద్యార్థులకంటే మనిషి ఒక్కింటికి రూ. 32 పడ్డాయి. మీరు గనుక ఒక వయోజనుణ్ణి అక్షరాస్యుడిగా చేస్తే రూ. 25 లు యిస్తాము. ఎంతమందిని చేస్తే అన్ని రూ. 25 లు యిస్తామని ప్రకటించండి. ఆ విధంగా నిరుద్యోగ యువకులకు కొంత సహాయం చేసినట్లు అవుతుంది. అట్లాగే 5 లక్షలు రాత్రి పాఠశాలలు జరుపు

తున్నారు. దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ కేటాయించడానికని చెప్పి పిల్లు యివ్వండి వాళ్లకు ప్రోత్సాహకరంగా వుంటుంది. రాష్ట్రా వ్యాప్తంగా నిరక్షరాస్యతను నిర్మూలించడానికి లోపభూయిష్టంగా వుంది. అలాగే నిరుద్యోగులకు కొంత వుపాధి కలుగుతుంది. అట్లాగే యీ అనిబద్ధ విద్య కూడా నిరుద్యోగులకు ఎక్కువగా ఉపయోగ పడుతుంది. ఈ అనిబద్ధ విద్య 'వృత్తి చేసుకుంటూ' వేళ తప్పి పారిపోయేందుకు వచ్చేవాళ్లకు ఉప యోగ పడుతుంది.

స్కూళ్లకు పోయే వయస్సు పిల్లలకు వారి తీరిక వేళల్లో చదువు చెప్పే విధా నము అంటున్నారు. ధీనినికూడా నిరుద్యోగుల కప్పగిస్తే ఎక్కువ ప్రయోజనం కలుగు తుంది. టీచర్ ట్రెయినింగ్ పేరుమీద ఎన్ని ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్ వెలిశాయో గమనించాలి. ఒక్కొక్క విద్యార్థి దగ్గరనుంచి 3 వేల నుంచి 5 వేల వరకు వసూలు చేశారు. ఎక్కడికక్కడ వసూలుచేసి కొన్ని కోట్లు దోచుకొంటున్నారు. హైకోర్టు తీర్పు ఆధారం చేసుకొని ఎక్కడికక్కడ ప్రారంభించి నదుపుదూపుంచే ప్రభుత్వానికి ఏమీ అన్పించడం లేదా? అలాంటివారిని పరీక్షలకు అసలు చేయనని అయినా ప్రకటన యివ్వాలి. ఇప్పటికే లక్షలు వసూలుచేశారు. దాని సంగతి ఏమిటి? ఉత్తీర్ణతా శాతాన్ని ఎక్కువ చేయగలిగితే చదువు క్వాలిటీ పెరిగిందని అనుకోగలము తప్ప యింత ఖర్చు చేశామంటే సరిపోదు. ఉత్తీర్ణతా శాతము పెరగడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. వృత్తివిద్య కొత్తది పెడుతున్నామన్నారు. ఐ. టి. ఐ. పాస్ అయిన వారిని పరిశ్రమలలో అప్రెంటిస్‌షిప్‌కి పెడుతున్నారు. ఒక సంవత్సరం వాడుకొని సర్వీసు చేయించుకొని తరువాత జాబ్ గ్యారంటీ లేకుండా బజారులో వదిలిపేస్తున్నారు. ఆ విధంగా వదిలిపేస్తే సొంత వృత్తి చేసుకొనడం కష్టము. అలా అప్రెంటిస్‌షిప్ అయినవారికి ప్రయారిటీ యిచ్చి పరిశ్రమలలో తీసుకొనే ప్రయత్నం చేయాలి. వృత్తివిద్య నేర్పబోతున్నారు. దానికి ఆ తరువాత ఉపాధి దొరికే అవకాశం వుందా? ఇప్పుడు నేర్చుకొన్నవారికే బ్యాంకులు అప్పు యివ్వడం లేదు. వృత్తి చేసుకొందామన్నా పీలులేని పరిస్థితి వస్తున్నది. ఒకదానికొకటి సంబంధం వుండేవిధంగా వుండాలి. వృత్తి విద్య ఊహాజనితముగా వుంటే ఉపయోగం లేదు. యూనివర్శిటీలను పెంచడంవల్ల ఉపయోగం లేదు. స్కూల్స్ పెంచాలి. కాలేజీలను పెంచాలి. ఉన్నవాటిలో అందరికి ప్రవేశం దొరికేటట్లు చూడాలి. ఒక్కొక్క తాలూకాకు 4, 5, 10 జూనియర్ కాలేజీలు యిస్తున్న సందర్భం వుంది. వెనుకపడిన ప్రాంతాలలో కంట్రిబ్యూషన్ కట్టలేదనే కారణముతో తక్కువగా వస్తున్నాయి. 5, 6 జూనియర్ కాలేజీలు వున్న ప్రాంతాలను మినహాయించి తాలూకాకు 1, 2 జూనియర్ కాలేజీలయినా వుండేవిధంగా ఏర్పాటు చేయాలి, అవసరమైతే విరాళాలు తగ్గించి అయినా యివ్వాలి. నల్గొండజిల్లా తుంగ తుర్తి తాలూకాలో ఒక్క జూనియర్ కాలేజీ కూడా లేదు. అటువంటిచోట యివ్వడానికి అభ్యంతరం పెడితే ఎట్లా? వెనుకపడిన ప్రాంతాల విషయంలో విరాళాలు తగ్గించి

యిచ్చే ఆలోచన చేయాలి. కొన్ని జిల్లాలలో కాలేజీలు చూస్తే 15 నుంచి వుంటాయి. కొన్ని జిల్లాల్లో 1, 2 వుంటాయి. ఈ ఇంబాలెన్స్‌ని పోగొట్టడానికి చర్యలు తీసుకోక పోతే పార్శియల్ విభేదాలు ఏర్పడే ప్రమాదం వచ్చి ప్రభుత్వం మీదకే వస్తుంది.

శ్రీ ఎం. రత్నబోసు (దర్శపరం) :- అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన విద్యాపద్దును మనస్ఫూర్తిగా బలపరుస్తూ నిర్దిష్టమైన కొన్ని సూచనలను చేస్తున్నాను. గత సంవత్సరం ప్రతి సమితి స్థాయిలో 12 ఎలిమెంటరీ స్కూల్స్‌ని కట్టించాలని నిర్ణయం తీసుకొని కట్టించడం జరుగుతోంది. గ్రామ పంచాయతీ 15, 20 శాతం కంట్రిబ్యూషన్ యిస్తే స్కూలు ఏర్పాటు చేస్తామని జిల్లా పరిషత్ చెప్పింది. కొన్ని గ్రామ పంచాయతీల ఆదాయం చాల తక్కువ. జీతభత్యాలకు, మెయిన్‌టెనెన్స్‌కే సరిపోదు. కంట్రిబ్యూషన్ ఎక్కడనుంది యివ్వగలరు? దానితో చాల స్కూల్ బిల్డింగ్స్ యిప్పటివరకు ప్రారంభం కాలేదు. కాబట్టి చిన్న పంచాయతీలకు సంబంధించి యీ కంట్రిబ్యూషన్ పద్ధతి తీసివేయాలని కోరుతున్నాను. ఎప్పుడో ప్రారంభించిన స్కూల్స్‌కి యిప్పటివరకు స్కూల్ బిల్డింగ్స్ లేని పరిస్థితి వుంది, గన్నవరం తాలూకాలోని కొన్ని గ్రామాలలో స్కూల్ బిల్డింగ్స్ లేక చెట్ల క్రింద కూర్చోపెట్టి పాఠాలు చెబుతున్నారు. అక్కడ పనిచేస్తున్న టీచర్‌కు జీతము 18 నెలలనుంచి రాక పోతే కలెక్టరు దృష్టికి తీసుకురాగా యీమధ్య యిచ్చారు. ఒక గ్రామానికి స్కూలు యిచ్చామంటే సరిపోదు. బిల్డింగ్ వుందా, కావలసిన ఫర్నీచర్ వుందా అనేది చూడాలి. విద్యార్థులు ఎక్కువగా వుంటున్నారు. 1956 - 57 లో మా జిల్లాలో 19 హైస్కూల్స్ వుంటే యీనాడు 162 హైస్కూల్స్ వున్నాయి. స్కూల్స్‌లో ఫర్నీచర్ లేదు, టీచర్స్‌కి కుర్చీలుకూడా లేని స్కూల్స్ వున్నాయి. అందువల్ల ఫర్నీచర్‌కి కూడా ఎక్కువగా కేటాయించవలసిన అవసరం వుంది. మిడ్ డే మీల్స్ కొన్ని గ్రామాలలో సర్పంచ్‌లు, కొన్నిచోట్ల మహిళా మండలులు చేస్తున్నారు, వారికి యివ్వవలసిన బిల్స్ రెగ్యులర్‌గా రావడం లేదు. బిల్లులు సక్రమముగా పంపలేదని చెనుకకు పంపుతున్నారు, దానితో యీ స్కీమును నడిపించేవారికి కూడా విరాళ కల్గుతున్నది. చాలామంది సర్పంచ్‌లు యీ విద్యా సంవత్సరం పూర్తి అయిన తరువాత యీ పథకాన్ని మూసివేస్తామని అంటున్నారు. ధీనిపైన ఒక అధికారిని వేయండి. ఆ అధికారి ద్వారా ఆ స్కూలుకు యిచ్చే 10 శాతం గ్రాంటుగానీ, రెగ్యులర్‌గా రేషన్‌గాని యిస్తే యీ కార్యక్రమం సక్రమముగా అమలు జరుగుతుంది. మిషనరీస్ స్కూల్స్‌లో యీ కార్యక్రమము అమలుజరగడం లేదు. అక్కడకూడ పేద పిల్లలు వున్నారు. అక్కడకూడ మిడ్ డే మీల్ స్కీము ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రిగారు గతములో చెప్పారు. ఆ స్కూల్స్‌లో లేదని కలెక్టరు తెలియజేశారు. ఎయిడెడ్ స్కూల్స్‌లో పేదపిల్లలు చేరుటారు కనుక యీ మాత్రమైనా ప్రోత్సాహమివ్వడం అవసరమని మనవి చేస్తున్నాను.

తరువాత, అధ్యక్షె, మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం కనుక దానికి సంబంధించిన విద్యను ఎలిమెంటరి స్థాయి నుండే ప్రారంభిస్తే బాగుంటుంది. ప్రతి స్కూల్‌కు ప్లే గ్రౌండ్ వుంటుంది కనుక అక్కడ గార్డెన్, వెజిటబుల్స్ పెంచి దానికి సంబంధించిన విద్యను కూడా బోధించాలి. మన రాష్ట్రంలో కేవలం రాజేంద్రనగర్, తిరుపతి, బాపట్లలో మాత్రమే వ్యవశాసాయ కళాశాలలు వున్నాయి. అవి చాలవు. వ్యవసాయ కళాశాలలను ఎక్కువగా ఏర్పాటు చేయవలసివుంది. మన రాష్ట్రంలోవున్న విద్యార్థులలో ఎక్కువమంది వ్యవసాయ రంగానికి చెందిన కుటుంబాల నుండి వచ్చిన వారే. బి. ఎ. పాసయి ఉద్యోగాలు దొరక్క ఇంట్లో కూర్చుంటున్నారు. వ్యవసాయానికి సంబంధించిన కోర్సులు నేర్పితే తమ చదువును సార్థకం చేసుకుంటారు. ఒకవిధంగా నిరుద్యోగ సమస్యను కూడా పరిష్కరించినట్లు అవుతుంది. చాలా హైస్కూళ్లలో లైబ్రరీలు లేవు. లైబ్రరీలు లేకపోవడం వల్ల వారిలో జనరల్ నాలెడ్జి వుండటంలేదు. ప్రతి స్కూలులోనూ లైబ్రరీలు ఏర్పాటుచేసి లైబ్రేరియన్ పోస్టులు కల్పించి ఉద్యోగాలు యివ్వాలని కోరుతున్నాను. విద్యార్థులకు యివ్వవలసిన స్కాలర్‌షిప్స్‌ను ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వెంటనే రిలీజ్ చేయాలి. జిల్లా లెవెల్‌లో ఆటల పోటీలు జరుపుతున్నారు. తాలూకా లెవెల్‌లో కూడా పోటీలు జరిపితే బాగుంటుంది. హైస్కూలు స్థాయినుండే సంస్కృతికంగా పోత్సాహం యివ్వాలి. జిల్లా స్థాయిలో సాంస్కృతిక పోటీలు జరపాలి. లోగడ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు టూ టయిర్ సిస్టమ్ పెట్టారు. ప్రతి క్లాసుకు పరీక్షలో పాస్ కాకుండా పద్ధతి పెట్టారు. అందువల్ల విద్యార్థులకు నష్టం జరుగుతున్నది కనుక యీ ప్రభుత్వం అయినా హాజరుతో నిమిత్తం లేకుండా ప్రతి విద్యార్థికి పరీక్షలలో పాస్ అయితేనే పై క్లాసుకు ప్రమోట్ చేసే పద్ధతి ప్రవేశ పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి:. అధ్యక్ష్యా, విద్యాశాఖ పద్దు పై జరుగుతున్న చర్చలో అనేక వివరాలు సభ్యులు తెల్పడం జరిగింది. మన రాష్ట్రంలో విద్యారంగంలో కొత్త సంస్కరణలు తీసుకువస్తారని ఆశించాము కాని ఏ సంస్కరణలు లేకుండా పెద్ద మొత్తాలు కేటాయించడం జరిగింది. ఎన్నికల సమయంలో వీరు చాలా వాగ్దానాలు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేసి పై పై విద్యా విధానానికి పాకులాడటం వల్ల నిరక్షరాస్యత పెరుగుతున్నదని అభిప్రాయ పడుతున్నారు. దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసి వుంది. వీకర్‌సెక్షన్ వారికి స్కాలర్‌షిప్స్ ఇవ్వడంలో ఎప్పుడో నిర్ణయించిన ప్రకారమే ప్రస్తుతముకూడా ఇస్తున్నారు. దైనందిన వస్తువుల ధరలు పెరిగినప్పుడు స్కాలర్‌షిప్ మొత్తాన్నికూడా పెంచవలసి ఉంది. ఈనాటి ధరలకు అనుగుణ్యంగా స్కాలర్‌షిప్ మొత్తాన్ని రివైజ్ చేసి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఇక మధ్యాహ్న భోజన పథకం గురించి అనేకసార్లు చెప్పాము. అనవసరంగా కోట్ల రూపాయలు యీ పనికానికి ఖర్చు పెడుతున్నాము. కానీ ఆ పథకం అమలు కాని దుస్థితిలో వుంది. ఏ విద్యార్థికీ దీనివల్ల బెనిఫిట్ రావడం లేదు. దీనిని గురించి పునరాలోచించి యీ పథకంవల్ల పెనుకబడిన, బడుగువర్గాల పిల్లలకు బెనిఫిట్ కలిగేవిధంగా బెనిఫిట్ కుంగదీయడానికి మార్గాలు ఆలోచించాలని మరచి చేస్తున్నాను.

ఇకపోతే వారి ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పారు ఉర్దూ భాషా గురించి, నిజంగా యిది పెద్ద గందరగోళమైనటువంటి స్థితికి మారిపోయింది. ఎందుకంటే మన రాష్ట్రములో ఉర్దూ చదివే వారున్నారు. ఉర్దూ అంటే ముహమ్మదీయుల భాషయే కాదు. అనేక మంది ఉత్తర భారతంలో ఉర్దూ మాట్లాడే వారున్నారు. మన రాష్ట్రములో కూడ లక్షలాది మంది ఉర్దూనోయింగ్ పీపుల్ వున్నారు. నిజంగా ఉర్దూ భాషకున్న ప్రాధాన్యత ఏమిటి? ప్రజలను తమవైపు ఆకర్షించుకోవడానికి ఉర్దూకు మంచి ప్రాధాన్యతను యిస్తామని ఎన్నికల్లో మీరు చెప్పారు, కాని యివ్వలేదు. ఉర్దూ భాషకు సంబంధించి వున్న కోరికలను మనవి చేస్తాను. ఆ కోరికలను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోకపోతే ఉర్దూను జీవసమాధి చేయడానికి వీలవుతుంది. దానిగురించి రెండు మాటలు చెప్పి వెలవు తీసుకుంటాను. ఉర్దూ భాష గురించి ఉర్దూలోనే చెబుతాను, మంత్రిగారికి అర్థం కాకపోయినా ఉర్దూలోనే యీ విషయం చెప్పాలనుకుంటున్నాను. అంజుమనే తరక్కీ ఉర్దూ అని ఉర్దూ భాషకు సంబంధించిన ఎసోసియేషను వుంది. ఇది ప్రొగ్రెసివ్ ఆర్గనైజేషను. దానిగురించి అనేకపర్యాయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది.

SRI P. ANANDAGAJAPATHI RAJU: I can also understand Urdu. You can speak in Urdu.

اردو زبان کے ساتھ سب سے بڑا المیہ یہ ہے کہ آزادی سے پہلے سیاسی سطح پر مسلسل اس کا استحصال ہوتا رہا ہے۔ ایک طرف تو زبان کے خاتمے کی دیرینہ کوشش اور دوسری جانب حکومت وقت کے دلالسے زبانی تیقنات مختصر تعاون و المحدود امداد نے عمل اس زبان کے استحکام کی تمام کوششوں کو ناکام بنا چکے ہے ورنہ اردو والوں کی مسلسل دوجہد کے نتائج تو کچھ اور ہی ہونے چاہیے تھے۔ جو لوگ یہ کہتے ہیں کہ اس زبان کو اس کے جائز حقوق مل رہے ہیں۔ حکومت ہر ممکنہ امداد دے رہی ہے دراصل یہی لوگ اس زبان کے خاتمہ کا کام انجام دے رہے ہیں۔ اس زبان کے فروغ اور اس کے اہل دانشوروں کی ترقی کا راستہ کھڑا کر کے اردو والوں کے ذہن کو منتشر کرنے والے اردو تحریک کو ناکام بنانے پر تلے ہوئے ہیں۔ ریاست اور سارے ملک میں جو اردو اکاڈمیاں قائم ہیں وہ صرف ادیبوں اور شاعروں میں روپیہ لٹانے کے سوا دوسرا کچھ بھی نہیں کر سکی ہیں۔ اردو کی بقاء کے لئے آج کا اہم ترین مسئلہ درس و تدریس کو باقاعدہ بنانے کا ہے جس کے لئے اردو اکاڈمیاں، ترقی اردو بورڈ انجمن ترقی اردو اور دیگر اداروں ایک آواز ہوکر جدوجہد کریں۔

అంజుమనే తరఫ్కి ఉర్దూ వారు చేసిన తీర్మానాలు వున్నవి, వాటిని విద్యా రంగములో ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది. ఉర్దూ అంటే ఒక సాహిత్యపు మాట్లాడే భాషనే అనుకోవద్దు. దానిని సంస్కరించవలసిన అవసరం వుంది. రాష్ట్రములో లక్షలాది మంది ప్రజలు దేశములో కోట్లాది మంది ప్రజలు ఉర్దూను మాట్లాడుతున్నారు. ఉర్దూ అనేది ఒక పురాతనమైన భాష. ఉర్దూ తెలిసినవారు చాలామంది వున్నారు. విద్యారంగములో మొదటినుండి పునాదులు వేసుకొని ఆకర్షించబడిన వారు వున్నారు. ఈ విషయాలమీద సంస్కరించవలసిన అవసరం వుందని చెబుతున్నాను. ఇటీవల రాష్ట్రములో అంజుమనే తరఫ్కి ఉర్దూవారు తీసుకున్నటువంటి ఆందోళన కార్యక్రమాల దృష్ట్యా దీనిని ప్రధాన సమస్యగా తీసుకున్నట్లయితే పాత ప్రభుత్వం కాలయాపన చేసింది. దీనిగురించి మీరు అయినా శ్రద్ధ తీసుకోవాలి. దీనిని ముందు పెట్టుకొని జనాన్ని మరోవైపు లాగకుండా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: You can continue tomorrow.

The House now stands adjourned till 8-30 a. m. tomorrow.

(The House, then adjourned till 8-30 a. m. on 20th March, 1984.)

*****